అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శనివారం 09-3-2024

సమగ్ర తెలుగు దినపత్రిక


కీసరలో మహాశివరాత్రి సందర్భంగా...

సంపుటి : 10 | సంచిక : 68 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50


పాతబస్తీ సభలో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

మైనార్టీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రారంభం

నవతెలంగాణ-సిటీబ్యూరో/ ధూల్‌పేట్/ మెహదీపట్నం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సామాజిక అసమానతల గోడలు కూల్చడంలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని నమ్ముతున్నట్టు తెలిపారు. హైదరాబాద్ గోల్కొండ ఇబ్రహీంబాగ్‌లో రూ.20 కోట్లతో నిర్మించిన మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజీ శుక్రవారం ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమాజంలో ముస్లిమ్‌ల పిల్లలకు సరైన విద్య అందించడం ద్వారా ఘణనీయమైన మార్పుకు నాంది పలుకవచ్చున్నది తన విశ్వాసమన్నారు. ఇబ్రహీంబాగ్‌లో తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాల, పాఠశాల భవనాన్ని ప్రారంభించడంతో ఒక ముందడుగు వేశామన్నారు. మైనార్టీల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్ని విధాలుగా వారి అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థులకు ఉన్నత నాణ్యమైన విద్య అందించేందుకు తమ ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. మైనార్టీల కోసం నాలుగు శాతం రిజర్వేషన్ అమలు చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ, వృత్తి విద్యా ...13లో

నాలుగేండ్లలో పాతబస్తీకి మెట్రో

- ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు..: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 13లో

ప్రజాపాలనలో మహిళల ప్రాతినిథ్యం పెరిగింది : సీఎం రేవంత్ రెడ్డి 13లో

జీ హుజూర్

మోడీకి ప్రణమిల్లిన ఎస్‌బీఐ

వెబ్‌సైట్ నుంచి ఎలక్టోరల్ బాండ్ల సమాచారం మాయం

- పేజీలు,లింకులు తొలగింపు
- అనుమానాలకు తావిస్తున్న వ్యవహారం

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఎలక్టోరల్ బాండ్లపై ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ నడుస్తున్నది. వీటి ద్వారా రాజకీయ పార్టీలకు అందిన విరాళాలకు సంబంధించిన వివరాలను మార్చి 6 లోగా పొందుపర్చాలని సర్వోన్నత న్యాయస్థానం ఎస్‌బీఐని ఇప్పటికే ఆదేశించింది. అయితే, జూన్ 30 వరకు గడువును కోరుతూ ఎస్‌బీఐ.. సుప్రీంకోర్టులో దరఖాస్తును దాఖలు చేసింది. ఇలాంటి తరుణంలో అనూహ్య పరిణామం చోటు చేసుకున్నది. ఎస్‌బీఐ.. ఎలక్టోరల్ బాండ్లకు సంబంధించిన పత్రాలను తన వెబ్‌సైట్ నుంచి తొలగించింది. ఎస్‌బీఐ చేసిన ఈ పని ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. 'ఆపరేటింగ్ గైడ్‌లైన్స్ ఫర్ డోనర్స్', 'ఫ్రీక్వెంట్లీ ఆస్క్‌డ్ క్వశ్చన్స్ (ఎఫ్ఏక్యూ)' అనే పేరుతో ఉన్న లింక్‌లు, వెబ్‌పేజ్‌లు ఇప్పుడు ఎస్‌బీఐ వెబ్‌సైట్‌లో కనబడటం లేదు.



ఎలక్టోరల్ బాండ్ల విషయంలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) మోడీ సర్కార్ కనుసన్నల్లో మెలుగుతోంది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు గడువులోపు వివరాలు ఇవ్వకుండా..ధిక్కరణకు పాల్పడమే కాకుండా కేంద్ర సర్కార్‌కు జీ హుజూర్ అంటోంది. బీజేపీకి వచ్చిన విరాళాల వివరాలు తెలియకుండా వాటిని గోప్యంగా ఉంచటానికి వెబ్‌సైట్ సమాచారాన్ని తీసేసింది. మోడీకి ప్రణమిల్లడానికి ఎస్‌బీఐ అధికారులు దిగజారుతున్న తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

'ఆపరేటింగ్ గైడ్‌లైన్స్ ఫర్ డోనర్స్' అనే పత్రానికి సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ 2018, జనవరి 2న విడుదలైంది. ఎలక్టోరల్ బాండ్‌ను ఎవరు కొనగలరు, ఎంత డినామినేషన్‌లలో ఇవి అందుబాటులో ఉంటాయి, బాండ్‌ల కొనుగోలుకు అవసరమైన పత్రాలు ఏమిటి, ఎలా కొనుగోలు చేయాలి (నెఫ్ట్, ఆన్‌లైన్ లావాదేవీల, మొదలైనవాటి ద్వారా), బాండ్లను అమ్మే అధీకృత ఎస్‌బీఐ బ్రాంచ్‌లు ఏవి అనేది సమాచారం ఇందులో ...13లో



గడువు పొడిగించండి

- సుప్రీంకోర్టులో ఎన్నికల బాండ్లపై ఎస్‌బీఐ అభ్యర్థన
- 11న విచారణ చేపట్టనున్న న్యాయస్థానం

న్యూఢిల్లీ: ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించేందుకు మరింత గడువు కోరుతూ ఎస్బీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు మార్చి 11న విచారణ జరపనుంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు జడ్జిలతో కూడిన ధర్మాసనం ఈ అంశంపై సోమవారం విచారణ చేపట్టనుంది. మరోవైపు, ఎన్నికల బాండ్ల వివరాలను మార్చి 6లోపు ఈసీకి సమర్పించాలంటూ గత నెలలో సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను పాటించడంలో విఫలమైన ఎస్‌బీఐపై ఏడీఆర్ దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పైనా అదేరోజు వాదనలు విననుంది.కాగా ఎస్బీఐపై కోర్టు ధిక్కరణ పిటిషన్ వేసిన సంగతి విదితమే. లోక్‌సభ ఎన్నికలకు ముందు దాతల వివరాలు, విరాళాల మొత్తాన్ని ప్రజలకు వెల్లడించకూడదనే ఉద్దేశంతోనే బ్యాంకు అధికారులు గడువు కోరుతున్నారనిఅసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) ఆరోపిస్తోంది.

3లో.. **39 మందితో కాంగ్రెస్ తొలి జాబితా**
- తెలంగాణ నుంచి నలుగురికి అవకాశం

5లో.. **కారుకు అభ్యర్థులు కరువు..**
- ఎంపీలుగా పోటీ చేసేందుకు నేతల విముఖత

13లో.. **ఎలక్షన్ సబ్సిడీ**
- వంట గ్యాస్ ధర రూ.100 తగ్గింపు

వృద్ధాప్యమే శాపమా?

'అమె'ను వేధిస్తున్న కుటుంబం

- 'పెద్ద' అనే గౌరవమూ లేదు
- 45 శాతం మంది మహిళలది ఇదే పరిస్థితి
- 'ఏజ్‌వెల్ ఫౌండేషన్' సర్వేలో వెల్లడి



న్యూఢిల్లీ : మహిళల రక్షణ, సాధికారత, స్వయంశక్తి కోసం ప్రత్యేక చట్టాలు, కార్యక్రమాలు, పథకాలు ప్రవేశపెడుతున్నామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పుకుంటున్నాయి. అయితే, ఇవేమీ మహిళకు ఆశించిన ఫలితాలను అందించలేకపోతున్నాయి. సమాజంలోనే కాదు.. కుటుంబంలోనూ వేధింపులను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా, వయసు పైబడిన మహిళలపై ఈ వేధింపులు అధికంగా ఉన్నాయి. వీరిలో 45 శాతం మందికి పైగా కుటుంబంలో మానసికంగానో, శారీరకంగానో, సూటిపోటి మాటలతోనో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కుటుంబంపై ఆధారపడటం, ఒంటరిగా ఉండటం, అవసరాలు వంటి అంశాలు ఈ వేధింపులకు కీలక కారణాలుగా ఉన్నాయి. 'ఏజ్‌వెల్ ఫౌండేషన్' స్వచ్ఛంద సంస్థ సర్వేలో ఈ విషయం వెల్లడైంది. ఏడాది కాలానికి పైగా దాదాపు పదివేల మంది మహిళల నుంచి సంస్థ సమాచారాన్ని, అభిప్రాయాలను సేకరించింది.

ఈ సర్వే సమాచారం ప్రకారం.. ఒంటరితనం, చిన్నచూపు వంటి కారణాలను 51 శాతం మంది మహిళలు తెలిపారు. తమ అవసరాలను పొందటం కోసం ఇతరులపై ఆధారపడాల్సి వస్తున్నదని 71 శాతం మంది వెల్లడించారు. స్వంత కుటుంబసభ్యులు, బంధువుల నుంచి వేధింపులున్నాయనీ, చిన్న చూపు చూస్తున్నారని 45 శాతానికి పైగా స్త్రీలు తెలిపారు. ఇక వృద్ధులైన మహిళలైతే ఇతరులపై ఆధారపడాల్సి వస్తున్నదనీ, గొంతెత్తకుండా రాజీ జీవితాన్ని గడుపుతున్నారని సర్వేలో వెల్లడైంది.

వయసు పైబడిన మహిళల పరిస్థితికి సంబంధించి ఇప్పటికే అనేక అధ్యయనాలు ఆందోళనలు వ్యక్తం చేశాయి. గతేడాది 'హెల్ప్‌ఏజ్ ఇండియా' తన అధ్యయనంలో సర్వేలో పాల్గొన్న 16 శాతం మంది మహిళలు భౌతికంగా, మానసికంగా వేధింపులను ఎదుర్కొంటున్నారని వివరించింది. వీరిలో 40 శాతం మంది వారి కొడుకునే ప్రాథమికంగా నిందించారు. 17 శాతం మంది తమ భాగస్వామి కారణంగా వేధింపులను ఎదుర్కొంటున్నట్టు వివరించారు. వేధింపులను ఎదుర్కొన్నవారిలో 43 శాతం మంది భౌతికంగా హింసను ఎదుర్కొన్నారని అధ్యయనం వివరించింది. చిన్నతనంలో, యువతులుగా ఉన్న సమయంలో హింసను ఎదుర్కొన్నామనీ, తండ్రులు (31 శాతం), బంధువులు (39 శాతం), మహిళలు (5 శాతం), అత్తమ్మలు (5 శాతం), మామలు (4 శాతం), తాత (3 శాతం), అమ్మమ, నానమ్మ (2 శాతం) ల ద్వారా ఇది జరిగిందని తెలిపారు.దేశవ్యాప్తంగా 20 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా జరిపిన అధ్యయనం 'ఉమెన్ అండ్ ఏజింగ్ : ఇన్‌విజిబుల్ ఆర్ ఎంపవర్డ్?'లో వయసు పైబడిన మహిళల్లో 47 శాతం మంది వేధింపులు ఎదుర్కొన్నారనీ, అగౌరవానికి గురయ్యారని తేలింది. కుమారులు, భర్తల ద్వారానే కాకుండా కోడళ్లు (27 శాతం), కూతుర్లు (10 శాతం), ఇతర బంధువులు (31 శాతం), మనవళ్లు, మనవరాళ్లు (7 శాతం), అల్లుళ్లు (ఆరుశాతం) ద్వారా కూడా వారికి వేధింపులు ఎదురయ్యాని అధ్యయనం వివరించింది. 15 శాతం మంది మహిళలకే 'మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజెన్స్ యాక్ట్' గురించి తెలుసని అధ్యయనం పేర్కొన్నది.ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టిని సారించి, ఇలాంటి మహిళల కోసం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాలనీ, చట్టాలు, వాటిని ఉల్లంఘిస్తే పడే శిక్షల గురించి కూడా అవగాహన కల్పించాలని సామాజిక కార్యకర్తలు, మేధావులు సూచిస్తున్నారు.

ఖాకీ కండ కావరం..



న్యూఢిల్లీ ఇందర్‌లోక్ ప్రాంతంలో రోడ్డుపై నమాజ్ చేస్తున్న వ్యక్తులను కాలితో తన్నుతున్న ఢిల్లీ పోలీస్ సబ్-ఇన్‌స్పెక్టర్

కాలితో తన్నిన ఎస్‌ఐ

- తీవ్రంగా ఖండించిన సీపీఐ(ఎం)

న్యూఢిల్లీ : దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఇంద్రలోక్ ప్రాంతంలో నమాజు చేస్తున్న వ్యక్తులపై కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఢిల్లీ పోలీసులు దారుణంగా ప్రవర్తించారు. నమాజు చేస్తున్నవారిని చెదరగొట్టేందుకు ఇంద్రలోక్ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐ బూటు కాళ్లతో తన్నారు. శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఈ దారుణం చోటుచేసుకుంది. దీనిపై స్థానికులకు ఆందోళనకు దిగడంతో ఉద్రిక్తత నెలకొంది. పోలీసు దాష్టీకానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. రోడ్డుపై నమాజు చేస్తున్న వ్యక్తులను ఎస్‌ఐ కాలితో తన్నుతున్న దృశ్యం స్పష్టంగా కనిపిస్తోంది.

అత్యంత నిరంకుశమైన ఈ దాడిని సీపీఐ(ఎం) ఢిల్లీ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. అక్రమ, అనైతిక చర్యకు బాధ్యులైన పోలీసులపై జాప్యం లేకుండా తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదేశాలతోనే ఢిల్లీ పోలీసులు ఈ దాష్టీకానికి ఒడిగట్టారని విమర్శించారు. దేశ రాజధానిలో మతపరమైన ఉద్రికత్తలు రెచ్చగొట్టే లక్ష్యంతోనే ఈ దాడి చేయించినట్టు తెలుస్తోందని సీపీఐ(ఎం) ఆగ్రహం వ్యక్తం చేసింది. మత విద్వేషాలు రెచ్చగొట్టే ఇలాంటి చర్యల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేసింది.

నేను ఇంకా జైల్లో ఉన్నట్లే ఉంది :

ప్రొఫెసర్ సాయిబాబా

న్యూఢిల్లీ : నిర్దోషిగా విడుదలైన తాను ఇంకా జైలు గదిలోనే ఉన్నట్టుగా ఉందని ఢిల్లీ యూనివర్శిటీ మాజీ ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబా అన్నారు. మావో యిస్టు సంబంధాల కేసులో బాంబే హైకోర్టు ఈ నెల 5న సాయిబాబాను నిర్దోషిగా ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో ఈ నెల 7న సాయిబాబా నాగపూర్ సెంట్రల్ జైలు నుంచి విడుదలయ్యారు. శుక్రవారం ఢిల్లీలో విలేకరుల సమావేశంలో సాయిబాబా మాట్లా డారు. జైలు నుంచి విడుదలైన తరువాత ఆసుపత్రికి వెళ్లడాని కంటే మీడియాతో మాట్లాడాలనే తాను నిర్ణయించుకున్నానని అన్నారు. తన ఏడేళ్ల జైలు కష్టాల ను సాయిబాబా గుర్తు చేసుకున్నారు. అలాగే గత ఏడేళ్లలో తన కుటుంబం అనుభవించిన కష్టాలపై మా ట్లాడుతూ కళ్లనీళ్లు పెట్టుకున్నారు. 'నా కుటుంబం కళంకం ఎదుర్కొంది. నన్ను ఉగ్రవాది అని అన్నారు' అని కన్నీళ్లతో చెప్పారు. 'నేను స్వేచ్ఛగా ఉన్నానని ఇప్పటికీ నమ్మలేకపోతున్నాను. అపఖ్యాతి పాలైన నేను ఇప్పటికీ జైలు గదిలోనే ఉన్నట్టు భావిస్తున్నాను. ఇది నాకు 'అగ్ని పరీక్ష' వంటిది. నేను రెండుసార్లు అగ్ని పరీక్షకు వెళ్లాల్సి వచ్చింది' అని అన్నారు. ఈ కేసులో తన తరుపున పోరాడిన లాయర్లకు కృతజ్ఞతలు తెలు పుతూ, లాయర్లలో ఒకరు ఎటువంటి ఫీజు తీసుకులేదని చెప్పారు. 'నాకు మద్దతు ఇచ్చినందుకు ఒక న్యాయ వాది జైలు పాలయ్యారు. మరికొంత మంది లాయర్లను పోలీసు అధికారులు బెదిరించారు' అని తెలిపారు. తన కుటుంబం గురించి చెబుతూ, వారు కేవలం ఆశతోనే బతికారని అన్నారు. ఈ కేసులో సాయిబా బాను గడ్చిరోలి జిల్లాలోని ట్రయల్ కోర్టు దోషిగా తీర్పు చెప్పడంతో 2017 నుంచి నాగ్‌పూర్ సెంట్రల్ జైలులో ఆయన శిక్ష అనుభవించారు. అంతకు ముందు 2014 నుంచి 2016 వరకూ కూడా జైలు జీవితం గడిపారు. బెయిల్‌పై బయటకు వచ్చారు.

గాజాలో ఇజ్రాయిల్ మానవ హననం

- పశ్చిమ దేశాల ద్వంద ప్రమాణాలు
- కపటత్వాన్ని ఖండించిన మలేషియా ప్రధాని



ఉక్రెయిన్‌లో రష్యా సైనిక చర్యను ఖండిస్తున్నప్పటికీ ఇజ్రాయెల్-గాజా యుద్ధంలో కాల్పుల విరమణ కోసం నిలబడకుండా పాశ్చాత్య దేశాల నాయకులు అంతర్జాతీయ చట్టాలలో తమకు అనుకూలమైన వాటినే ఎంపిక చేసుకుంటున్నారని మలేషియా ప్రధాన మంత్రి అన్వర్ ఇబ్రహీం ఆరోపించారు.

ఆరు దశాబ్దాలుగా పశ్చిమ దేశాలు ఇజ్రాయెల్‌కు "పాలస్తీనియన్లపై హంతక విధ్వంసాన్ని" కొనసాగించడానికి పూర్తి స్వేచ్ఛను ఇచ్చాయని గురువారంనాడు కాన్‌బెర్రాలోని ఆస్ట్రేలియన్ నేషనల్ యూనివర్శిటీని ఉద్దేశించి మాట్లాడుతూ అన్వర్ అన్నాడు. గాజాలో పశ్చిమ దేశాల మద్దతుతో ఇజ్రాయిల్ చేస్తున్న మానవ హననం అమెరికా చోదక శక్తిగాగల ప్రపంచ క్రమం స్వభావాన్ని తేటతెల్లం చేస్తోందని మలేషియా ప్రధాని అన్నాడు. రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్-గాజాలలో జరుగుతున్న యుద్ధాల పట్ల పశ్చిమ దేశాలు తీసుకుంటున్న భిన్నమైన వైఖరులు ప్రాథమిక తర్కాన్నికూడా ధిక్కరిస్తున్నాయని ఆయన నొక్కి చెప్పాడు. అంతర్జాతీయ చట్టాన్ని వర్తింపజేయడంలో పశ్చిమ దేశాల ద్వంద ప్రమాణాలను ఇండో-పసిఫిక్ దేశాలతో సహా ఇతర దేశాలు గమనించవని నమ్మడం "మూరు?ల పని" అని అన్వర్ అన్నాడు.

గాజాలోని ఐక్యరాజ్యసమితి సహాయ సంస్థ (యూఎన్‌ఆర్‌డబ్ల్యూఏ) కు అందించే నిధులను పునరుద్ధరించాలని అన్వర్ ఆస్ట్రేలియాను కోరారు. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడుల్లో 12 మంది సిబ్బంది పాల్గొన్నారనే ఆరోపణలపై దర్యాప్తు ప్రారంభించిన తర్వాత ఆస్ట్రేలియా, కెనడా, జర్మనీ, అమెరికా, బ్రిటన్, జపాన్, నెదర్లాండ్స్, ఇతర దేశాలు ఈ ఏడాది ప్రారంభంలో గాజాలోని ఐక్యరాజ్యసమితి సహాయ సంస్థ కి నిధులను నిలిపివేసాయి. అక్టోబరు 7న పాలస్తీనా మిలిటెంట్ గ్రూప్ హమాస్ ఇజ్రాయెల్‌పై ఆకస్మిక దాడిని ప్రారంభించిన తర్వాత గాజా వివాదం తీవ్రమైంది. ప్రతిస్పందనగా, ఇజ్రాయెల్ పాలస్తీనా ఎన్‌క్లేవ్ గాజాలో భారీ వైమానిక దాడులను, గ్రౌండ్ ఆపరేషన్ ప్రారంభించింది.

గాజాలోని ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకారం, ఈ దాడిలో 30,000 మందికి పైగా పాలస్తీనా పౌరులు మరణించారు. ఆహారం, ఔషధాల కొరతతో గాజాలో కనీవినీ ఎరుగని మానవతా సంక్షోభం ఏర్పడిందని ఐక్యరాజ్య సమితి హెచ్చరించింది.

బెంగళూరులో నీటి కటకట

బెంగళూరు : వేసవి ప్రారంభంలోనే బెంగళూరు నగర వాసులకు నీటి కష్టాలు మొదలయ్యాయి. నగరవాసుల నీటికష్టాల్ని తీర్చడానికి వాహనాలను కడగడం, తోటపని, వినోదం కోసం వాటర్ ఫౌంటైన్‌ల వంటి వాటికి నీటిని ఉపయోగించడాన్ని నిషేధిస్తూ బెంగళూరు నీటి సరఫరా, మురుగునీటి బోర్డు (బిడబ్ల్యుఎస్ఎస్‌బి) శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఉత్తర్వుల్ని ఉల్లంఘించిన వారికి పౌర సంఘం ఐదువేల రూపాయల జరిమానా విధించింది. మళ్లీ మళ్లీ ఉల్లంఘించిన వారికి ఐదువేల జరిమానాకి మరో ఐదు వందలు జోడించబడుతుందని పౌర సంఘం ఆదేశాల్లో తెలిపింది.

చైనా ఎలక్ట్రిక్ కార్లపై అమెరికా యుద్ధం



అమెరికా ఆటోమొబైల్ పరిశ్రమను రక్షించడానికి చైనీస్ స్మార్ట్ కార్ల పై దర్యాప్తును ప్రారంభిస్తున్నట్లు బిడెన్ అడ్మినిస్ట్రేషన్ ప్రకటించింది. చైనీస్ కార్లను "జాతీయ భద్రతా ముప్పు"గా పేర్కొంటూ, ఎటువంటి ఆధారం చూపకుండా చైనీస్ కార్లు చైనాకు వ్యక్తిగత డేటాను పంపగలవని అమెరికా ఆరోపించింది. చైనీస్ ఉత్పత్తులను లేదా సేవలను బ్లాక్‌లిస్ట్ చేయడానికి, అమెరికాలో ప్రవేశించకుండా మినహాయించటానికి "జాతీయ భద్రతకు ప్రమాదం" అనే సాకును అమెరికా వాడుతుందని అందరికీ తెలుసు. అలా అమెరికా నుంచి బహిష్కరించిన ఇతర చైనీస్ కంపెనీలలో హువే కూడా ఒకటి. సాధారణంగా అమెరికా ప్రతిస్పందన చాలా హిస్టీరికల్‌గా ఉంటుంది.

ఇందుకు సంబంధించిన ఒక ఉదాహరణ ఇలా ఉంది. చైనా ఎగుమతి చేసిన వెల్లుల్లితో అమెరికా జాతీయ భద్రతకు ముప్పు ఏర్పడిందని ఫ్లోరిడా సెనేటర్ రిక్ స్కాట్ చెప్పాడు. అదే సాంకేతికత విషయాలకు వచ్చినప్పుడు చైనా నుంచి దిగుమతి అయ్యే సాంకేతికతలకు గూఢచర్యం లక్ష్యంగా ఉంటుందనే ఆరోపణ చేయబడుతుంది. అలా చైనా పట్ల అమెరికా అవలంభిస్తున్న కఠినమైన చర్యలను తీసుకోవటాన్ని సమర్థించడానికి రాజకీయ ఏకాభిప్రాయం ఏర్పడుతుంది.చైనా సాంకేతిక, పారిశ్రామిక పురోగతిని నిరోధించడానికి ప్రయత్నించడం, గ్లోబల్ వాల్యూ చైన్ లో చైనా విలువ పెరగకుండా చూడటం, కీలక పరిశ్రమలలో అమెరికా ఆధిపత్యానికి భంగం కలగకుండా చూడటంవంటి విషయాలు బైడెన్ విదేశాంగ విధాన లక్ష్యాలుగా ఉన్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా చైనీస్ సెమీకండక్టర్ పరిశ్రమను నాశనం చేసేందుకు ప్రయత్నించడంపైన వైట్ హౌస్ తన దృష్టిని సారించింది, అధునాతన సెమీకండక్టర్లను, వాటి ఉత్పాదక పరికరాలను చైనీస్ కంపెనీలకు అందకుండా చేయటానికి అమెరికా తన ఎగుమతి నియంత్రణ విధానాలను ఆయుధాలుగా ఉపయోగిస్తోంది. అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సల్లివన్ దీనిని "చిన్న పెరడుకు వేసిన ఎత్తైన కంచె" అనే వ్యూహంగా పేర్కొన్నాడు. అమెరికా తన ఆటోమొబైల్ పరిశ్రమను రక్షించుకోవటానికి మిత్రులు, శత్రువులు అనే తేడాలేకుండా చాలా కఠినంగా ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగా పునరుత్పాదక ఇంధన పరిశ్రమను ముందుకు తీసుకెళ్లడానికి గత కొన్ని సంవత్సరాలుగా రాజకీయ ప్రేరణ ఉంది.

ఇది అంతర్జాతీయంగా ఎలక్ట్రికల్ కార్లు, బ్యాటరీలు, సోలార్ ప్యానెల్లు మరియు ఇతర వస్తువులకు డిమాండ్ పెరగడానికి దారితీసింది. ఈ క్రమంలో చైనా అతిపెద్ద ఎలెక్ట్రిక్ కార్ల తయారీదారుగాను, పునరుత్పాదక ఇందన ఉత్పత్తి కోసం వినియోగించే సామాగ్రి ఎగుమతిదారుగాను నిలిచింది. అలా జపాన్‌ను అధిగమించి ప్రపంచంలోనే అతిపెద్ద కార్ ఎగుమతిదారుగా అవతరించింది. చైనీస్ ఎలక్ట్రిక్ కార్లకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ పుంజుకుంది. ఇప్పటికే చైనాలో తయారైన కార్లపైన అమెరికాలో 25 శాతం సుంకం విధించటం జరిగింది. పోటీపడే చైనా కార్ల సామర్థ్యం, అవి చౌక ధరలకు లభ్యమవటం వలన మార్కెట్ లో వాటి ప్రాబల్యాన్ని అడ్డుకోవటం అమెరికాకు సాధ్యపడటం లేదు. అంతే కాదు, మెక్సికోలో తన వాహనాల తయారీని ప్రారంభించడం ద్వారా అమెరికన్ మార్కెట్ లోకి ప్రవేశించే అవకాశాలను చైనా ఉపయోగించుకోగలిగింది. మెక్సికోలో తయారైన కార్లకు నార్త్ అమెరికన్ ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ (ఎన్ఏఎఫ్‌టీఏ) కారణంగా అమెరికాలోకి ప్రవేశించడానికి వీలు కలగటమే కాకుండా, అలా ప్రవేశించిన కార్లపైన విధించే సుంకం కూడా తక్కువగా ఉంటుంది.

దీనితో బైడెన్ అడ్మినిస్ట్రేషన్‌పై రాజకీయ ఒత్తిడి పెరిగింది. ఈ సంవత్సరం ఎన్నికలు రాబోతున్నందున, సహజంగానే రాబోయే నెలల్లో చైనాకు వ్యతిరేకంగా బైడెన్ కఠినంగా వ్యవహరిస్తాడని చెప్పవచ్చు. ఎందుకంటే అతను చైనాపై మరింత కఠినంగా ఉండాలని పిలుపునిచ్చే డొనాల్డ్ ట్రంప్ ను రాజకీయ ప్రత్యర్థిగా ఎదుర్కొంటున్నాడు. ట్రంప్ తన మునుపటి అధ్యక్ష పదవీ కాలంలో అమెరికా రక్షిత ఆర్థిక విధానాలవైపు మొగ్గేలా చేశాడు. .మరో విధంగా చెప్పాలంటే, ట్రంప్ ఆర్థిక ఆలోచనలపైన స్పందించవలసిన అవసరం బైడెన్ కు ఏర్పడుతుంది. అమెరికన్ కార్మికుల ఓట్లను పొందడానికి అమెరికన్ ఉద్యోగాల కోసం పోరాడుతున్నానని బైడెన్ చూపించాల్సి ఉంటుంది, అందువల్ల చైనా ఎలక్ట్రిక్ వాహనాలను లక్ష్యంగా చేసుకోవడం బైడెన్ ఎజెండాలో ఉంటుంది.



మెల్బోర్న్, ఆస్ట్రేలియా
అంతర్జాతీయ మహిళా దినోత్సవ ర్యాలీ సందర్భంగా కవాతు


మెల్బోర్న్, ఆస్ట్రేలియా
అంతర్జాతీయ మహిళా దినోత్సవ ర్యాలీ సందర్భంగా కవాతు



ఢాకా, బంగ్లాదేశ్
నేషనల్ ప్రెస్ క్లబ్ ముందు మహిళలు, గార్మెంట్ కార్మికుల నిరసన ప్రదర్శన


జకార్తా, ఇండోనేషియా
లింగ సమానత్వం , ఇండోనేషియా అధ్యక్షుడు జోకో విడోడో యొక్క అభిశంసన కోసం పిలుపునిస్తూ మహిళల హక్కులకు మద్దతుగా ర్యాలీ


ఇస్లామాబాద్, పాకిస్తాన్
సోషలిస్ట్-ఫెమినిస్ట్ సంస్థ ఉమెన్ డెమోక్రటిక్ ఫ్రంట్ కార్యకర్తల ర్యాలీలో మహిళా పోలీసు అధికారుల దౌర్జన్యం.

మహిళాలోకం కన్నెర్ర

దేశ దేశాల్లో మహిళా దినోత్సవ వేడుకలు, పోరాటం

లండన్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రపంచదేశాల్లోని మహిళలు తమ హక్కుల కోసం ఉద్యమించారు. ఇటలీ నుంచి లండన్ వరకు, పాకిస్తాన్ నుంచి ఇండోనేషియా ఇలా ఆసియా,యూరప్ దేశాలనే తేడాలేకుండా ఆయా దేశాల పాలకులపై కన్నెర్ర చేశారు. సమాన వేతనం చెల్లించాలని, పునరుత్పత్తి హక్కులు, విద్య, న్యాయం, నిర్ణయం తీసుకునే ఉద్యోగాలు కల్పించాలని, ఇతర ముఖ్యమైన అవసరాలను తీర్చాలని కోరుతూ ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సంవత్సరం కనీసం 71 మంది మహిళలు హత్యకు గురైన టర్కీతో సహా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు మహిళల హక్కులకు హామీ ఇస్తున్నామన్న మాటలు కోటలు దాటుతున్నా, ఆచరణ గడప దాటనందునే మహిళలు ఈ విధంగా వీధుల్లోకి రావాల్సివచ్చింది. అంతర్జాతీయ మహిళా ధినోత్సవాన్ని 1977లో ఐక్యరాజ్యసమితి అధికారికంగా గుర్తించింది, మహిళలు ప్రపంచవ్యాప్తంగా తమ హక్కులను గెలుచుకోవడానికి, మెరుగుపరచడానికి చేసే పోరాటాలను స్మరించుకునే రోజుగా దీనిని పాటిస్తున్నారు.

బుర్కినా ఫాసో, రష్యా క్యూబాతో సహా 20కి పైగా దేశాల్లో ఈ రోజును అధికారిక సెలవుదినం.

ఆఫ్ఘనిస్తాన్‌లో ఇప్పటికీ అధికారిక సెలవుదినమే అయినప్పటికీ, మహిళలు విద్యతో సహా పెద్ద అవరోధాలు, ఆంక్షలను ఎదుర్కొంటున్నారు, అక్కడ బహిరంగంగా బురఖా లేదా హిజాబ్ ధరించమని తాలిబాన్లు బలవంతం చేస్తున్నారు. ప్రయాణ సమయంలో మగ బంధువులు వెంట ఉండాలని తాలిబాన్ల ఆంక్షలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. అమెరికాలో అబార్షన్‌కు సంబంధించిన ఫెడరల్ హక్కును హామీ ఇచ్చే 1973 రో వి వేడ్ తీర్పును సుప్రీం కోర్టు తోసిపుచ్చింది. ఇది మహిళల పునరుత్పత్తి హక్కులను రద్దు చేయడమేనని మహిళా సంఘాలు నిరసించాయి. అబార్షన్‌ను రాజ్యాంగ హక్కుగా స్పష్టంగా హామీ ఇచ్చిన ఏకైక దేశంగా ఫ్రాన్స్ సోమవారం అవతరించింది. ఇతర చోట్ల, మహిళలు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బహిరంగంగా జరుపుకోవడానికి చాలా కష్టపడాల్సి వస్తోంది. టర్కీలో గత సంవత్సరం ఇస్తాంబుల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ మార్చ్‌పై అధికారికంగా నిషేధం విధించారు. ఈ ఆంక్షలను ధిక్కరించి వీరోచితంగా పోరాడిన మహిళలపై ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగించింది. ప్రదర్శకులను చెదరగొట్టడానికి బాష్పవాయువును ప్రయోగించడం, వందలాదిమందిని అదుపులోకి తీసుకోవడం వంటి అణచివేత చర్యలకు పాల్పడింది. ఈ ఆంక్షలను ధిక్కరించి సుమారు రెండు గంటల పాటు మహిళలు నిరసన తెలపడం విశేషం. ఈ ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటివరకు టర్కీలో కనీసం 71 మంది మహిళలు హత్యకు గురయ్యారు.'వియ్ విల్ స్టాప్ ఫెమిసైడ్స్' వేదిక తెలిపిన వివరాల ప్రకారం గత సంవత్సరం టర్కీలో 403 మంది మహిళలు హత్యకు గురయ్యారు, వారిలో ఎక్కువ మంది ప్రస్తుత లేదా మాజీ జీవిత భాగస్వాములు , వారికి సన్నిహితంగా ఉన్న ఇతర పురుషుల చేతిలో హత్యగావించబడినవారే.ఈ వేదిక సెక్రటరీ జనరల్ ఫిదాన్ అటాసెలిమ్ మాట్లాడుతూ పురుషులు "మహిళల పురోగతిని అణచివేయడానికి హింసాత్మకంగా ప్రయత్నిస్తున్నారు" అని అన్నారు

39 మందితో కాంగ్రెస్ తొలి జాబితా

- వయనాడ్ నుంచి మరోసారి రాహుల్
- తెలంగాణ నుంచి నలుగురికి అవకాశం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రాబోయే లోక్‌సభ ఎన్నికలకు 39 మందితో కాంగ్రెస్ మొదటి జాబితా విడుదల చేసింది. మొత్తం నాలుగు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఇందులో పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, జాతీయ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కేసీ.వేణుగోపాల్, చత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేశ్ భగేల్, కీలక నేత శశిథరూర్, డీకే. సురేష్, సుధాకరణ్ పేర్లతో పాటు... పార్టీకి బద్దులుగా ఉన్న నేతలకు చోటు కల్పించింది. శుక్రవారం ఢిల్లీలోని అక్బర్ రోడ్‌లో గల ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో కాంగ్రెస్ నేతలు అజయ్ మాకెన్, పవన్ ఖేరాలతో కలిసి కేసీ వేణుగోపాల్ అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. గురువారం జరిగిన కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ (సీఈసీ) సమావేశంలో 39 పేర్లను ఖరారు చేసినట్లు వెల్లడించారు. రానున్న లోక్‌సభ ఎన్నికలు దేశ భవిష్యత్‌ను నిర్ణయిస్తాయని అన్నారు. లోక్‌సభలో మెజారిటీ స్థానాలు గెలవాలని కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. గెలుపు అవకాశాల ఆధారంగా సీట్లు కేటాయింపు చేసినట్లు తెలిపారు. మార్చి 11న మరోసారి కాంగ్రెస్ సీఈసీ సమావేశం ఉంటుందని వెల్లడించారు. ఆ భేటీ మరికొన్ని నియోజకవర్గాల అభ్యర్థులను ఫైనల్ చేస్తామన్నిఎలిపారు.

తెలంగాణ నుంచి 4 గురికి చోటు



తెలంగాణ నుంచి మొత్తం 17 లోక్‌సభ స్థానాలు ఉండగా... మొదటి జాబితాలో కాంగ్రెస్ సీఈసీ నాలుగు స్థానాలకు మాత్రమే అభ్యర్థులను ఖరారు చేసింది. ఇందులో మహబూబ్ నగర్ - చల్లా వంశీచందర్ రెడ్డి, మహబూబాబాద్ - బలరాం నాయక్, జహీరాబాద్- సురేశ్ షట్కర్, నల్లగొండ-కందూరు రఘువీర్ రెడ్డికి అవకాశం కల్పించింది. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం వంశీ చందర్ రెడ్డి తన సీటును త్యాగం చేసి, ఎన్నికల బరి నుంచి తప్పుకున్నారు. అందులో భాగంగానే తనకు ఎంపీ సీటు ఇస్తామని సీఎం రేవంత్, పార్టీ అధినాయకత్వం హామీ ఇచ్చి, ఆ మాటను నిలుపుకుంది. ఇక నల్లగొండ నుంచి పార్టీ సీనియర్ నేత, జానా రెడ్డి తన కుమారుడికి సీటు దక్కించుకోవడంలో సక్సెస్ అయ్యారు. గతంలో భారీ మెజార్టీతో గెలిచిన మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్ కు అధిష్టానం మరోసారి అవకాశం కల్పించింది. బంజారా వర్గానికి చెందిన బలరాం నాయక్ 2009లో దాదాపు 69 వేల మెజార్టీతో గెలుపొందారు. మారిన పరిస్థితుల కారణంగా 2014 ఎన్నికల్లో ఆయన ఓటమి చవిచూశారు. ఇక జహీరాబాద్ నుంచి మాజీ ఎంపీ సురేశ్ షట్కర్ తన సీటును కాపాడుకున్నారు. 15వ లోక్ సభకు ఆయన ప్రాతినిథ్యం వహించారు.

మార్చి 11న రెండో జాబితా

లోక్‌సభ అభ్యర్థుల ఎంపికపై గురువారం భేటీ అయిన సీఈసీ దాదాపు ఆరు రాష్ట్రాలు, నార్త్ ఈస్ట్ స్టేట్స్‌కు చెందిన సుమారు 60 స్థానాలపై చర్చించింది. ఇందులో తెలంగాణ నుంచి సింహ భాగంగా తొమ్మిది నుంచి 11 సీట్ల పై చర్చ జరిగినట్టు విశ్వసనీయ సమాచారం. అయితే... చాలా చోట్ల పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ సింబల్ పై పోటీ చేసేందుకు అభ్యర్థులు ముందుకు రావడం, ఇతర పార్టీలకు చెందిన నేతలు కాంగ్రెస్ నేతలతో టచ్‌లో ఉండటం, పలు చోట్లు సీనియర్లు పోటీ పడుతోన్న కారణంగా మొదటి జాబితాలో పలు స్థానాలకు అభ్యర్థులను పెండింగ్ లో పెట్టినట్టు తెలిసింది. గురువారం ప్రకటించిన నలుగురి అభ్యర్థుల్లో ఇద్దరు మాజీ ఎంపీలు, మరో ఇద్దరు పార్టీని నమ్ముకొని ఉన్నవారే కావడం గమనార్హం. 9-11 స్థానాల్లో నాలుగు నియోజక వర్గాలకు అభ్యర్థులు ఖరారు కాగా... మార్చి 11న విడుదల కానున్న రెండో జాబితాలో మరికొంత మంది పేర్లు ప్రకటించనున్నారు. ఇందులో ప్రధానంగా పెద్దపల్లి, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, మల్కాజ్ గిరి, చేవెళ్ల సీట్లకు అభ్యర్థుల పేర్లు ప్రకటించే అవకాశం ఉంది. ఖమ్మం, నాగర్ కర్నూల్, భువనగిరి, సికింద్రాబాద్, వరంగల్, ఆదిలాబాద్, హైదరాబాద్ నియోజక వర్గాలకు తుది జాబితాలో అభ్యర్థుల ప్రకటన ఉంటుందని పార్టీ వర్గాలు తెలిపాయి.

రెండో జాబితాపై మున్షి, సీఎం సుదీర్ఘ మంతనాలు

రాష్ట్రానికి సంబంధించిన ఎంపీ అభ్యర్థుల కసరత్తుపై ఢిల్లీలో సీఎం ఎ. రేవంత్ రెడ్డి బిజీబిజీగా గడిపారు. సీఈసీ సమావేశంలో పాల్గొనేందుకు గురువారం సాయంత్రం ఢిల్లీ వచ్చిన సీఎం రాత్రి హస్తినలోనే బస చేశారు. సీఈసీ భేటీ అనంతరం రాత్రి 9 గంటలకు తన క్వార్టర్స్ చేరుకున్న సీఎం అర్థరాత్రి వరకు పార్టీ కీలక నేతలతో చర్చలు జరిపారు. అలాగే శుక్రవారం హైదరాబాద్‌కు బయలుదేరే ముందు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపా మున్షితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రెండు గంటల పాటు సాగిన ఈ భేటీలో మిగిలిన స్థానాలకు అభ్యర్థుల ఎంపిక, సీనియర్లు పోటీ పడుతోన్న స్థానాలపై అనుసరించాల్సిన విధానాలపై చర్చించారు. ప్రధానంగా రెండో జాబితాలో ఉండబోయే అభ్యర్థుల పేర్లపై కసరత్తు చేసినట్టు సమాచారం. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి వాహనంలోనే దీపా మున్షి ఎయిర్ పోర్ట్‌కు వరకు వెళ్లారు. కాగా, సీఎం రేవంత్, దీపా మున్షిని నాగర్ కర్నూల్ సీటు ఆశిస్తోన్న మల్లు రవి సైతం భేటీ అయ్యారు.

దక్షిణాది టార్గెట్

కాంగ్రెస్ సీఈసీ భేటీలో కాంగ్రెస్ ఆచితూచి అభ్యర్థులను ఎంపిక చేసింది. ఎలాంటి వివాదాలు, పొత్తులకు ఇబ్బందులు కాకుండా... పార్టీ సీనియర్ నేతలు, పార్టీకి బద్దులుగా ఉండేవారికి అవకాశం కల్పించింది. అలాగే ప్రస్తుతం పార్టీకి ఆయువు పట్టుగా నిలిచిన రాష్ట్రాలపైనే ఫోకస్ పెట్టింది. ప్రధానంగా దక్షిణాది రాష్ట్రాలను కాంగ్రెస్ టార్గెట్ చేసినట్టు జాబితాను పరిశీలిస్తే అర్థమవుతోంది. ఉత్తరాదిన బలంగా ఉన్న బీజేపీ, దక్షిణాదిలో ఆశించిన ఫలితాలను సాధించడంలో అనేక పర్యాయాలు విఫలమైంది. బీజేపీ వ్యూహాలకు చెక్ పెట్టడంలో భాగంగా... మొదటి జాబితాలో పార్టీకి బలమున్న తెలంగాణ, చత్తీస్‌గఢ్, కర్నాటక, కేరళపై ఫోకస్ చేసింది. కేరళ నుంచి 16, కర్ణాటక నుంచి 7, చత్తీస్‌గఢ్ నుంచి 6, తెలంగాణ నుంచి 4, లక్ష్య దీప్ నుంచి 1, నార్త్ ఈస్ట్ రాష్ట్రాలైన మేఘాలయ నుంచి 2, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర నుంచి ఒక్కో స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది.

తెలంగాణ అభ్యర్థులు వీరే

మహబూబ్ నగర్	- చల్లా వంశీచందర్ రెడ్డి
మహబూబాబాద్	- బలరాం నాయక్
జహీరా బాద్	- సురేశ్ షట్కర్
నల్లగొండ	-కుందూరు రఘువీర్ రెడ్డి

మొదటి జాబితాలో ముఖ్యనేతలు

వయనాడు	- రాహుల్ గాంధీ (కేరళ)
అళప్పుజ	- కేసీ.వేణుగోపాల్(కేరళ)
తిరువనంతపురం	-శశిథరూర్(కేరళ)
ఎర్నాకుళం	- హిబి ఇడెన్ (కేరళ)
బెంగళూరు(రూరల్)	-డి కె సురేశ్ (కర్నాటక)
రాజ్ నందగావ్	- భపేశ్ బఘేల్ (ఛత్తీసగడ్ మాజీ సీఎం)

రిజిస్ట్రేషన్ల శాఖను ప్రక్షాళన చేస్తాం



- ఒకే గొడుగు కింద 'రియాల్టీ' అనుమతులు
- కాంగ్రెస్‌తోనే హైదరాబాద్ అభివృద్ధి : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ఘనంగా క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభం

నవతెలంగాణ - బిజినెస్ / బ్యూరో

రాష్ట్రంలోని రియల్ ఎస్టేట్ వ్యాపారుల సమస్యలను పరిష్కరించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్నేహపూర్వకమైందని.. ఒకే గొడుగు కింద రియాల్టీకి చెందిన అన్ని అనుమతులు పొందేలా కృషి చేస్తానని అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో క్రెడాయ్ ప్రాపర్టీ షోను ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తాము అధికారంలోకి వచ్చి మూడు మాసాలు అవుతోందని.. ఈ కాలంలో గత ప్రభుత్వ తప్పిదాలను అవగాహన చేసుకోవడానికే సమయం పట్టిందన్నారు. రియాల్టీ వర్గాన్ని ఇబ్బంది పెట్టే యోచన తమ ప్రభుత్వానికి లేదన్నారు. బిల్డర్లు ఇచ్చే సూచనలను ప్రభుత్వం తప్పకుండా పరిగణలోకి తీసుకుంటుందన్నారు."గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణితో సామాన్య ప్రజల నుంచి రియల్ ఎస్టేట్ వర్గాల వరకు అనేక ఇబ్బందులు పడ్డారు. రెవెన్యూ వ్యవస్థలోని లొసుగులను పరిష్కరిస్తాం. అందుకోసం కసరత్తు జరుగుతుంది. ఉమ్మడి రాష్ట్రంలోని కాంగ్రెస్ కృషి వల్లే హైదరాబాద్ నగరం దేశ, విదేశాల్లో గుర్తింపు పొందింది. అప్పుడు నీటి సమస్యను పరిష్కరించడం ద్వారానే నగరం మరింత అభివృద్ధి చెందింది. ఒఆర్ఆర్, అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు కాంగ్రెస్ చేసిన కృషి. హైదరాబాద్ అంటే సెక్యూలర్, సేఫ్ ప్లేస్ అని గుర్తింపు పొందింది. మీ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో సంపాదించే ప్రతీ పైసాకు ప్రభుత్వం రక్షణ కల్పిస్తుంది. రియాల్టీ వర్గాలు కోరిన అనుమతులకు సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నాము. రోడ్డు సెక్టార్‌ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి సిద్దంగా ఉన్నాము. మాజీ సిఎం రాజశేఖర్ రెడ్డి హాయంలోనే హైదరాబాద్ మార్కెట్ భారీగా పెరిగింది. అదే స్థాయిలో ఇప్పటికీ పెరుగుతోంది. కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి. రియాల్టీ వర్గాల అనుమతులను ఒకే గొడుగు క్రిందికి తీసుకొస్తాము. రిజిస్ట్రేషన్ విభాగాన్ని ప్రక్షాళన చేస్తాము." అని మంత్రి పొంగులేటి అన్నారు.

ప్రదర్శనకు 100 ప్రాజెక్టులు..

హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో 8 నుండి 10 మార్చి 2024 వరకు జరుగనుంది. ఈ షో లో క్రెడాయ్ సభ్యుల నుండి 100 కంటే ఎక్కువ రెరా ఆమోదించబడిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. అత్యంత విశ్వసనీయమైన క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో 2024లో తమ కలల ఇంటిని ఎంచుకోవడానికి మరియు ఒకే పైకప్పు క్రింద ఉత్తమమైన డీల్‌లను పొందేందుకు అత్యుత్తమమైన 'మౌకా' గృహ కొనుగోలుదారులకు లభిస్తుందని ఆ వర్గాలు తెలిపాయి. క్రెడాయ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ వి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. "హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం ప్రోత్సాహకరంగా ఉంది. నివాస, వాణిజ్య రిటైల్ రియల్ ఎస్టేట్‌లో నిరంతర వృద్ధిని సాధిస్తోంది. ఫిబ్రవరిలో, రాష్ట్రం నమోదైన ఆస్తుల సంఖ్య పరంగా 21 శాతం పెరుగుదలను నమోదు చేసింది. గత ఏడాదితో పోలిస్తే నమోదైన ఆస్తుల విలువలో 42 శాతం పెరుగుదల కనిపించింది. రూ.25-50 లక్షల ధరల శ్రేణి గృహాలకు కూడా డిమాండ్ బాగుంది. సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన మెగా మాస్టర్ ప్లాన్ 2050 ద్వారా ఆయన దూరదృష్టి నగర అభివృద్ధికి మరింత దోహదం చేయనుంది." అని అన్నారు. "బ్రాండ్ హైదరాబాద్‌ను ఉన్నతీకరించడానికి నిరంతర ప్రయత్నాల తో నగరం తాజా పెట్టుబడులను ఆకర్షిస్తుంది, మరిన్ని ఉద్యోగాలను సృష్టించడం తో పాటుగా నగరంలో రియల్ ఎస్టేట్ వద్ధికి సహాయపడుతుందని రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ ప్రెసిడెంట్ ఎలెక్ట్ ఎస్ జైదీప్ రెడ్డి, జనరల్ సెక్రటరీ బి జగన్నాథరావు, ప్రాపర్టీ షో కన్వీనర్ కొత్తపల్లి రాంబాబు, కార్యదర్శి వర్గ సభ్యులు బి ప్రదీప్ రెడ్డి, సి జి మురళీ మోహన్, ఎం శ్రీకాంత్, మనోజ్ కుమార్ అగర్వాల్, క్రాంతి కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తక్కువ నీటి వినియోగానికి జాతీయ అవార్డు

సింగరేణి థర్మల్ విద్యుత్కేంద్రానికి దక్కిన ఘనత



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ విద్యుత్కేంద్రానికి తక్కువ నీరు వినియోగించినందుకు జాతీయస్థాయిలో అత్యుత్తమ యూనిట్‌గా అరుదైన అవార్డు లభించింది. కౌన్సిల్ ఆఫ్ ఎన్విరో ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును సింగరేణి థర్మల్ విద్యుత్కేంద్రం ప్రతినిధులకు అందచేశారు. జాతీయస్థాయిలో 500 మెగావాట్లకు పైగా సామర్థ్యం కలిగిన దాదాపు 150 ప్రభుత్వ ప్రయివేటురంగ విద్యుత్కేంద్రాలతో పోటీపడి సింగరేణి ఈ ఘనత సాధించినట్టు ఆ సంస్థ సీఎమ్‌డీ ఎన్ బలరాం, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డీ సత్యనారాయణరావు తెలిపారు. సాధారణంగా థర్మల్ విద్యుత్కేంద్రాల్లో ఒక గంటలో ఒక మెగావాట్ విద్యుదుత్పాదనకు గరిష్టంగా మూడు ఘనపు మీటర్ల నీటిని వినియోగించడాన్ని ప్రామాణికంగా సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ సూచిస్తుంది. అయితే థర్మల్ కేంద్రాల్లో సహజంగా ఈ ప్రమాణాన్ని దాటే నీటి వినియోగం ఉంటుంది. కానీ సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం తీసుకున్న ప్రత్యేక చర్యలు, వినియోగిస్తున్న సాంకేతికత వల్ల ఒక గంటలో మెగావాట్ విద్యుదుత్పాదనకు నిర్దేశించిన ప్రమాణాల కన్నా తక్కువగా, 2.8 ఘనపు మీటర్ల నీటిని మాత్రమే వినియోగిస్తున్నది. దీనివల్లే ఈ కేటగిరిలో సింగరేణికి జాతీయస్థాయి అవార్డు లభించినట్టు వారు తెలిపారు. ఈ అవార్డును సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం తరపున అధికారులు కే చంద్రలింగం, ఎల్‌జేవీ సుబ్బారావులు ఐఆర్ఈడీ మాజీ డైరెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు.

సంపాదకీయం

దక్షిణ చైనా సముద్రంలో అమెరికా కవ్వింపులు!

ప్రపంచ రాజకీయాల్లో ఎదురుదెబ్బలు తింటున్న అమెరికా నిరంతరం ఎక్కడో ఒకచోట చిచ్చుపెడుతూనే ఉంది. దానిలో తైవాన్ ఒకటి. ఆ ప్రాంతం చైనాలో అంతర్భాగమని ఐరాస గుర్తించినప్పటికీ విలీనానికి అమెరికా, ఇతర దాని ఐరోపా మిత్రదేశాలు మోకాలడ్డుతున్నాయి. ఆ పేరుతో చైనాతో కయ్యానికి కాలుదువ్వుతున్నాయి. చైనా పాటిస్తున్న సంయమనం కారణంగా ఇతర కారణాలు చూపి దక్షిణ చైనా సముద్రంలో అల్లకల్లోలానికి చూస్తున్నాయి. దానిలో భాగమే తాజాగా ఫిలిప్పీన్స్‌ను రంగంలోకి దించాయి. నాన్షా దీవుల్లో భాగమైన రెనాయ్ జియావో దీవి తనదని ఫిలిప్పీన్స్ చెబుతోంది. నాన్షాదీవులన్నీ తనవే అని చైనా అంటోంది. వాటి మధ్య వివాదం ఉంది. పరస్పరం చర్చించుకొని పరిష్కరించుకోవాలని రెండు దేశాలూ గతంలో అంగీకరించాయి. దానికి భిన్నంగా మంగళవారం నాడు ఫిలిప్పీన్స్ రెండు తీర రక్షక నౌకలు, రెండు రవాణా నౌకలను రెనాయ్ దీవిలోకి పంపటమే గాక అక్కడ ఉన్న ఒక చైనా నౌకను ఢీ కొట్టించింది. చైనా నౌకాదళం వాటిని తిప్పికొట్టింది. ఇది దాడి అని వర్ణిస్తూ తన మిత్రదేశమైన ఫిలిప్పీన్స్‌తో తమకు ఉన్న రక్షణ ఒప్పందం మేరకు తాము రంగంలోకి దిగాల్సి ఉంటుందని అమెరికా బెదిరింపులకు దిగింది.

అమెరికా తన ప్రయోజనాలకు అనేక దేశాలను పావులుగా, శిఖండులుగా వినియోగించుకోవటం తెలిసిందే. రెనాయ్ జియావో దీవి దాని పరిసర జలాలు పూర్తిగా తమవేనని చైనా ఈ సందర్భంగా స్పష్టం చేసింది.అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించే వారి మీద చర్యలు తీసుకొనే అధికారం తమకుందని కూడా పేర్కొన్నది. ఇవన్నీ తెలిసి కూడా అమె రికా వ్యవహరిస్తున్నదని, అది ఆడించినట్లుగా ఆడితే చివరకు నష్టపోయేది పావులుగా మారిన దేశాలేనని కూడా ఫిలిప్పీన్స్‌ను హెచ్చ రించింది. స్వంత చట్టాలను ఉటంకిస్తూ ఐరాస ఒప్పందాలను, సముద్ర చట్టాన్ని ఉల్లంఘిస్తూ కొన్ని దేశాలు చెబుతున్న భాష్యాలు చెల్లవని చైనా స్పష్టం చేసింది. చైనా ఆధీనంలోని వివాదాస్పద దీవుల్లోకి ఇటీవల తరచూ ఫిలిప్పీన్స్ నౌకలు అక్రమంగా చొరబడుతూ రెచ్చగొడుతున్నాయి. సముద్ర ప్రాంత చట్టం పేరుతో ఫిలిప్పీన్స్ పార్లమెంటు ఇటీవల ఆమోదించిన దానిలో వివాదాస్పద దీవులు, వాటి పరిసర జలాలు తమవిగా పేర్కొన్నది. ఆ పేరుతో మంగళవారం నాడు తన నౌకలను నడిపింది.




దక్షిణ చైనా సముద్రంలో తరచూ రెచ్చగొట్టే చర్యలకు అమెరికా పాల్పడటం వెనుక ఇతర కారణాలు కూడా ఉన్నాయని వేరే చెప్పనవసరం లేదు. ఇటీవలి సంవత్సరాలలో చైనా తన మిలిటరీని నవీకరించటంతో పాటు ఎంతగానో విస్తరిస్తున్నది.దానిలో భాగంగానే తన నాలుగవ విమాన వాహక యుద్ధ నౌకను సిద్ధం చేసింది. ఈ అంశాన్ని చైనా పార్లమెంటు సమావేశాల సందర్భంగా వెల్లడించారు. అయితే అది అణ్వాయుధాలను మోసుకు పోగలదా లేదా అన్నది తరువాత వెల్లడిస్తామని పేర్కొన్నారు. అమెరికా-చైనా నౌకలకు ఉన్న తేడా ఏమిటన్న మీడియా ప్రశ్నకు తాము అమెరికాతో పోటీ పడటం లేదని తమ సార్వభౌమత్వం, సరిహద్దులను రక్షించుకొ నేందుకు తమ నౌకలు పని చేస్తాయని చైనా ప్రతినిధి అన్నారు. అమెరికా నౌకలు ప్రపంచంలో అనేక ప్రాంతాలలో సంచరిస్తూ తమకు లొంగని దేశాలను బెదిరిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం మధ్యధరా సముద్రంలో తిష్టవేసిన నౌకలు ఇరాన్, సిరియా, ఎమెన్ తదితర దేశాలను బెదిరిస్తున్నాయి. అమెరికా నౌకలకు ధీటుగా ఉంటాయా అన్న ప్రశ్నకు తాము వాటినే కాదు, ఇతర ముప్పులను కూడా సమగ్రంగా ఎదుర్కొనగలమని చైనా జవాబిచ్చింది. ప్రస్తుతం చైనా వద్ద రెండు విమానవాహక నౌకలు ఉన్నాయి. మూడవ ఆధునిక నౌక పరీక్షలు పూర్తి చేసుకొని త్వరలో రంగంలోకి దిగనుంది. ఈ లోగానే నాలుగవ నౌక గురించి వెల్లడించటం, మరికొన్నింటిని రూపొందిస్తున్నట్లు వార్తలు వచ్చాయి.

దక్షిణ చైనా సముద్రంలో తరచూ రెచ్చగొట్టే చర్యలకు అమెరికా పాల్పడటం వెనుక ఇతర కారణాలు కూడా ఉన్నాయని వేరే చెప్పనవసరం లేదు. ఇటీవలి సంవత్సరాలలో చైనా తన మిలిటరీని నవీకరించటంతో పాటు ఎంతగానో విస్తరిస్తున్నది.దానిలో భాగంగానే తన నాలుగవ విమాన వాహక యుద్ధ నౌకను సిద్ధం చేసింది. ఈ అంశాన్ని చైనా పార్లమెంటు సమావేశాల సందర్భంగా వెల్లడించారు. అయితే అది అణ్వాయుధాలను మోసుకుపోగలదా లేదా అన్నది తరువాత వెల్లడిస్తామని పేర్కొన్నారు. అమెరికా-చైనా నౌకలకు ఉన్న తేడా ఏమిటన్న మీడియా ప్రశ్నకు తాము అమెరికాతో పోటీ పడటం లేదని తమ సార్వభౌమత్వం,సరిహద్దులను రక్షించుకొనేందుకు తమ నౌకలు పనిచేస్తాయని చైనా ప్రతినిధి అన్నారు.

సహజంగా ఒక విమాన వాహక యుద్ధ నౌకను రంగంలోకి దింపిన తరువాత ఏడాదిలో మూడోవంతు నిర్వహణ, మరో మూడో వంతు శిక్షణ, మిగిలిన సమయంలో మాత్రమే అవసరాలకు సిద్ధంగా ఉంటుంది. ఆ లెక్కన ప్రస్తుతం చైనా వద్ద ఒక నౌక మాత్రమే సిద్ధంగా ఉన్నట్లని, మరికొన్ని నౌకలు రంగంలోకి వస్తే ఎక్కడికైనా పంపగల సామర్థ్యం చైనాకు వస్తుందని మిలిటరీ నిపుణులు చెబుతున్నారు. అవి పరిసరాల్లోనే గాక సుదూరంగా సముద్రాల్లో కార్యకలాపాల నిర్వహణకు అనువుగా ఉంటాయనే సమాచారం సహజంగానే అమెరికా, దాని మిత్రదేశాల వెన్నులో వణుకు పుట్టించేదే అని వేరే చెప్పనవసరం లేదు.

పరమత ద్వేషం, రాజ్యాంగ విలువలకు విరుద్ధం



రామ్ పునియానీ

గడచిన దశాబ్ద కాలంగా భారతదేశాన్ని హిందూ జాతీయవాద భారతీయ జనతాపార్టీ పాలిస్తుంది. భారతీయ జనతాపార్టీ, హిందూ రాష్ట్ర స్థాపన లక్ష్యాన్ని కలిగి ఉన్న రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌కు చెందిన సంతతి. ఆరెస్సెస్ చాలామంది సంతానాన్ని కలిగి ఉంది, దానికి వందల సంఖ్యలో అనుబంధ సంస్థలు, లక్షల సంఖ్యలో వాలంటీర్లు (స్వయం సేవకులు), వేల సంఖ్యలో ప్రచారక్ లుగా పిలువబడే సీనియర్ కార్యకర్తలున్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటినుండి హిందూ రాజ్యస్థాపనకు సంబంధించిన ఎజెండాను అది రెట్టింపు వేగంతో కొనసాగిస్తుంది. మతపరమైన అంశాలు, రామ మందిరం, ఆవు-గొడ్డు మాంసం, లవ్ జీహాద్, ఇంకా ఇతర సమస్యల్ని తీవ్రతరం చేయడం ద్వారా బీజేపీ ఎన్నికల రణరంగంలో బాగా దూసుకుపోతోంది. బీజేపి, ఎన్నికల్లో తన బలాన్ని బాగా పెంచుకోవడంలో మత హింస ప్రధానమైన అంశంగా పని చేస్తుంది. ఆ హింస కూడా "మైనార్టీలను ద్వేషించండి" ప్రాతిపదికన జరుగుతున్న ప్రచారంతో నిర్మితమైంది. ద్వేషాన్ని సృష్టించడానికి వారికి అనుకూలమైన యంత్రాంగాలు ఉన్నాయి. అవి :శాఖలు, పాఠశాలలు, గోదీ మీడియా, సోషల్ మీడియా, ఐటీ సెల్స్, ఇతరములు. రాష్ట్రాల్లో, కేంద్రంలో బీజేపి అధికారంలో ఉన్నప్పుడు శిక్షార్హమైన నేరంగా పరిగణించబడే ద్వేషపూరిత ప్రసంగాన్ని మరింత ఉత్సాహంతో, ఉల్లాసంగా ఉపయోగిస్తారు. ఈ ద్వేష పూరిత ప్రసంగాల్లో తేలియాడే వారికి, శిక్ష మినహాయింపు ఆనందాన్ని ఆస్వాదించే విషయం బాగా తెలుసు.

భారతదేశంలో మతపరమైన మైనార్టీలకు వ్యతిరేకంగా ద్వేష పూరిత ప్రసంగాలను తయారుచేసే ఒక వాషింగ్టన్-డీసీ ఆధారిత గ్రూప్ అయిన "ఇండియా హేట్ ల్యాబ్" విడుదల చేసిన తాజా నివేదికలో ఇదంతా ధ్రువీకరించబడింది. "భారతదేశంలో ద్వేష పూరిత ప్రసంగాల సంఘటనలు" శీర్షికతో ఉన్న నివేదికలో, 2023 మొదటి అర్ధ సంవత్సరంలో 255 సంఘటనలు జరుగగా, రెండవ అర్ధ సంవత్సరంలో ఆ సంఖ్య 413కు పెరిగింది, అంటే 63శాతం పెరుగుదల.నివేదికలో పేర్కొన్న వివరాల ప్రకారం, మొత్తం 498 సంఘటనల్లో 75శాతం సంఘటనలు బీజేపీ పాలితరాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లో (బీజేపీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ పాలన), ఢిల్లీ (ఇక్కడ పోలీస్ వ్యవస్థ, పబ్లిక్ ఆర్డర్ కేంద్ర ప్రభుత్వ ఆధీ నంలోనే ఉంటుంది) లోనే చోటుచేసుకున్నాయి. వాటిలో 36శాతం (239) సంఘటనలు ముస్లింలకు వ్యతిరేకంగా ఇచ్చిన హింసాత్మక పిలుపుల్లో భాగంగా జరిగాయి. 63శాతం(420) సంఘటనలు లవ్ జీహాద్, ల్యాండ్ జీహాద్, జనాభా జీహాద్‌ల పిలుపుల్లో భాగంగా జరిగాయి. దాదాపు 25శాతం (169) సంఘటనలు ప్రార్థనా స్థలాల్లో ముస్లింలను లక్ష్యం చేస్తూ, వారికి వ్యతిరేకంగా ఇచ్చిన పిలుపులో భాగంగా జరిగాయి.

ఇప్పటికే ఈ సంఘటనల ఫలితాలు అందరికీ తెలిసినవే. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బుల్డోజర్లు, కూల్చివేతల్ని అదనంగా ఉపయోగించిన విషయం మనకు ఇంకా గుర్తుంది. ఇలాంటి చర్యలన్నీ ముస్లింల ఆస్తుల్ని ధ్వంసం చేయడానికి చేపట్టారు. అక్కడక్కడ మసీదు కూల్చివేతలు పెద్దలెక్కలో విషయం కాదు. బహిష్కరణకు గురవుతున్న ముస్లిం వీధి వ్యాపారులు, వర్తకులు అప్పుడప్పుడు ఆసరాగా ఉంటున్నారు. ప్రేరేపిత పరిపాలనా యంత్రాంగం చూపించే పక్షపాతం నిత్యకృత్యంగా మారింది. ముస్లిం సమాజంపై పడుతున్న ప్రభావం, అభద్రతా భావాన్ని, వెలివేతను పెంచుతుంది. ద్వేషపూరిత గోడలు పగటిపూట బలోపేతం అవుతున్నాయి. ఆలస్యంగా శ్రీ మహా విష్ణువుకు పునర్జన్మగా పిలువబడుతున్న ప్రధానమంత్రి, వారి బట్టలు, శంషాన్-కబ్రస్థాన్, గులాబీ విప్లవం లాంటి వాటితో వారిని గుర్తించవచ్చని కొన్ని చిన్న సూచనలు చేసినప్పుడు, ద్వేషపూరిత ప్రసంగాల సంకేతాలు పైస్థాయి నుంచే మొదలవుతాయి. ద్వేష భావాన్ని వ్యాప్తి చేసేవారి తదుపరి పౌర భాషను తీవ్రతరం చేస్తుంది. ధర్మ సంసద్‌ల విషయానికి వస్తే, అది పవిత్రమైనది. యతి నర్సింగ్ నంద్ వలె హింస సందేశం మరింత ప్రత్యక్షంగా, చాలా హేయమైనదిగా మారుతుంది.

ముస్లిం సమాజానికి వ్యతిరేకంగా హింసాత్మక చర్యలకు దారితీయడంతో పాటు, ప్రస్తుత సంఘటనల ప్రక్షేప మార్గం నెమ్మదిగా ఇస్లామోఫోబియాను తీవ్రం చేయడానికి దారితీస్తుంది. హోంవర్క్ చేయ నటువంటి ఒక ముస్లిం విద్యార్థిని, క్లాస్‌లో విద్యార్థులు ఒకరి తర్వాత ఒకరితో చెంప దెబ్బకొట్టాలని తృప్తత్యాగి అనే ఒక టీచర్ చెప్పడం మనకు తెలిసిందే. మంజులా దేవీ అనే మరొక ఉపాధ్యాయురాలు, ఒక చిన్న సమస్యపై వాదులాడుకుంటున్న ఇద్దరు ముస్లిం విద్యార్థులతో "ఇది మీ దేశం కాదు" అని చెప్పింది. కొంతమంది ప్రయాణీకులు ఉపశమనం పొందడానికి, కొంతమంది ముస్లింలు నమాజ్ చేసుకోవడానికి బస్సును ఆపినందుకు మోహన్ యాదవ్ అనే బస్సు కండక్టర్‌ను ఉద్యోగం నుండి తొలగించడం మనం చూశాం.

ఇది, పార్లమెంటులో చాలా స్పష్టంగా కనిపించింది. దనీష్ అలీకి వ్యతిరేకంగా రమేష్ బిధూరీ చాలా దారుణమైన దూషణలకు దిగాడు. అలీని 'ముల్లా', 'తీవ్రవాది', 'జాతి వ్యతిరేకి', 'తాడ్పుడు గాడు', 'కత్వా' (ముస్లింలకు వ్యతిరేకమైన కళంకం) అన్నాడు. దీనికి ప్రతిఫలంగా బిధూరీకి అదనపు బాధ్యతలతో కూడిన ఉన్నత పదవిని కట్టబెట్టారు. బీజేపీ-ఆర్ఎస్ఎస్ కలయికలో శ్రేణీగత వ్యవస్థ పైకి వెళ్లే మార్గం ద్వేషపూరిత ప్రసంగమేనని ఇది స్పష్టం చేసింది. బిధూరీ మళ్ళీ ఇదే విధంగా సభలో వ్యవహరిస్తే, ఆయనపై చర్యను తీసుకుంటామని లోక్‌సభ స్పీకర్ అనడం ద్వారా ఆయన బిధూరీని ఏమీ అనకుండా వదిలివేసాడు.

ప్రముఖ ముస్లిం మహిళలు, సెలబ్రిటీలను అవమానించడానికి భయంకరమైన బుల్లీ బాయ్, సల్లీ ఒప్పందాలను మనం చూశాం. ఎలాంటి కఠినమైన శిక్షలు పడకుండానే నేరం మోపబడిన వారు వెళ్ళిపోయారు. ఆలస్యంగా హల్ద్ వానీ మసీదు సమస్య కూడా క్షేత్రస్థాయిలో ప్రశాంతతను



ఇది, పార్లమెంటులో చాలా స్పష్టంగా కనిపించింది. దనీష్ అలీకి వ్యతిరేకంగా రమేష్ బిధూరీ చాలా దారుణమైన దూషణలకు దిగాడు. అలీని 'ముల్లా', 'తీవ్రవాది', 'జాతి వ్యతిరేకి', 'తాడ్పుడు గాడు', 'కత్వా' (ముస్లింలకు వ్యతిరేకమైన కళంకం) అన్నాడు. దీనికి ప్రతిఫలంగా బిధూరీకి అదనపు బాధ్యతలతో కూడిన ఉన్నత పదవిని కట్టబెట్టారు. బీజేపీ-ఆర్ఎస్ఎస్ కలయికలో శ్రేణీగత వ్యవస్థ పైకి వెళ్లే మార్గం ద్వేషపూరిత ప్రసంగమేనని ఇది స్పష్టం చేసింది. బిధూరీ మళ్ళీ ఇదే విధంగా సభలో వ్యవహరిస్తే, ఆయనపై చర్యను తీసుకుంటామని లోక్‌సభ స్పీకర్ అనడం ద్వారా ఆయన బిధూరీని ఏమీ అనకుండా వదిలివేసాడు.

భగ్నం చేసింది. ప్రస్తుత తరుణంలో నిష్పక్షపాతంగా ఉండే మీడియా లేకపోవడం చాలా దారుణమైన విషయం. పెద్ద ఛానళ్లకు చెందిన యాంకర్లు ముస్లింలకు వ్యతిరేకంగా చేసిన ప్రతీ పరోక్ష వ్యాఖ్యకు వారిని నిందించడానికి మార్గాలను వెతుకుతున్నారు.

ముస్లిం సమాజానికి వ్యతిరేకంగా హింసాత్మక చర్యలకు దారితీయడంతో పాటు, ప్రస్తుత సంఘటనల ప్రక్షేపమార్గం నెమ్మదిగా ఇస్లామోఫోబియాను తీవ్రం చేయడానికి దారితీస్తుంది. హోంవర్క్ చేయనటువంటి ఒక ముస్లిం విద్యార్థిని, క్లాస్‌లో విద్యార్థులు ఒకరి తర్వాత ఒకరితో చెంప దెబ్బకొట్టాలని తృప్తత్యాగి అనే ఒక టీచర్ చెప్పడం మనకు తెలిసిందే. మంజులా దేవీ అనే మరొక ఉపాధ్యాయురాలు, ఒక చిన్న సమస్యపై వాదులాడుకుంటున్న ఇద్దరు ముస్లిం విద్యార్థులతో "ఇది మీ దేశం కాదు" అని చెప్పింది. కొంతమంది ప్రయాణీకులు ఉపశమనం పొందడానికి, కొంతమంది ముస్లింలు నమాజ్ చేసుకోవడానికి బస్సును ఆపినందుకు మోహన్ యాదవ్ అనే బస్సు కండక్టర్‌ను ఉద్యోగం నుండి తొలగించడం మనం చూశాం.

ద్వేషపూరిత ప్రసంగాన్ని, మన సమాజంపై శాపంగా గుర్తించారు మన నాయకులు. ఒక ముస్లిం చేతిలో స్వామి సహజానంద హత్య చేయబడిన తరువాత ఈ సమస్యను గాంధీ సరిగానే గుర్తించాడు. ద్వేషపూరిత భావాల్ని, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే పత్రికలను బహిష్కరించడం ద్వారా పరస్పర ద్వేషభావాన్ని, అపకీర్తిని ప్రక్షాళన చేసుకోవాలని పిలుపునిస్తూ "యంగ్ ఇండియా" పత్రికలో రాశాడు. ఇక్కడ గాంధీ, ఆ సమయంలో వార్తాపత్రికలు పోషిస్తున్న ప్రతికూలమైన పాత్ర గురించి మాట్లాడుతున్నాడు. తరువాత కాలంలో మహాత్మాగాంధీ హత్య తర్వాత కూడా సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ గోల్వాల్కర్‌కు రాసిన లేఖలో, ఆర్ఎస్ఎస్ ప్రత్యక్షంగా ద్వేష భావాన్ని వ్యాప్తి చేస్తుందని ఆరోపిస్తూ, "వారి ప్రసంగాలన్నీ మతపరమైన విషంతో నిండిపోయాయనీ, హిందువుల రక్షణ కోసం హిందువుల్ని ఉత్సాహపరచి విషాన్ని వ్యాపింపచేయాల్సిన అవసరం లేదనీ, ఆ విషం ఫలితంగానే మన దేశం ఎంతో విలువైన గాంధీజీ జీవితాన్ని త్యాగం చేయాల్సి వచ్చిందని" ఆయన ఆ లేఖలో పేర్కొన్నాడు.

నేడు, ఇతరులను ద్వేషించడం అనేది మన రాజ్యాంగ సౌభ్రాతృత్వ విలువకు చాలా విరుద్ధం. ఇది, గాంధీజీ ఆచరించిన హిందూ మతం నైతిక విలువల సహనానికి కూడా వ్యతిరేకంగా ఉంది. ఇది, "వసుధైవ కుటుంబం" (ప్రపంచం ఒక కుటుంబం) అనే వేదాల వచనాలపై చాలా దూకుడు తనంతో చేస్తున్న దాడి కూడా. ఇది మతపరమైన మైనార్టీల్ని భయపెట్టడమే కాకుండా, మన రాజ్యాంగ విలువలపై కూడా దాడికి పూనుకుంటుంది. ఈ ద్వేషపూరిత ప్రసంగాన్ని ఎదుర్కోవాలంటే, గాంధీ హిందూ మతం, వసుధైవ కుటుంబం, భారత రాజ్యాంగ సౌభ్రాతృత్వాలు, ఇంతకు ముందు కంటే కూడా ఇప్పుడే వాటి అవసరం ఎక్కువగా ఉంటుంది.

రోజులు గడిచిపోతున్నాయి. అదే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, ద్వేషాన్ని సృష్టించే యంత్రాంగాల పొరలను సృష్టిస్తుంది. తన సొంత స్వయంసేవకుల విస్తృతమైన సైన్యంతో సహా ప్రచారక్‌లు, పాఠశాలల నెట్‌వర్క్, మీడియాలోని ఒక పెద్ద విభాగం అధి కారంలో ఉన్న వారికి లొంగిపోయి, ద్వేష భావాన్ని తీవ్రతరం చేయడానికి వారి పలుకుబడిని యధేచ్ఛగా ఉపయోగించుకుంటుంది. ఈ యంత్రాంగాల ద్వారా సృష్టించబడిన సామాజిక లోకజ్ఞానమే బుల్లీ బాయ్, సల్లీల ఒప్పందాలకు దారితీస్తుంది. ఇదే తృప్తత్యాగీ, మంజులాదేవీలను సృష్టించగా, వారు ఆ లోక జ్ఞానాన్ని పిల్లల వద్దకు తీసుకొని వెళ్లారు. మిశ్రమ పాఠశాలల్లో ముస్లిం పిల్లలకు పరిస్థితులు చాలా క్లిష్టంగా మారుతున్నాయి.

నేడు, ఇతరులను ద్వేషించడం అనేది మన రాజ్యాంగ సౌభ్రాతృత్వ విలువకు చాలా విరుద్ధం. ఇది, గాంధీజీ ఆచరించిన హిందూ మతం నైతిక విలువల సహనానికి కూడా వ్యతిరేకంగా ఉంది. ఇది, "వసుధైవ కుటుంబం" (ప్రపంచం ఒక కుటుంబం) అనే వేదాల వచనాలపై చాలా దూకుడు తనంతో చేస్తున్న దాడి కూడా. ఇది మతపరమైన మైనార్టీల్ని భయపెట్టడమే కాకుండా, మన రాజ్యాంగ విలువలపై కూడా దాడికి పూనుకుంటుంది. ఈ ద్వేషపూరిత ప్రసంగాన్ని ఎదుర్కోవాలంటే, గాంధీ హిందూ మతం, వసుధైవ కుటుంబం, భారత రాజ్యాంగ సౌభ్రాతృత్వాలు, ఇంతకు ముందు కంటే కూడా ఇప్పుడే వాటి అవసరం ఎక్కువగా ఉంటుంది.

("ద వైర్" సౌజన్యంతో)

అనువాదం: బోడపట్ల రవీందర్
9848412451



యుద్ధంలో అమ్మతనం

అవును
యుద్ధంలో అమ్మతనం
ఆహుతయ్యింది.
అప్పటివరకు
హాయిగా ప్రశాంతంగానే వున్నాం.
నిద్ర, లేవటం, భోజనం, బాక్సులు,
స్కూళ్లు, పని
అన్నీ మామూలుగానే...
ఇంతలో ఏమి ముంచుకొచ్చిందో
తెలియదు.
దేశం మీద మరో దేశం
యుద్ధ ప్రకటనలు
నిరంతర భీకర యుద్ధాలు
బాంబుదాడులు
క్షిపణుల దాడులు
అంతరిక్ష దాడులు
ఇండ్లపై, స్కూళ్లపై
ఆస్పత్రులపై, ప్రార్థనా స్థలాలపై
ఒకటేమిటి?
ఏదీ వదిలిపెట్టలేదు.
ఎవరినీ వదిలిపెట్టలేదు.
స్త్రీలు, పురుషులు,
పసికందులు, వృద్ధులు
బాంబులు
ఎవరిని వదిలిపెట్టాయని
బాంబులు-
ఎవరిపై దయతలచాయని
అమ్మలు
తొమ్మిది నెలలు
కడుపున మోసి కన్న
తమ పసికూనలు
కండ్లముందే, కండ్లనిండా కన్నీళ్లతో
ప్రాణాలు కోల్పోతుంటే
అకారణంగా, అమానవీయంగా
శిక్షింపబడుతుంటే
తామూ బలవుతూ
నిస్సహాయంగా గజగజలాడుతూ
చూస్తున్న తల్లులు-
తమముందే తమ
ముద్దుల పిల్లల మరణాలు-
యుద్ధంలో
ఏదేశం గెలుస్తుందో
ఏది ఓడుతుందో
కాలం నిర్ణయించలేదు.కాని
అమ్మతనం మాత్రం
ఓడిపోయింది.
మొగ్గలు తొడుగుతున్న
తరాన్ని కోల్పోయింది.
మరి ఇది
యుద్ధ విజయమా? ఓటమా?

- తుర్లపాటి లక్ష్మి
9704225469

వీసీల నియామకమే కాదు... వర్సిటీలనూ బాగుచేయాలి



టి.నాగరాజు
9490098292

తెలంగాణ రాష్ట్రంలో పది విశ్వవిద్యాలయాలకు నూతన వైస్ ఛాన్సలర్‌ల నియామకాలకు రాష్ట్ర విద్యాశాఖ జనవరి 27న నోటిఫికేషన్ ఇచ్చింది. నూతన వైస్ ఛాన్సలర్ పోస్టులకు రాష్ట్ర వ్యాప్తంగా 1382 దరఖాస్తులు వచ్చాయి. అయితే గత ప్రభుత్వం నియమించిన వీసీల పదవీకాలం మరో మూడు నెలలు మిగిలి ఉండగానే ఇన్‌ఛార్జీలను పెట్టకుండా నూతన వీసీల నియామకాలను చేయాలని నిర్ణయించడం అభినందనీయం. ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమ కేంద్రాలుగా ఉన్న వర్సిటీలు నేడు ప్రత్యేక రాష్ట్రంలో అభివృద్ధికి దూరంగా ఉన్నాయి. విశ్వవిద్యాలయాలకు కేటాయిస్తున్న నిధులు సరిపోక, రెగ్యులర్ ఫ్యాకల్టీ లేక, విలవిల్లాడుతున్నాయి. దీనికి గత ప్రభుత్వ వైఫల్యాలు కూడా అనేకం. కొత్త ప్రభుత్వం చేపడుతున్న ఈ నియామకాల ద్వారా మాత్రమే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ యూనివర్సిటీల సమస్యలు పరిష్కారం చేసి వర్శిటీలను అభివృద్ధి చేసినప్పుడే అసలైన మార్పు.

పారదర్శకంగా వీసీల నియామకాలు జరగాలి

రాష్ట్ర విశ్వవిద్యాలయాలు నిధులు, నియామకాలు లేక కొన్నేండ్లుగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. 2014లో రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పటి వీసీల కాలపరిమితి తీరిన తర్వాత రెండేళ్లు ఐఏఎస్ ఆఫీసర్లు వీసీలుగా పెట్టినప్పుడు విశ్వవిద్యాలయాలు తమ ప్రభను కోల్పోయి పరిపాలన నత్తనడకన సాగింది. మళ్ళీ 2016లో తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో వీసీల నియామకాలు జరిగిన తర్వాత 2019లో మళ్లీ ఇన్‌చార్జీ పాలన తర్వాత పూర్తిస్థాయిలో 2021లో వీసీల నియామకాలను చేపట్టింది లేదు.ఈ కాలమంతా ప్రభుత్వం యూనివర్సిటీలను ఎన్నడు పేదలకు విద్యనందించే కేంద్రాలుగా చూడలేదు. కనీసం ఈ రాష్ట్ర ఉద్యమం కోసం అగ్రభాగాన నిలిచిన కేంద్రాలుగా కూడా పట్టించుకోలేదు. కేవలం వాటిని రాజకీయ నాయకుల పునరావాస కేంద్రాలుగా మార్చారు. అందుకే గత పదిహేనేండ్లుగా అధ్యాపక నియామకాలు చేపట్టకపోవడం, రిసెర్చ్ గ్రాంట్స్ విడుదల చేయకపోవడం, ఫలితంగా పరిశోధనలు పక్కదారి పట్టాయి.

ఈ ప్రభుత్వంలో వీసీల నియామకాలపై జరిగిన చర్చలు, కోర్టు కేసులుగా కాకుండా రాజకీయ జోక్యం తావులేకుండా నియామకాల ప్రక్రియ చేపట్టాలి. గతంలో యూనివర్సిటీల వీసీల నియామకానికి అర్హతలు కొంతమందికి లేవని హైకోర్టులో కేసులు నమోదయ్యాయి. తమ వారినే, తమకు నచ్చిన విధంగా వ్యవహరించే వారికే వీసీల పోస్టులిచ్చారని, గతంలో యూజీసీ నార్మ్స్ ప్రకారం వారి అనుభవం, సర్వీస్ లెక్కలోకి తీసుకుని నియమించాలని ఉన్నా అలా జరగలేదని, మితిమీరిన రాజకీయ జోక్యం కూడా కారణం అనే చర్చ జరుగుతోంది. ఇప్పటికే సెర్చ్ కమిటీల ఏర్పాటు, పాలక మండలి సభ్యుల సమావేశాలు జరిగిపోయాయి. ఇక్కడ సమావేశాలు జరిగిన నామిని ప్రతిపాదనలపై కొన్ని అభ్యంతరాలు వచ్చాయి. సెర్చ్ కమిటీలో నామినీల ప్రతిపాదనలు కోసం ఉన్నత విద్యాశాఖ అన్ని యూనివర్సిటీల పాలకమండళ్లతో సమావేశాలు నిర్వహించింది. వర్సిటీల రేసులో మళ్లీ పాత యూనివర్సిటీల వీసీలు కూడా ఉన్నారు. దీనిపై కూడా అభ్యంతరాలున్నాయి. రాజకీయ జోక్యం కారణంగా యూజీసీ నిబంధనలు భిన్నంగా కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ కావాలని గత ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు పాస్ చేసింది. ఇదంతా రాజకీయ నాయకుల అనుచరగణం కోసమే. ఇప్పటికే రాజకీయ జోక్యం కారణంగా కుల, మత ప్రభావంతో విశ్వవిద్యాలయాలు కుంటుపడ్డాయి. అభివృద్ధి లేక నాణ్యత లేక ప్రమాణాలు దిగజారిపోయి, యూనివర్సిటీలు ర్యాంకింగులూ పడిపోతున్నాయి. అందుకే వైస్-ఛాన్సలర్స్ నియమకాలు పారదర్శకంగా జరగాలి.

నిధుల కేటాయింపులు - ఖాళీల భర్తీ అవసరం

రాష్ట్రం ఏర్పడిన నుండి ఇప్పటివరకు యూనివర్సిటీల నిధులు క్రమంగా తగ్గాయి. అభివృద్ధి కోసం కేటాయించిన నిధులు శూన్యం. కొత్తగా మహిళా, ఫారెస్ట్ యూనివర్సిటీలను గత ప్రభుత్వం తీసుకొచ్చిన బోర్డు తప్ప కనీసం సౌకర్యాలు, ఫ్యాకల్టీ నియమాలను చేపట్టలేదు. నిధులు లేక బాసర ట్రిపుల్ ఐ.టి. విద్యార్థులు చేసిన ఆందోళనలు కూడా చూశాము. విద్యార్థులకు మెస్, ల్యాబ్స్, లైబ్రరీ సౌకర్యాలు లేవు. కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో తరగతి గదులు లేక రేకులషెడ్డు కింద ఫార్మసీ, పాత హాస్టల్ భవనాలు నడుస్తున్నాయి. పాలమూరు, మహాత్మా గాంధీ యూనివర్సిటీల్లో గదులు, తలుపులు విరిగిపోయాయి, తాగునీటి సమస్యలున్నాయి. జెఎన్టీయూ ఫైన్‌ఆర్ట్స్, మహిళా యూనివర్సిటీలు విద్యార్థులకు ప్రధానంగా విద్యార్థినులకు హాస్టల్స్ లేక ఆందోళన బాట పట్టారు. ఇవన్నీ నిధులివ్వక, అభివృద్ధి లేక తీవ్ర ఆటంకాలు ఎదుర్కొంటున్నాయి. ఉస్మానియా యూనివర్సిటీలో కూడా అనేక సమస్యలున్నాయి. ఇంకా నిజాం నిర్మించిన రేకుల షెడ్ల హాస్టల్స్‌లోనే వసతి గృహాలు కొనసాగడం బాధాకరం. పాడుబడిన హాస్టల్స్ పెచ్చులూడి గాయాలపాలైన ఘటనలనేకం. ఎక్కడా సౌకర్యాల కల్పనకు ప్రభుత్వాలు పూనుకున్నది లేదు. నిధులివ్వకుండా నిర్లక్ష్యం చేస్తూ యూనివర్సిటీల ప్రాధాన్యత తగ్గించే కుట్రలు చేస్తున్నారు. సరైన భోజన సదుపాయాలు లేవు. వైద్య, వసతి సదుపాయాలు అంతకన్నా కనపడవు. అనేక సార్లు నాణ్యమైన భోజనం కోసం ఉస్మానియా విద్యార్థినుల రోడ్డెక్కాల్సిన దుస్థితి. ఇంకో పక్క సౌకర్యాలతో పాటు ఖాళీలు భారీగా ఉన్నాయి. 2013 నుండి ఇప్పటివరకు రాష్ట్ర యూనివర్సిటీలలో నియామకాలు లేవు. గత ప్రభుత్వం తమకు తెలియకుండా నియామకాలు చేపట్టవద్దని జీవో తెచ్చింది. రాష్ట్ర యూనివర్సిటీలలో కేవలం 24 శాతం మంది మాత్రమే రెగ్యులర్ పోస్టులున్నాయి. 76 శాతం పోస్టులు ఖాళీలున్నాయి. వర్సిటీలలో వేధిస్తున్న ప్రధాన సమస్య బోధన, బోధనేతర సిబ్బంది నియామకాలు చేపట్టకపోవడం. సెంట్రల్ యూనివర్సిటీల తరహా రిటైర్మెంట్ అవుతున్న వారి స్థానంలో వెంటనే నియమించేలా నియామకాలు లేవు. 2020లోనే ప్రభుత్వమే ప్రకటించిన విధంగా రాష్ట్రంలో 8వేల బోధన, బోధనేతర పోస్టులు ఖాళీలున్నా, వాటిని భర్తీ చేయడం లేదు.

రాష్ట్రంలో రెగ్యులర్ పోస్టులు భర్తీ లేకపోవడంతో కాంట్రాక్టు, పార్ట్ టైం పద్ధతిలో అధ్యాపకులను భర్తీ చేశారు. 1365 మంది కాంట్రాక్టు, 700 మంది పార్టు టైమ్ అధ్యాపకులు వర్సిటీలో పనిచేస్తున్న వారికి కూడా జీతాలిచ్చే పరిస్థితి లేదు. రెగ్యులర్ అధ్యాపకులు లేరని కోర్సులు మూసివేస్తున్న దుస్థితి కనపడుతుంది. రాష్ట్రంలో 2828 పోస్టులు మంజూరు కాగా 1869 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిలో 238 ప్రొఫెసర్, 781 -అసోసియేట్ ప్రొఫెసర్, 850 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అధ్యాపకులు లేకపోవడంతో పరిశోధనలు కాదు, కనీసం చదువుకునే అవకాశం లేకుండా పోతోంది. దేశంలో మొట్టమొదటి భాషా యూనివర్సిటీ తెలుగు యూనివర్సిటీలో కేవలం మూడు మాత్రమే రెగ్యులర్ పోస్టులు. తెలుగు యూనివర్సిటీలో తెలుగు ప్రొఫెసర్ పోస్టు ఖాళీగా ఉంది. తెలంగాణ యూనివర్సిటీలో 152 రెగ్యులర్ పోస్టులకు 69 మాత్రమే ఉన్నాయి. ప్రతి యేటా గ్రూపులు, డీఎస్సీలు, నోటిఫికేషన్స్ ద్వారా వేలాది పోస్టులు భర్తీ చేస్తున్నా, యూనివర్సిటీలలో మాత్రం ఇప్పటికీ ఖాళీల భర్తీకి చర్యలు తీసుకోలేదు. ప్రొఫెసర్స్ ఎక్కువ మంది ఉంటే మన రాష్ట్ర యూనివర్సిటీలకు ఎక్కువ ప్రాజెక్టులొచ్చే అవకాశం ఉంది, కానీ ఆ దిశగా ప్రభుత్వాల ఆలోచనలు లేవు.

ప్రత్యామ్నాయ విధానాలు ఆలోచించాలి

రాష్ట్రంలో ఉన్నత విద్య ప్రధానంగా యూనివర్సిటీ విద్య అభివృద్ధి కోసం ఈ ప్రభుత్వమైనా కొన్ని ప్రత్యామ్నాయ పద్ధతులు ఆలోచించాలి. గత ప్రభుత్వం కనీసం ఒక్కసారి కూడా యూనివర్సిటీ విద్య, సౌకర్యాలపై సమీక్ష చేయలేదు. ఈ ప్రభుత్వం రెగ్యులర్‌గా సమీక్ష చేసి సమస్యలు పరిష్కరించాలి. అసలు తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాలు ఏం కోరుకుంటున్నాయి? వాటిలో ఎలాంటి సమస్యలున్నాయి? అనేది నూతన ప్రభుత్వం ఆలోచించాలి. ధ్వంసమైన విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి, నిర్ణయాలూ చేయాలి. పేద వర్గాల విద్యార్థులను పరిశోధనలు చేయడానికి నేషనల్ ఫెలోషిప్స్ రాని విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వమే నెలకు రూ.25 వేల ఫెలోషిప్స్‌నివ్వాలి, పీజీ నుంచి ప్రోత్సాహమందించేలా విద్యార్థులకు నెలకు రూ.5 వేలు ఫెలోషిప్స్ అందివ్వాలి. ప్రభుత్వ విశ్వవిద్యాలయాల విద్యార్థుల స్కిల్స్ పెంచడానికి చర్యలు తీసుకోవాలి. ప్రత్యేక శిక్షణను అందించాలి. కొత్త ప్రభుత్వం ప్రతి యూనివర్సిటీని అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలి. రీసెర్చ్ గ్రాంట్స్ ఒక్క ఉస్మానియాకే రూ.200 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి, వాటిని విడుదల చేయాలి. నూతన హాస్టల్స్ నిర్మాణం, మోడ్రన్ లైబ్రరీ, సైన్స్ ల్యాబ్స్, రిసెర్చ్ సెంటర్స్ ఏర్పాటు చేయాలి. విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవడానికి, ప్రజాస్వామ్య రక్షణకు విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలి. ప్రతి ఏడాది అన్ని యూనివర్సిటీలకు రిసెర్చ్ గ్రాంట్స్ ఇవ్వాలి. విద్యార్థినులపై వేధింపులు నిరోధించడానికి సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ అమలు చేస్తూ ఐసీసీ జీఎస్ క్యాస్ కమిటీలను వేయాలి. రానున్న వీసీల నియామకాలొక్కటే కాకుండా ఈ చర్యలు తీసుకుని ప్రభుత్వం యూనివర్సిటీలను, వాటి అనుబంధ క్యాంపస్‌లను అభివృద్ధి చేయాలి. అప్పుడే ఉన్నత విద్య మెరుగుపడుతుంది.



రీసెర్చ్ గ్రాంట్స్ ఒక్క ఉస్మానియాకే రూ.200 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి, వాటిని విడుదల చేయాలి. నూతన హాస్టల్స్ నిర్మాణం, మోడ్రన్ లైబ్రరీ, సైన్స్ ల్యాబ్స్, రీసెర్చ్ సెంటర్స్ ఏర్పాటు చేయాలి. విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవడానికి, ప్రజాస్వామ్య రక్షణకు విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలి. ప్రతి ఏడాది అన్ని యూనివర్సిటీలకు రీసెర్చ్ గ్రాంట్స్ ఇవ్వాలి, విద్యార్థినులపై వేధింపులు నిరోధించడానికి సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ అమలు చేస్తూ ఐసీసీ జీఎస్ క్యాస్ కమిటీలను వేయాలి. రానున్న వీసీల నియామకాలొక్కటే కాకుండా ఈ చర్యలు తీసుకుని ప్రభుత్వం యూనివర్సిటీలను, వాటి అనుబంధ క్యాంపస్‌లను అభివృద్ధి చేయాలి.

ఉన్నత విద్యలో మహిళా ప్రాతినిధ్యం తక్కువే

- అఖిల భారత సర్వేలో వెల్లడి



న్యూఢిల్లీ : ఉన్నత విద్యా సంస్థల్లో మహిళల ప్రవేశాన్ని పెంచేందుకు, లింగ సమానత్వాన్ని సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇవ్వడం లేదు. ఉన్నత విద్యా సంస్థల్లో మహిళల ప్రాతినిధ్యం ఇప్పటికీ తక్కువగానే ఉంటోంది. ఉన్నత విద్యపై కేంద్ర విద్యా శాఖ నిర్వహించిన అఖిల భారత సర్వేలో ఈ విషయం బయటపడింది.

లింగ సమానత్వాన్ని పెంపొందించడంలో ఉన్నత విద్యా సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. అయితే శాఖాధిపతులు, డీన్ లేదా వైస్ ఛాన్సలర్ వంటి నాయకత్వ పదవుల్లో మహిళలకు పురుషులతో సమాన ప్రాతినిధ్యం కల్పిస్తే ఈ పాత్రకు మరింత ప్రాధాన్యత ఏర్పడుతుంది. నాణ్యమైన ఉన్నత విద్యను, పరిశోధనను పెంచే దిశగా మహిళలు లింగ పరంగా సమతూకమైన వైఖరిని ప్రదర్శిస్తారు. అయితే విద్యా వ్యాప్తి జరుగుతున్నప్పటికీ ఉన్నత విద్యా సంస్థల్లో నాయకత్వ స్థానాలను ఎంపిక చేసుకోవడంలో మహిళలు ముందుకు రావడం లేదు. వివిధ ఆర్థిక, సామాజిక అంశాలే దీనికి కారణమని సర్వే తెలిపింది.

'ఉన్నత విద్యలో మహిళలు' అనే అంశంపై 2021లో యునెస్కో ఓ నివేదికను విడుదల చేసింది. విద్యావేత్తలు, పరిశోధకుల్లో మహిళలు ఉన్నత స్థానాలు పొందడం లేదని ఈ నివేదిక తెలిపింది. దిగువ స్థాయిలో ఉపాధ్యాయ సిబ్బందిలో మహిళల ప్రాతినిధ్యం బాగా ఎక్కువగానే ఉన్నప్పటికీ ఉన్నత స్థాయిలో మాత్రం తక్కువగా ఉన్నదని ఆ నివేదిక వివరించింది.

2019-20లో ప్రాథమిక స్థాయిలో పాఠశాల ఉపాధ్యాయులుగా పనిచేసిన మహిళల సంఖ్య పురుషుల సంఖ్యను అధిగమించిందని విద్యా మంత్రిత్వ శాఖ ప్రచురించిన నివేదిక పేర్కొంది. అయితే అప్పర్ ప్రైమరీ, ఆపై స్థాయిలో ఉండే పోస్టుల్లో మాత్రం పురుష ఉపాధ్యాయుల సంఖ్యే అధికంగా ఉంది. ఉన్నత విద్యలో ప్రవేశాన్ని స్థూల నమోదు నిష్పత్తి (జీఈఆర్) ఆధారంగా లెక్కిస్తారు. 18-23 సంవత్సరాల వయసున్న వారిలో ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశం పొందిన వారి నిష్పత్తిగా జీఈఆర్‌ను పరిగణనలోకి తీసుకుంటారు. ఓ నివేదిక ప్రకారం అఖిల భారత స్థాయిలో పురుష జనాభా స్థూల నమోదు నిష్పత్తి (జీఈఆర్) 2012-13లో 22.7% నుండి 28.3%కి పెరగ్గా అదే కాలంలో మహిళల జీఈఆర్ 20.1% నుండి 28.5%కి పెరిగింది. 2019-20లో తొలిసారిగా మహిళా విద్యార్థుల సంఖ్య పురుష విద్యార్థుల కంటే పెరిగింది.

2021-22లో ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డిమానిస్ట్రేటర్లు, తాత్కాలిక ఉపాధ్యాయులు, విజిటింగ్ టీచర్ల సంఖ్య 16 లక్షలు ఉండగా వారిలో 43% మంది మహిళలే. యూనివర్సిటీ స్థాయిలో 2.50 లక్షల మంది ఉపాధ్యాయులు ఉండగా వారిలో 38.4% మంది మాత్రమే మహిళలు. కళాశాల స్థాయిలో 11.8 లక్షల ఉపాధ్యాయులు ఉండగా వారిలో 44.4% మంది మహిళలు ఉన్నారు.

బీహార్, జార్ఖండ్‌లో మహిళా ఉపాధ్యాయుల సంఖ్య బాగా తక్కువగా ఉంది. కేరళ, పంజాబ్, హర్యానా, చండీఘర్, మేఘాలయ, నాగాలాండ్, ఢిల్లీ, గోవాలో మాత్రం పురుష ఉపాధ్యాయుల కంటే మహిళా ఉపాధ్యాయులే ఎక్కువ. ఉన్నత విద్యలో మహిళా అసిస్టెంట్ ప్రొఫెసర్ల ప్రాతినిధ్యం బాగా తక్కువగా ఉంది. ఆపై స్థాయి ఉద్యోగాలలో అయితే వారి ప్రాతినిధ్యం మరింత తగ్గింది. జాతీయ స్థాయిలో 2021-22లో అసిస్టెంట్ ప్రొఫెసర్లలో 44.41% మంది మహిళలు ఉండగా అసోసియేట్ ప్రొఫెసర్లుగా 37.85%, ప్రొఫెసర్లుగా 29.52% మంది మహిళలు మాత్రమే పనిచేస్తున్నారు. 2011-12 నుండి 2021-22 వరకూ దేశంలో అన్ని స్థాయిలో మహిళా విద్యావేత్తల సంఖ్య కేవలం 4% మాత్రమే పెరిగింది.



మహిళా రక్షణకు ఆప్ చర్యలు

- మహిళా దినోత్సవ వేడుకల్లో నాయకులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆమ్ ఆద్మీ పార్టీ పాలిత రాష్ట్రాల్లో మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యమిస్తున్నదని ఆ పార్టీ మహిళా నాయకులు తెలిపారు. శుక్రవారం ఆప్ రాష్ట్ర కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, బస్సుల్లో మార్షల్స్ ఏర్పాటు, మహిళలకు రక్షణకు లక్షలాది సీసీ కెమెరాల ఏర్పాటు వంటి చర్యలను తీసుకుందని గుర్తుచేశారు. రాష్ట్రంలోనూ అలాంటి చర్యలు చేపట్టాలని వారు సూచించారు. ఈ వేడుకల్లో ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్, ఆప్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు హేమ జిల్లోజు, ప్రధాన కార్యదర్శి యమున గౌడ్, డాక్టర్ల విభాగం నాయకురాలు డాక్టర్ లాక్షానాయుడు తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా వైద్య పరికరాలు, ఔషధాల అమ్మకాలు

- స్వాధీనం చేసుకున్న డీసీఏ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

లైసెన్స్ లేకుండా ఆరోగ్య సంబంధమైన పరికరాలు, ఔషధాలు అమ్మకం జరపవద్దని డీసీఏ పదే పదే హెచ్చరిస్తున్నా...ఇంకా చట్టవిరుద్ధంగా వ్యాపారం చేస్తున్న వారు పట్టుబడుతూనే ఉన్నారు. తాజాగా సికింద్రాబాద్ తార్నాకలో నెబ్యులైజర్, స్టీం స్టెరిలైజర్స్ పేర్లతో రూ.6.5 లక్షల అనుమతి లేకుండా నిల్వ ఉన్న వైద్య పరికరాలను డ్రగ్ కంట్రోల్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎంఎస్ మెడికల్ సిస్టమ్స్ పేరుతో వీటిని నిల్వ ఉంచినట్టు గుర్తించారు. అదే విధంగా సూర్యాపేట జిల్లా మఠంపల్లి గ్రామంలో చట్టవిరుద్ధంగా రూ.20,414 విలువైన 10 రకాల ఔషధాలను స్వాధీనం చేసుకున్నారు. రమావత్ రవీంద్ర నాయక్ వీటిని సేకరించి నిల్వ ఉంచుతున్నట్టు గుర్తించారు.

రోడ్డు ప్రమాదంలో తండ్రీకొడుకు మృతి

- ఆస్పత్రికి వెళ్తుండగా ఘటన


(ఫైల్)

నవతెలంగాణ-ఆర్మూర్/మోర్తాడ్

డయాలసిస్ చేయించుకునేందుకు ఆస్పత్రికి వెళ్తుండగా.. రోడ్డు ప్రమాదం జరిగి తండ్రీకొడుకు మృతిచెందారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలంలోని అంక్సాపూర్ 44వ జాతీయ రహదారిపై శుక్రవారం జరిగింది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. మోర్తాడ్ మండలంలోని దొనకల్ గ్రామానికి చెందిన మాడవీడి రవీందర్(55) కొన్ని సంవత్సరాల కిందట గల్ఫ్ నుంచి తిరిగి వచ్చారు. అనారోగ్యానికి గురవ్వడంతో డయాలసిస్ చేయించుకునేందుకు కొడుకు శివరాజ్(24)ను వెంట తీసుకొని బైక్‌పై ఆర్మూర్ వైపు వస్తున్నారు. ఈ క్రమంలో అంక్సాపూర్ వద్ద జాతీయ రహదారిపై లారీని బైక్ ఢీకొంది. ఘటనా స్థలంలోనే తండ్రీకొడుకు మృతిచెందారు. రూరల్ సీఐ, వేల్పూర్ ఎస్ఐ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అజాగ్రత్తగా జాతీయ రహదారిపై లారీని పార్కింగ్ చేసిన డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు. ఇంటి పెదదిక్కుతోపాటు చేతికొచ్చిన కొడుకు మృతిచెందడంతో కుటుంబీకులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

కల్వకుంట్ల కవితది శివరాత్రి నిరాహార దీక్ష

- టీపీసీసీ అధికార ప్రతినిధి కల్వ సుజాత ఎద్దేవా

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

లిక్కర్ కేసు నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మహిళల అంశాన్ని ఎత్తుకున్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి కల్వ సుజాత విమర్శించారు. మహిళల పేరుతో కల్వకుంట్ల కవిత శివరాత్రి నిరాహార దీక్ష చేస్తున్నారని ఎద్దేవా చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆమె విలేకర్లతో మాట్లాడారు. కాంగ్రెస్ మహిళా పక్షపాతి ప్రభుత్వమన్నారు. కవిత స్వలాభం కోసమే డ్రామాలాడుతున్నారని విమర్శించారు. బీజేపీ నేత డీకే అరుణ రాజకీయ భవిష్యత్ కోసం పని చేస్తున్నారు తప్ప పాలమూరు కోసం కాదన్నారు. పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టుకు జాతీయ హోదాను ఎందుకు తీసుకరాలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు బీఆర్ఎస్‌కు ఏటీఎం అన్న బీజేపీ ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.

కబ్జా భూములను తిరిగిస్తే పార్టీలోకి ఆహ్వానం

- 100 ఎకరాలు కబ్జా చేసిన మాజీ మంత్రి మల్లారెడ్డి
- హైకోర్టు ఆదేశాల మేరకే అక్రమ కట్టడాల కూల్చివేత : మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



నవతెలంగాణ-సిటీబ్యూరో

మాజీ మంత్రి మల్లారెడ్డి 100 ఎకరాలు స్వాహా చేశారని, ఆ భూములన్నీ ప్రభుత్వానికి అప్పగిస్తే తామే దండ వేసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తామని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. కాంగ్రెస్ బహిరంగ సభ నేపథ్యంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ నేతలు శుక్రవారం కండ్లకోయలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ.. మల్లారెడ్డి భూకుంభకోణాలన్నింటికీ తన దగ్గర సాక్ష్యాధారాలు ఉన్నాయని తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి, దుండిగల్, కుత్బుల్లాపూర్ మండలాల్లో 1200 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందన్నారు. ఈ నియోజకవర్గంలో మల్లారెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో దాదాపు రూ.25వేల కోట్లు స్వాహా చేసినట్టు ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లక్షలాది ఎకరాలను కబ్జా చేసిందని ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలో 300 ఎకరాలకు పై చిలుకు స్టేట్ ఫైనాన్స్ కమిషన్‌కు చెందిన భూములు కబ్జాకు గురయ్యాయని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో 55వేల ఎకరాల వక్ఫ్‌బోర్డు ల్యాండ్స్ స్వాహా అయ్యాయని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ భూముల్లో పనులను నిలిపేశామని తెలిపారు. అసైన్డ్ భూములకు బినామీల పేర్ల మీద పాస్ బుక్కులు ఇప్పించారన్నారు.

దుండిగల్ సమీపంలోని దామర చెరువులో దాదాపు 8 ఎకరాల బఫర్ జోన్ భూమి కబ్జా చేసి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి కాలేజీ నిర్మించారని తెలిపారు. ఈ విషయమై 2011లో బీజేపీ, సీపీఐ, బీఆర్ఎస్ నాయకులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్టు గుర్తు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో ఇప్పటి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కూడా ఉన్నారని తెలిపారు. హైకోర్టు డైరెక్షన్స్ ప్రకారం సర్వే చేసి కలెక్టర్ ఆదేశాలతోనే ఈ అక్రమ నిర్మాణాలను కూల్చేశారని, దీనికి సీఎం రేవంత్‌రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధమూ లేదని చెప్పారు. దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కేసీఆర్ బంధువని, స్థానిక తహసీల్దార్‌కు మాజీ మంత్రి మల్లారెడ్డి సపోర్టు ఉండటంతో ఇద్దరూ తొత్తులుగా మారి ఈ భూకబ్జాలకు సహకరించారని ఆరోపించారు. దొంగచాటున కలిసే నాయకులు ఎన్ని ప్రయత్నాలు చేసినా పార్టీలో చేర్చుకోబోమన్నారు. మాజీ సీఎం కేసీఆర్ అండదండలతో మల్లారెడ్డి ప్రయివేటు యూనివర్సిటీ తీసుకొచ్చి రిజర్వేషన్లను రద్దు చేసి బీసీ, ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం చేశారన్నారు. తిరుమలగిరిలోని పురాతన ఆలయ భూములను మల్లారెడ్డి శిష్యుడు స్వాహా చేసే ప్రయత్నం చేశారని తెలిపారు.మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. బహిరంగ సభలో తమ 90 రోజుల పరిపాలన గురించి వివరిస్తామన్నారు. సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు హరివర్ధన్‌రెడ్డి, మేడ్చల్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యేలు తోటకూర వజ్రేష్‌యాదవ్, బండి రమేష్, కొలను హనుమంత్‌రెడ్డి, టీపీసీసీ నాయకులు నర్సారెడ్డి తదితరులు ఉన్నారు.

ఆర్థిక చేయూత కోసం సహాయం

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు

- సోదరీమణులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
- కుట్టు మిషన్లు పంపిణీ



నవ తెలంగాణ-సిద్దిపేట

ఆర్థికంగా చేయూతనందించాలన్న ఉద్దేశంతో ఉడుతా భక్తి సహాయంగా మహిళలకు కుట్టు మిషన్లు అందజేస్తున్నానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. బాబూ జగజ్జీవన్ భవన్‌లో సిద్దిపేట అర్బన్, నంగునూర్, నారాయణరావుపేట మండలాల్లోని వివిధ గ్రామాల్లో కుట్టు శిక్షణ పొందిన మహిళలకు శుక్రవారం ఉచితంగా కుట్టు మిషన్లను ఎమ్మెల్యే హరీశ్‌రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. సిద్దిపేట ప్రజల ప్రేమ తనకు బలం, శక్తి అని, సిద్దిపేటను అన్ని రంగాల్లోనూ ఆదర్శంగా నిలిపామన్నారు. మహిళలు తమ స్వంత కాళ్ళపై నిలబడాలన్న తపనతో నంగునూర్, సిద్దిపేట రూరల్, అర్బన్, చిన్నకోడూరు, నారాయణరావు పేట మండలాల్లోని వివిధ గ్రామాల్లో 6 నెలల నుంచి రెండు బ్యాచ్‌లుగా సుమారు 2200 మందికి ఉచితంగా కుట్టు శిక్షణ ఇచ్చామని తెలిపారు. శిక్షణ పొందిన అందరికీ ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేసినట్టు చెప్పారు. మహిళల కోసం కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్, ఆరోగ్య మహిళ, ఆరోగ్యలక్ష్మి పథకాల ద్వారా వారికి అండగా నిలిచామన్నారు. గర్భిణులకు, బాలింతలకు, శిశువులకు ప్రతి రోజు పాలు, గుడ్లతో కూడిన పోషకాహారాన్ని గతంలో తమ ప్రభుత్వం అందించినట్టు తెలిపారు. గర్భిణులు ఆస్పత్రులకు వచ్చిపోవడానికి అమ్మఒడి వాహనాల ద్వారా ఉచిత రవాణా సదుపాయాన్ని కల్పించామని, కేసీఆర్ కిట్స్‌తో ఆర్థికంగా సాయం అందించామని తెలిపారు. భరోసా సెంటర్ ఏర్పాటు, స్నేహిత, సఖి సెంటర్, బుతు ప్రేమ, రూ.5 కోట్లతో మహిళా భవనం, మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాలలు ఇలా ఎన్నో ఏర్పాటు చేసుకున్నామన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని, అనాలోచితంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. గత ఎండాకాలం కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయించి చెరువుల్ని, కుంటల్ని, చెక్ డ్యామ్‌లను నింపామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయమే ప్రధానంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారం చేస్తూ నీళ్లు విడవడం లేదన్నారు. నీళ్లు అందక రైతులు కష్టాలు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ తాను అండగా ఉంటానని ప్రజలకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

కరీంనగర్ వేదికగా టీఎమ్ఎస్ఆర్‌యూ రాష్ట్ర మహాసభ

- నేటి నుంచి పద్మశాలీ భవన్‌లో ప్రతినిధుల సభ
- వైద్యరంగంపై జీఎస్టీ ఎత్తేయాలనే ప్రధాన డిమాండ్‌పై చర్చ : టీఎమ్ఎస్ఆర్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.రాజుభట్



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటీవ్స్ యూనియన్ రాష్ట్ర ఐదో మహాసభ కరీంనగర్ జిల్లా కేంద్రం వేదికగా శనివారం నుంచి రెండ్రోజులపాటు జరగనుంది. పద్మశాలీ భవన్‌లో ఉదయం యూనియన్ జెండా ఆవిష్కరణతో మొదలై రెండ్రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో ఆ యూనియర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.రాజుభట్ శుక్రవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ మహాసభ ఆహ్వానసంఘం అధ్యక్షులుగా డాక్టర్ ఎడవెల్లి విజయేందర్‌రెడ్డి, ముఖ్యఅతిథిగా ఆల్‌ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏఐఐఈఏ) పూర్వ ప్రధాన కార్యదర్శి కె.వేణుగోపాల్, ఫెడరేషన్ ఆఫ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటీవ్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎమ్ఆర్ఏఐ) అధ్యక్షులు రమేష్ సుందర్ సహా సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పాల్గొనన్నట్టు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 15శాఖల నుంచి సుమారు 300 మంది ప్రతినిధులు ఈ మహాసభకు హాజరువుతున్నట్టు చెప్పారు. శనివారం ఉదయం 10గంటలకు యూనియన్ జెండా ఆవిష్కరణతో మొదలై ప్రతినిధుల సభ, అనంతరం సాయంత్రం జిల్లా కేంద్రంలోని డాక్టర్ స్ట్రీట్ గుండా భారీ ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఈనెల 10న రాష్ట్ర కమిటీ ఎన్నిక నిర్వహిస్తామని, ఇందులో 9మంది ఆఫీసు బేరర్లు, 12 మంది రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్నికవుతారని చెప్పారు. ఈ మహాసభలో ప్రధానంగా వైద్యరంగంపై 18శాతం జీఎస్టీతో ప్రజలపై పడుతున్న భారంపై చర్చిస్తామని,

ఈ రంగంపై జీఎస్టీని ఎత్తివేయాలనే డిమాండ్‌ను తీర్మానించనున్నామని వివరించారు. మరోవైపు లేబర్ చట్టాలను కుదించి నాలుగు కోడ్‌లుగా తీసుకొచ్చిన కేంద్రం తమ రంగంలోని సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ 1976ని ఎత్తేసిందని, దీంతో ఫార్మాకంపెనీలు తమ హక్కులను కాలరాశాయని ఆందోళన వ్యక్తం చేశారు. కొట్లాడి సాధించుకున్న తమ హక్కు సేల్స్ ప్రమోషన్ యాక్ట్ 1976 పరిరక్షణ, మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటీవ్స్‌కి చట్టబద్ధమైన పని విధానాలు రూపొందించాలనే అంశాలపై చర్చిస్తామని తెలిపారు. సమావేశంలో ఎఫ్ఎమ్ఆర్ఏఐ జాతీయ సహాయ ప్రధాన కార్యదర్శి సునిల్‌కుమార్, రాష్ట్ర అధ్యక్షులు సీహెచ్.భానుకిరణ్, ఉపాధ్యక్షులు జి.విద్యాసాగర్, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జెఎల్ నరసింహారెడ్డి, మిరుపాల అంజయ్య పాల్గొన్నారు.

మణిపూర్‌లో ఆర్మీ అధికారి కిడ్నాప్

ఇంఫాల్ : మణిపూర్‌లో ఆర్మీ అధికారి కిడ్నాప్ అయ్యారు. ఆయన స్వగృహం నుంచే దుండగులు అతన్ని కిడ్నాప్ చేశారని ఆర్మీ వర్గాలు పేర్కొన్నాయి. మణిపూర్‌లోనే ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయి. గత ఏడాది మేలో సరిహద్దు రాష్ట్రంలో జాతిహింస ప్రారంభమైనప్పటి నుంచి అధికారులు కిడ్నాప్‌కి గురవుతున్నారు. కిడ్నాప్‌కి గురైన ఆర్మీ ఆఫీసర్ పేరు కొన్సామ్ ఖేదా సింగ్. ఇతను తౌబల్ జిల్లాకు చెందిన జూనియర్ కమీషన్డ్ ఆఫీసర్ (జెసిఓ). ఖేదా సింగ్ తన ఇంట్లోనే ఉన్నప్పుడు ఈరోజు ఉదయం 9 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి.. అతన్ని వాహనంలో తీసుకెళ్లారని ఆర్మీ వర్గాలు తెలిపాయి. తమకు సమాచారం అందిన వెంటనే సెక్యూరిటీ ఏజెన్సీల సమన్వయంతో సెర్చ్ ఆపరేషన్ చేశాము. 102 నేషనల్ హైవేపై ఉన్న అన్ని వాహనాల్ని తనిఖీ చేస్తున్నాము. అయినప్పటికీ ఖేదాసింగ్ కనిపించలేదు. అసలు అతన్ని ఎందుకు కిడ్నాప్ చేశారో మాకు తెలియదు. దానిపై పరిశీలిస్తున్నాము అని భద్రతా వర్గాలు పేర్కొన్నాయి. గతేడాది మే 2023 నుండి ఇది నాల్గో సంఘటన. సెలవుల్లో ఉన్న సైనికులు, విధుల్లో ఉన్నవారు లేదా వారి బంధువల్ని లక్ష్యంగా చేసుకుంటున్నారని భద్రతా వర్గాలు తెలిపాయి. సెప్టెంబర్ 2023లో అస్సాం రెజిమెంట్ మాజీ సైనికుడు సెర్టో తంగ్‌తంగ్‌కోమ్‌ని గుర్తు తెలియని సాయుధ బృందం కిడ్నాప్ చేసింది. అతను కూడా సెలవుల్లో ఉండి తన ఇంట్లో ఉన్నప్పుడే కిడ్నాప్‌కి గురయ్యాడు. ఆ తర్వాత రెండు నెలల తర్వాత చురాచంద్‌పూర్ నుండి లీమాఖోంగ్‌కు ఎస్‌యూవీలో ప్రయాణిస్తుండగా.. గుర్తుతెలియని సాయుధ బృందం నలుగురు వ్యక్తుల్ని కిడ్నాప్ చేసి చంపింది. ఆ నలుగురు జమ్మూకాశ్మీర్‌లో పనిచేస్తున్న భారత ఆర్మీ సైనికుని కుటుంబ సభ్యులే. ఇక ఈ ఏడాది ఫిబ్రవరి 27వ తేదీన మణిపూర్ డిఎస్‌పిని కొద్దిసేపు కిడ్నాప్ చేశారు. అయితే కిడ్నాప్ చేసిన వ్యక్తుల్ని అరాంబై టెంగోల్‌లో పోలీసులు గుర్తించారు.

కారుకు అభ్యర్థులు కరువు..

- ఎంపీలుగా పోటీ చేసేందుకు నేతల విముఖత
- గడ్డం రంజిత్‌రెడ్డి, గుత్తా అమిత్, చామకూర భద్రారెడ్డి సహా పలువురిది ఇదే పరిస్థితి
- బలవంతంగా బరిలోకి దింపారంటున్న నామా
- లోక్‌సభ ఎన్నికల వేళ గులాబీ పార్టీలో గుబులు
- ఎటూ తేల్చుకోలేని అధిష్టానం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మొన్నటి అసెంబ్లీ ఎన్నికలకు ముందు జోరు మీదున్న కారు పార్టీలో.. ప్రస్తుత లోక్‌సభ ఎలక్షన్ల వేళ తీవ్ర గందరగోళం నెలకొన్నది. సిట్టింగ్ ఎంపీల్లో ఓడిపోతామనే భయం, కిందిస్థాయిలో కాంగ్రెస్ జోష్ కనబడుతుండటంతో ఆశావహుల్లో నైరాశ్యం నెలకొన్నది. వెరసి ఎంపీ సీట్లకు అభ్యర్థులు కానరాని పరిస్థితి ఆ పార్టీలో తలెత్తుతోంది. దీన్ని గమనించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్వయంగా రంగంలోకి దిగి తెలంగాణ భవన్‌లో సమీక్షల మీద సమీక్షలు నిర్వహిస్తున్నా నాయకులు, కార్యకర్తల్లో ధైర్యం నింపలేక పోతున్నారు. క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న పరిణామాలు కూడా ఇందుకు బలం చేకూర్చేలా ఉన్నాయి. ఇటీవలి వరకూ నల్లగొండ లోక్‌సభ స్థానం నుంచి బరిలోకి దిగేందుకు ఉవ్విళ్లూరిన శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కుమారుడు అమిత్ రెడ్డి ఇప్పుడు పోటీకి నో అంటున్నారు. ఇదే విషయాన్ని ఆయన కేసీఆర్‌కు స్పష్టం చేసినట్టు తెలిసింది. ఆ నియోజకవర్గం పరిధిలో మొత్తం ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉంటే, ఒక్క సూర్యాపేటలో తప్పితే మిగతా ఆరింటిలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉండటమే దీనికి కారణమని తెలుస్తోంది. దాంతోపాటు మాజీ మంత్రి, సూర్యా పేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి... అమిత్ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఈ కారణాల రీత్యా ఆయన పోటీకి విముఖత వ్యక్తం చేస్తున్నారు. చేవెళ్ల నుంచి సిట్టింగ్ ఎంపీగా ఉన్న గడ్డం రంజిత్‌రెడ్డికి మరోసారి టిక్కెట్ ఇస్తున్నామంటూ మొదట్లోనే గులాబీ పార్టీ ప్రకటించింది. అయితే మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి సతీమణి, వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సునీతా మహేందర్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరటంతో చేవెళ్లలో రాజకీయ సమీకరణాలు మారాయి. అందువల్ల తాను చేవెళ్ల నుంచి పోటీ చేయలేనంటూ రంజిత్, కేసీఆర్‌కు తెలిపినట్టు సమాచారం. మల్కాజ్‌గిరి నుంచి అవకాశమిస్తే పోటీ చేస్తానంటూ లేదంటే అసలు పోటీకే దూరంగా ఉంటానంటూ ఆయన స్పష్టం చేసినట్టు తెలిసింది. మరోవైపు మల్కాజ్‌గిరి నుంచి కూడా రంజిత్ పోటీ చేసే అవకాశం లేదంటూ తెలంగాణ భవన్ వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి.


తాజా రాజకీయ పరిణామాలు, దుండిగల్‌లో భవనాల కూల్చివేత నేపథ్యంలో మల్కాజ్‌గిరి నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేయాలనుకున్న మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి కుమారుడు డాక్టర్ భద్రారెడ్డి ఇప్పుడు మనసు మార్చుకున్నట్టు తెలిసింది. ఇటీవల మల్లారెడ్డి, భద్రారెడ్డి కాంగ్రెస్‌లోకి టచ్‌లోకి వచ్చిన సంగతి విదితమే. ఇక ఖమ్మం నుంచి సిట్టింగ్ ఎంపీగా ఉన్న నామా నాగేశ్వరరావు... 'నేను వద్దన్నా, మళ్లీ టిక్కెట్ అంటగట్టారు... ఇప్పుడు ఖర్చు భరించటం కష్టం, భరించినా కాంగ్రెస్ ధాటికి ఖమ్మంలో గెలవటం మరీ కష్టం...' అంటూ తన సన్నిహితుల వద్ద వాపో తున్నట్టు వినికిడి. ఇదే పరిస్థితి సికింద్రాబాద్‌లోనూ కనిపిస్తోంది. అక్కడి నుంచి బీఆర్ఎస్ టిక్కెట్ కోసం ఎదురు చూసిన మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ కుమారుడు సాయికిరణ్... ఇప్పుడు వెనుకంజ వేస్తున్నారు. గత ఎన్నికల్లోనూ ఆయన ఇక్కడి నుంచే పోటీ చేశారు. మారిన రాజకీయ సమీకరణాల నేపథ్యంలో సికింద్రాబాద్ నుంచి గెలవటం కష్టమని భావిస్తున్న ఆయన పోటీకి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్టు సమాచారం. ఇలా నేతలందరూ పోటీకి విముఖత వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో కేసీఆర్... తనకు అత్యంత దగ్గరగా ఉండే ముఖ్యులతో అంతర్గత సమావేశం నిర్వహించారు. పలు ఎంపీ స్థానాల నుంచి పోటీ చేయాలంటూ వారికి ఆయన సూచించారు. నల్లగొండ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి, భువనగిరి నుంచి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, మల్కాజిగిరి నుంచి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, వరంగల్ నుంచి ఎర్రోళ్ల శ్రీనివాస్ లేదా గ్యాదరి బాలమల్లు, చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్ లేదా కాసాని వీరేశ్‌లను పోటీకి కేసీఆర్ ఒప్పించినట్టు తెలిసింది. వీరి అభ్యర్థిత్వాలు ఖరారు కావాల్సి ఉంది.

నేడు నల్లగొండ, భువనగిరిపై సమీక్ష

లోక్‌సభ నియోజకవర్గాల సమీక్షల్లో భాగంగా శనివారం నల్లగొండ, భువనగిరి స్థానాలపై కేసీఆర్ సమావేశం నిర్వహించనున్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగే ఈ భేటీకి ఆ రెండు నియోజకవర్గాలకు చెందిన ముఖ్య నేతలు హాజరు కానున్నారు. ఈ సందర్భంగా ఆయా ఎంపీ సీట్లకు అభ్యర్థులను ఖరారు చేసే అవకాశముంది.

సాంకేతిక లోపంతో నిలిచిన వందేభారత్

- రెండు గంటలు ఆలస్యంగా బయలుదేరిన ప్రత్యామ్నాయ రైలు



విశాఖ : విశాఖపట్నం- సికింద్రాబాద్ (20833) వందే భారత్ రైలు సాంకేతికలోపం కారణంగా నిలిచిపోయింది. శుక్రవారం ఉదయం 5:40 గంటలకు విశాఖ నుంచి సికింద్రాబాద్‌కు బయలుదేరాల్సిన ఈ రైలులో ఎనిమిది ఎసి కోచ్‌లలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో ఈస్ట్ కోస్ట్ రైల్వేలోని వాల్తేరు డివిజన్ రైల్వే అధికారులు విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్‌కు వెళ్లేందుకు ప్రత్యామ్నాయ ప్రత్యేక రైలును ఏర్పాటు చేశారు. 01833 నెంబర్ ప్రత్యామ్నాయ ప్రత్యేక రైలు ఉదయం 7:40 గంటలకు విశాఖపట్నం నుండి బయలుదేరింది. వాల్తేర్ డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్‌తో పాటు ఎడిఆర్ఎం (ఆపరేషన్స్) మనోజ్ కుమార్ సాహూ, పలువురు సీనియర్ అధికారులు స్టేషన్‌లోని ఏర్పాట్లను పర్యవేక్షించి ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టారు.

భూ నిర్వాసితులకు ఇంటి స్థలాల పట్టాల పంపిణీ

- సింగరేణికి భూములిచ్చిన వారికి కృతజ్ఞతలు : మంత్రి శ్రీధర్‌బాబు



నవతెలంగాణ-రామగిరి

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని అక్కెపల్లి గ్రామానికి చెందిన కొంత మంది భూ నిర్వాసితులకు ఇండ్ల స్థలాల పట్టాలను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం, దేశ విద్యుత్ అవసరాల దృష్ట్యా విద్యుత్ ఉత్పత్తికి కావాల్సిన బొగ్గు వెలికితీత కోసం సింగరేణి సంస్థ చేపట్టిన భూ సేకరణకు తమ భూములు ఇచ్చి సహకరించిన అక్కెపల్లి, రచ్చపల్లి గ్రామ భూనిర్వాసితులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా, సింగరేణి సంస్థ యాజమాన్యం భూ నిర్వాసితులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, వారికి ఎలాంటి ఇబ్బంది కాకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి, డైరెక్టర్ (ఆపరేషన్స్, పర్సనల్) ఎన్విఖే శ్రీనివాస్, జీఎం (ఎస్టేట్స్) ఎస్డీఎస్ సుభాని, రామగుండం-3 ఏరియాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్జీ-3 జీఎం ఎన్.సుధాకరరావు, ఏపిఏ జీఎం కె.వెంకటేశ్వర్లు, ఆర్జీ-2 జీఎం ఎల్‌వి.సూర్య నారాయణ పాల్గొన్నారు.

పరేడ్ గ్రౌండ్‌లో 12న మహిళా సదస్సు

- లక్ష మహిళా స్వయం సహాయక బృందాల సభ్యులరాక : ముఖ్య అతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి : సీఎస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 12 తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో దాదాపు లక్ష మంది స్వయం సహాయక బృందాల మహిళలచే రాష్ట్ర మహిళా సదస్సును నిర్వహించనున్నామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. మహిళా సదస్సు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో శుక్రవారం ఆమె టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పరేడ్ గ్రౌండ్‌లో చేసే ఏర్పాట్లు, పార్కింగ్, హాజరయ్యే మహిళలకు తగు ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సదస్సులో రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ. రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఈ కాన్ఫరెన్స్‌లో డీజీపీ రవిగుప్తా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, రోడ్లు, భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

కాలేజీ బిల్డింగ్‌పై నుంచి దూకి విద్యార్థిని మృతి

- అనుమానాలున్నాయని తల్లిదండ్రుల ఆందోళన
- సూసైడ్ నోట్ లభ్యమైందన్న ఏసీపీ



ఫైల్

నవతెలంగాణ-హన్మకొండ

హనుమకొండ జిల్లా భీమారంలోని శివాని జూనియర్ కాలేజీలో శుక్రవారం విషాదం చోటుచేసుకుంది. ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని సాహిత్య ఉదయం కాలేజీ బిల్డింగ్ పై అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. ఘటనపై కాలేజీ యాజమాన్యం, కేయూ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శాయంపేట మండలం గట్లకానిపర్తి గ్రామానికి చెందిన వలుగుల సాహిత్య (16) ఎంపీసీ మొదటి సంవత్సరం చదివింది. ప్రస్తుతం పరీక్షలు నడుస్తున్నాయి. అయితే, గత నాలుగు పరీక్షలు సరిగా రాయలేదని స్నేహితుల వద్ద చెప్పి బాధపడింది. గురువారం రాత్రి 11 గంటల వరకు స్టడీ అవర్‌లో చదువుకుంది. శుక్రవారం తెల్లవారుజామున కళాశాల హాస్టల్ బిల్డింగ్ పై అంతస్తుకు వెళ్లి కిందకు దూకింది. కాలేజీ సిబ్బంది వెంటనే ఆమెను మ్యాక్స్ కేర్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. కానీ, అప్పటికే సాహిత్య మృతిచెందినట్టు డాక్టర్లు చెప్పడంతో వెంటనే తల్లిదండ్రులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

అయితే, తమ కూతురు మరణం అనుమానాస్పదంగా ఉందని, తెల్లవారుజామున బిల్డింగ్ పైనుంచి పడితే ఉదయం 10 గంటల వరకు తమకు సమాచారం ఇవ్వలేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. మృతదేహాన్ని హుటాహుటిన ఎంజీఎంకు తరలించే అవసరం ఏమొచ్చిందని నిలదీశారు. యాజమాన్యం తమ అనుమానాలు నివృత్తి చేయాలని వారు విద్యార్థి సంఘాల నేతలతో కలిసి కాలేజీ ఎదుట ఆందోళన చేశారు. ఘటనపై హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. విషయం తెలియగానే కేయూ సీఐ చేరాలు కళాశాలకు వెళ్లారన్నారు. సాహిత్య గదిని పరిశీలించగా సూసైడ్ నోట్ దొరికిందని చెప్పారు. గత నాలుగు పరీక్షలు సరిగా రాయలేకపోయానని, నాన్న ఆశయం నెరవేర్చలేకపోతున్నానని, అందుకే ఆత్మహత్య చేసుకుంటున్నట్టు సూసైడ్ నోట్ ఉన్నట్టు తెలిపారు. విద్యార్థిని మృతిపై పూర్తి దర్యాప్తు చేస్తామని, కాలేజీ యాజమాన్యంతో పాటు విద్యార్థిని తల్లిదండ్రులు కూడా సహకరించాలని కోరారు. కాలేజీలోని సీసీ ఫుటేజీలను పరిశీలించారు.

ఆటవిడుపు.. ఆయువు తీసింది

- ఎస్సారెస్పీ కాలువలో ముగ్గురు యువకులు మృతి
- మృతులు పది, ఇంటర్ విద్యార్థులు



నవతెలంగాణ-ముప్కాల్/జక్రాన్‌పల్లి

ఆటవిడుపుగా ఎస్సారెస్పీ ప్రాజెక్టు సందర్శనకు వచ్చిన ఆరుగురు యువకుల్లో ముగ్గురు లక్ష్మికాలువలో ప్రమాదవశాత్తు నీట మునిగి మృతిచెందారు. ఈ విషాదకర ఘటన నిజామాబాద్ జిల్లా ముప్కాల్‌లో శుక్రవారం జరిగింది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. జక్రాన్‌పల్లి మండలం గన్యాతండాకు చెందిన ఆరుగురు యువకులు లోకేష్ (17), సాయినాథ్ (16), మున్నా (17), సబావత్ వంశీ, అజ్మీర సందీప్, భూక్య భాస్కర్ కారు తీసుకొని ఎస్సారెస్పీ ప్రాజెక్టు సందర్శనకు వచ్చారు. హెడ్ రెగ్యులేటర్ వద్ద స్నానానికని నది పరివాహక ప్రాంతమైన లక్ష్మీ కాలువలోకి దిగారు. వారిలో లోకేష్, సాయినాథ్, మున్నా నీటి ప్రవాహానికి గల్లంతయ్యారు. గమనించిన తోటి మిత్రులు, స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ముప్కాల్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు. ముగ్గురు యువకుల మృతదేహాలను వెలికితీశారు. ఆర్మూర్ ఏసీపీ బస్వారెడ్డి, ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్ రెడ్డి, ఎస్ఐ ముప్కాల్ భాస్కరాచారి, బాల్కొండ ఎస్ఐ కె.గోపి పర్యవేక్షించారు. బాల్కొండ ఎస్ఐ కె.గోపి గాలింపు చర్యల్లో భాగంగా కాలువలోకి స్వయంగా దిగి యువకుల కోసం తీవ్రంగా శ్రమించారు.

తండాకు చెందిన ముగ్గురు యువకులు మృతిచెందడంతో గన్యాతండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. మున్నా ప్రస్తుతం పదో తరగతి చదువుతుండగా.. లోకేష్ ఇంటర్ ద్వితీయ సంవత్సరం, సాయినాథ్ ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నారు.

జీతాలు పడ్తలే..!

కోడి కూయక ముందే పల్లె వీధులను శుభ్రం చేసి.. పరిశుభ్రంగా మార్చే పారిశుధ్య కార్మికుల బతుకులు మసకబారుతున్నాయి. కార్మికులు ఆర్థిక కష్టాల్లో కూరుకుపోతున్నారు. గ్రామాల్లో పారిశుధ్య కార్మికులకు ఐదు నెలలుగా వేతనాలు అందడం లేదు. అసలే వారికి వచ్చేది అరకొర వేతనం.. అది కూడా సకాలంలో అందకపోవడంతో ఆ కుటుంబాలు అర్థాకలితో అలమటిస్తున్నాయి. పస్తులుండి పనిచేస్తున్నా ప్రభుత్వం తమ పట్ల కనికరం చూపడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని పారిశుధ్య కార్మికులు కోరుతున్నారు.



ఐదు నెలలుగా పంచాయతీ కార్మికుల ఎదురుచూపు

- రాష్ట్రంలో 60 వేల మంది పారిశుధ్య కార్మికులు
- పెండింగ్‌లో రూ.200 కోట్లు
- వెంటనే వేతనాలు చెల్లించాలని కార్మికుల డిమాండ్

నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీల పరిధిలో సుమారు 60 వేల మంది పంచాయతీ కార్మికులు పని చేస్తున్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం 52 వేల మంది ఉన్నారు. వీరికి నాలుగు నెలలుగా వేతనాలు అందడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ. 200 కోట్ల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఆరు వేల మంది పంచాయతీ కార్మికులు పని చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లాలో 3,600 మంది, వికారాబాద్‌లో 2,500 మంది కార్మికులు ఉన్నారు. ఒక్కో గ్రామ పంచాయతీలో ఐదు నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లాలో రూ.20 కోట్లు పెండింగ్ ఉన్నట్టు సమాచారం.

రెండు పూటలు పనిచేయాల్సిందే..

కార్మికులు కుటుంబ పోషణ కోసం ఇతర పని ఏమన్నా చేద్దామంటే.. ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనలు అడ్డొస్తున్నాయి. ప్రతిరోజూ కార్మికులు రెండు పూటలా పనిచేయాల్సి వస్తోంది. జీయో ట్యాగింగ్, యాప్‌ల పేరుతో రోజుకు రెండు సార్లు పని ప్రదేశంలో ఫొటోలు తీసి పంపించాలని అధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. దాంతో కార్మికులు ఇతర పనులకు వెళ్లలేకపోతున్నారు. ఇతర పనులు చేసుకోలేక, చేసే పనికి జీతం రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమకు వెంటనే వేతనాలు చెల్లించాలని కోరుతున్నారు.

రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామ పంచాయతీలో సుమారు ఐదు వేల మంది జనాభా ఉంటుంది. ఈ గ్రామంలో 14 మంది పారిశుధ్య కార్మికులు ఉన్నారు. వీరిలో ఐదుగురికి మాత్రమే ప్రభుత్వం అందించే రూ.9,500 వేతనం అందుతోంది. ఈ ఐదుగురి వేతనం రూ.42,500 రాగా, అందులో నుంచి ఒక్కొక్కరు సుమారు రూ.మూడు వేల చొప్పున 14మంది కార్మికులు పంచుకుంటున్నారు. అరకొర వేతనంతో కుటుంబ పోషణ భారంగా మారుతోందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వచ్చే అరకొర వేతనం కూడా ఐదు నెలలుగా అందడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది.

పస్తులుండి పనిచేస్తున్నాం

పెంటయ్య, నల్లవెల్లి గ్రామ పంచాయతీ

నల్లవెల్లి గ్రామ పంచాయతీ కారోబార్‌గా పనిచేస్తున్నా. ఐదు నెలలుగా జీతం లేదు. ఇల్లు గడవడం కష్టంగా ఉంది. ఏమైనా ఇతర పని చేసుకుందామంటే ఎప్పుడు ఏ అధికారి వచ్చి ఫోన్ చేస్తాడో తెలియదు. ఇంట్లో పిల్లలకు సరైన తిండి పెట్టలేని దీనస్థితిలో బతుకుతున్నాం. ప్రభుత్వం కనికరించి సకాలంలో వేతనాలు చెల్లించాలి.

కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి

తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు



అరకొరగా ఇచ్చే వేతనాలను కూడా పెండింగ్‌లో పెట్టడంతో పంచాయతీ కార్మికుల బతుకులు రోడ్డున పడుతున్నాయి. కుటుంబం గడవని పరిస్థితి ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కో గ్రామ పంచాయతీ పరిధిలో సుమారు 5 నుంచి 6 నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రభుత్వం తక్షణమే స్పందించి పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి.

గిరిజనుల్లో అక్షరాస్యత పెంపునకు యూనివర్సిటీ

- కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి
- ములుగు అభివృద్ధికి కేంద్రం నిధులు కేటాయించాలి : పంచాయతీరాజ్, స్త్రీ సంక్షేమ శాఖ మంత్రి సీతక్క
- జాకారంలో యూత్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభం



నవతెలంగాణ -ములుగు

గిరిజనుల్లో 100కు వంద అక్షరాస్యత సాధించేందుకు ములుగు జిల్లా గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు ఉపయోగపడుతుందనికేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. గిరిజన ప్రాంతంలో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ క్యాంపస్ ప్రారంభించుకోవడం సంతోషకరమని చెప్పారు. ములుగు జిల్లా జాకారంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో సమ్మక్క-సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ క్యాంపస్‌ను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క, ఎంపీ కవితతో కలిసి శుక్రవారం కిషన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో గిరిజనుల అక్షరాస్యత 49 శాతం శాతంగా ఉందని, గిరిజన మహిళల్లో 39 శాతంగా ఉందని, 100కు 100 శాతం అక్షరాస్యత శాతం పెంచేందుకు గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. సమ్మక్క-సారలమ్మ సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ కోసం కేంద్రం రూ.889.07 కోట్లు కేటాయించిందన్నారు. 2024-25 విద్యా సంవత్సరం నుంచి జాకారం యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో రెండు కోర్సులతో తరగతులను ప్రారంభిస్తామని తెలిపారు. ప్రవేశం కోసం స్థానిక యువత దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. 35 శాతం గిరిజన విద్యార్థులకు సీట్లను కేటాయిస్తారన్నారు. యూనివర్సిటీ నిర్మాణానికి ప్రధాని మోడీ సీఎం, రేవంత్ రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ చేయడానికి సన్నాహాలు చేయాలని అధికారులకు చెప్పారు. యూనివర్సిటీ ఏర్పాటు కోసం కేటాయించిన స్థలంలో నిర్మాణ పనుల కోసం టెండర్ ప్రక్రియ ప్రారంభించాలని సూచించారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ములుగు ప్రాంతంలో యూనివర్సిటీ ఏర్పాటుతోపాటు టూరిజం, ఎడ్యుకేషన్ హబ్‌గా ఏర్పడుతుందన్నారు. ములుగు జిల్లాలో అనేక టూరిజం ప్రాంతాలు ఉన్నాయని, దేశం నలుమూలల నుంచి సందర్శకులు అధిక సంఖ్యలో వస్తున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాంత అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. మహబూబాబాద్ ఎంపీ కవిత మాట్లాడుతూ.. యూనివర్సిటీ ఏర్పాటుతో స్థానిక గిరిజన యువతకు విద్య, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి శరత్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ షబరీష్, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్ జీ, మాజీ ఎంపీ సీతారాం నాయక్, ఆర్‌డిఓ సత్యపాల్ రెడ్డి, తుకారాం పోరిక(కంట్రోలర్, ఎగ్జామినేషన్), డాక్టర్ వంశీకృష్ణరెడ్డి(ఓఎస్డి), హనుమంతరావు (యూనివర్సిటీ ఇంజినీరింగ్), డాక్టర్ సంజయ్‌కుమార్ శర్మ(డైరెక్టర్ ఐటి), అభిషేక్ కుమార్ (డిప్యూటీ రిజిస్ట్రార్), మహమ్మద్ అలీ బెగ్ (సిస్టం అనాలసిస్ట్) పాల్గొన్నారు.

అన్ని పంటలకూ ఎంఎస్పీకి చట్టపరమైన హామీ ఇవ్వాలి

- రైతుల ఆత్మహత్యలను అరికట్టాలి : ఏఐకేఎస్ మహారాష్ట్ర పత్తి, సోయాబీన్ రైతుల రాష్ట్ర సదస్సులో డాక్టర్ మధుర స్వామినాథన్





నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో రైతులు పండించే అన్ని పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)కు చట్టపరమైన హామీ కల్పించాల్సిందేనని బెంగుళూరులోని ఇండియన్ స్టాటిస్టికల్ ఇనిస్టిట్యూట్ ఎకనామిక్ అనాలిసిస్ విభాగం ప్రొఫెసర్ మధుర స్వామినాథన్ డిమాండ్ చేశారు. ఏఐకేఎస్ మహారాష్ట్ర రాష్ట్ర కమిటీ శుక్రవారం బీడ్ జిల్లాలోని మజల్‌గావ్‌లో పత్తి, సోయాబీన్ రైతుల రాష్ట్ర సదస్సు జరిగింది. వివిధ జిల్లాల నుంచి భారీ సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఈ సదస్సును భారతరత్న డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ కుమార్తె, బెంగుళూరులోని ఇండియన్ స్టాటిస్టికల్ ఇనిస్టిట్యూట్ ఎకనామిక్ అనాలిసిస్ విభాగం ప్రొఫెసర్ మధుర స్వామినాథన్ ప్రారంభించారు. విదర్భ, మరఠ్వాడా ప్రాంతాలలో దురదృష్టవశాత్తూ అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతుల ఆత్మహత్యల సంఖ్యలో రాష్ట్రాన్ని, దేశాన్ని నడిపిస్తున్న ప్రాంతాల్లో రెండు ప్రధాన పంటలైన పత్తి, సోయాబీన్ ధరలు పడిపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. మతం, కులాల వారీగా ప్రజలను విభజించే బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్రను ఎదుర్కోవడం, వారి వాస్తవ సమస్యలు, వాటికి గల కారణాలపై దృష్టి సారించే కౌంటర్ ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. పత్తి, సోయాబీన్‌లకు మాత్రమే కాకుండా, అన్ని ప్రధాన పంటలకు లాభదాయకమైన ఎంఎస్పీ కల్పిస్తూ చట్టపరమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సదస్సుకు ఏఐకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఉమేష్ దేశ్‌ముఖ్ అధ్యక్షత వహించారు. ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది అజయ్ బురాండే ప్రసంగించారు. వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ కమిటీ (ఏపీఎంసీ) మజల్‌గావ్ డైరెక్టర్ దత్తా దాకే స్వాగతోపన్యాసం చేశారు. ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి మురళీధర్ నాగర్‌గోజె కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిసాన్ గుజార్ సంతాప తీర్మానాన్ని ఉంచారు. ఏఐకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ అజిత్ నవాలే ప్రధాన తీర్మానం చేశారు. పత్తికి క్వింటాల్‌కు రూ.12 వేలు, సోయాబీన్‌కు రూ. 8 వేలు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిషన్ ఫార్ములా సి2 ప్లస్ 50 శాతం ప్రకారం అన్ని పంటలకు ఎంఎస్పీకి చట్టబద్ధమైన హామీ కల్పించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లను అంగీకరించడానికి నిరాకరిస్తున్న బీజేపీ నేతృత్వంఎ లోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను లక్ష్యంగా చేసుకుని అన్ని గ్రామాల్లో తీవ్ర ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.

సదస్సు ముగింపు ప్రసంగంలో ఏఐకేఎస్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అశోక్ ధావలే మాట్లాడుతూ ఎంఎస్పీ, రుణమాఫీ, పంటల బీమా, పెన్షన్, ఇతర రైతు సమస్యలపై ఎస్కేఎం, కేంద్ర కార్మిక సంఘాల వేదిక నేతృత్వంలో దేశవ్యాప్త పోరాటానికి పిలుపునిచ్చారు. రాబోయే కీలక సార్వత్రిక ఎన్నికలలో రైతు, ప్రజా వ్యతిరేక, కార్పొరేట్-మత అనుకూల ఆర్ఎస్ఎస్, బీజేపీ పాలనను ఓడించేందుకు తీవ్ర ప్రచారం చేయాలని డిమాండ్ చేశారు.

1967, 1977లో బీడ్ జిల్లా నుంచి వరుసగా ఎన్నికైన ఇద్దరు ప్రముఖ పార్లమెంటు సభ్యులు, ఏఐకేఎస్ మాజీ జాతీయ అధ్యక్షుడు క్రాంతిసిన్హ్ నానా పాటిల్, ఏఐకేఎస్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు గంగాధర్ అప్పా బురాండే సంఘం ఏఐకేఎస్ ను మరింత బలోపేతం చేయాలని కూడా ఆయన పిలుపునిచ్చారు.బీడు జిల్లాకు చెందిన వందలాది మంది ఏఐకేఎస్, సీఐటీయూ, ఎఐఎడబ్ల్యుయు,ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, ఐద్వా కార్యకర్తలు ఈ సదస్సును విజయవంతం చేసేందుకు మూడు వారాల పాటు అలుపెరగకుండా కృషి చేశారు. వారి అద్భుతమైన పనిని ఉపాధ్యాయుల ఉద్యమ సీనియర్ నాయకుడు పిఎస్ ఘడ్గే గుర్తించి, ధన్యవాదాలు తెలిపారు.

ఉద్యోగుల పట్ల హరీశ్‌రావు వ్యాఖ్యలు సరికాదు : పీఆర్టీయూటీఎస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉద్యోగుల వేతనాల పట్ల మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు సరికాదనీ, వెంటనే ఉపసంహరించుకోవాలని పీఆర్టీయూటీఎస్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశ చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో 35 రోజులపాటు వేతనాలను, ఉద్యోగాలను సైతం పణంగా పెట్టి సకల జనుల సమ్మెను ఉద్యోగులు నిర్వహించారని గుర్తు చేశారు. అది పార్లమెంటు కుదిపేసిందనీ, తద్వారా ప్రత్యేక రాష్ట్రం సాధ్యమైందని తెలిపారు. ఈ విషయాలను మరిచి ఇప్పుడు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. దేశానికి వెన్నెముక అయిన రైతులను గౌరవించాల్సిందే కానీ ప్రభుత్వంలో ఉద్యోగుల పాత్రను మరవొద్దని కోరారు. వారి వేతన బిల్లులు, డీఏ, పీఆర్సీ బకాయిలు, మెడికల్ బిల్లులు చివరికి తాము దాచుకున్న జీపీఎఫ్ రుణాలు కూడా ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉంచారని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వానికి సహకరించామని గుర్తు చేశారు. ఈ విషయాలన్నింటినీ గమనంలోకి తీసుకుని హరీశ్‌రావు తన వ్యాఖ్యలను సరిచేసుకోవాలని సూచించారు.

హరీశ్‌రావు వ్యాఖ్యలకు టీఎస్‌పీటీఏ ఖండన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఏసీల్లో ఉండే ఉద్యోగులకు నెలలో మొదటి రోజు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం జీతాలు చెల్లించిందన్న మాజీ మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యలను టీఎస్‌పీటీఏ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ షౌకత్‌అలీ, జాతీయ కౌన్సిల్ సభ్యులు నాగనమోని చెన్నరాములు ఎన్ ఆశాకుమారి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్థిక మంత్రిగా పనిచేసిన హరీశ్‌రావుకు ఉద్యోగులకు మొదటి తేదీన జీతాలు చెల్లించాలన్న నిబంధనలున్నాయని తెలియదా?అని ప్రశ్నించారు. పదేండ్లపాటు బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగుల పట్ల నిరంకుశంగా వ్యవహరించిందని విమర్శించారు. న్యాయబద్ధంగా సకాలంలో జీతభత్యాలను చెల్లించలేదని తెలిపారు. జీతాలపైనే ఆధారపడ్డ ఉద్యోగులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. ఉద్యోగుల మనోభావాలను గాయపరిచిన హరీశ్‌రావు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆయన వ్యాఖ్యలకు నిరసన కార్యక్రమాలను చేపడతామనీ, సోమవారం ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించాలని కోరారు.

చిల్డ్రన్స్ క్లౌడ్ స్కూల్‌లో ఘనంగా మహిళా దినోత్సవం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

చిల్డ్రన్స్ క్లౌడ్ స్కూల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల డైరెక్టర్ విజయ అంబటి మాట్లాడుతూ దేశంలో అభివృద్ధి పథంలో ముందుకుపోవడంలో మహిళల పాత్ర కీలకమని అన్నారు. వారు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వివరించారు. సమస్యలకు కుంగిపోకుండా సావిత్రిబాయి పూలే, ఝాన్సీ లక్ష్మీబాయి, రాణిరుద్రమదేవి లాంటి ఆదర్శ మూర్తులను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ప్రముఖ మానసిక వ్యక్తిత్వ నిపుణులు డాక్టర్ మహీపతి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలు ఎంచుకున్న రంగాల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని కోరారు. వారు చైతన్యంతో ముందుకుసాగాలని ఆకాంక్షించారు. విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరే విధంగా ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులు, డైరెక్టర్‌ను ఆయన అభినందించారు. వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గంగాధర్ అంబటి, వైస్ ప్రిన్సిపాల్ అర్చణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హెల్త్ డెస్టినేషన్‌గా తెలంగాణ

- నిమ్స్‌కు జాతీయ స్థాయిలో బ్రాండ్ ఇమేజ్
- ఆస్పత్రి అభివృద్ధికి కృషి : వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణను హెల్త్ డెస్టినేషన్‌గా తీర్చి దిద్దుతామని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. పంజాగుట్ట నిమ్స్‌లో రూ.12 కోట్లతో నిర్మించిన టీఎస్ఏ ల్యాబ్, రూ.5 కోట్లతో నిర్మించిన సీపీఆర్ స్కిల్ ల్యాబ్‌ను రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ ప్రభుత్వ కార్యదర్శి క్రిస్టినా జడ్ చోంగ్తు, జన్నీఫర్ లార్సన్ - యూఎస్ కౌన్సిల్ జనరల్ హైదరాబాద్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం 39 మంది అసోసియేట్ ప్రొఫెసర్లతోపాటు 300 మంది స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలను అందజేశారు. సీపీఆర్‌ను మంత్రి స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. జాతీయ స్థాయిలో నిమ్స్‌కు బ్రాండ్ ఇమేజ్ ఉందని, ఈ బ్రాండ్ అలాగే కొనసాగేలా తనవంతు సహకారం అందిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ఉస్మానియా, గాంధీ, కాకతీయ ఆస్పత్రులతో నిమ్స్ ఆస్పత్రి ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందిస్తూ రాష్ట్రానికి హెల్త్ డెస్టినేషన్‌గా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు రావడానికి కృషి చేస్తోందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో రాష్ట్రాన్ని మెడికల్ టూరిజంతో పాటు హెల్త్ ఎడ్యుకేషన్‌కు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేందుకు పాటుపడుతున్నామన్నారు. 20 ఏండ్ల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని విద్య, వైద్య రంగాలు మరింత అభివృద్ధి చెందేలా రాష్ట్ర ప్రభుత్వం నూతన కార్యాచరణ రూపొందిస్తుందన్నారు. అనంతరం ఆస్పత్రిలోని ప్రధాన విభాగాలను మంత్రి పరిశీలించారు. నిమ్స్ విస్తరణ నిర్మాణ పనులను పరిశీలించి, వేగంగా పూర్తి చేసేలా నిమ్స్ డైరెక్టర్‌తో చర్చించారు. ఫిడిలిటీ టెక్ ఎనేబుల్డ్ క్రిటికల్ కేర్ సిమ్యులేషన్ స్కిల్ ల్యాబ్‌ను దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా నిమ్స్‌లో ప్రారంభించినందుకు మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ భీరప్ప, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నిమ్మ సత్యనారాయణ, కార్డియాలజీ విభాగాధిపతి సాయి సతీష్, యూఎస్ఏఐడీ డాక్టర్ వరప్రసాద్, నిఖిల్‌రెడ్డి, నిమ్స్ ఆస్పత్రి వివిధ విభాగాధిపతులు, డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

'మహిళలు ఆర్థికంగా స్థిరపడాలి'



నవతెలంగాణ- మలక్‌పేట్

మహిళలు వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా స్థిరపడాలి అని మలక్‌పేట్ ఎమ్మెల్యే అహమ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. ఈ మేరకు శుక్రవారం స్వయం ఉపాధి కింద పది మంది మహిళలకు లక్ష రూపాయలు చొప్పున ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా పైకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఆ రూపాయాలను అందజేసినట్టు తెలిపారు. రానున్న కాలంలో మరి కొంత మంది మహిళలకు ప్రోత్సాహం అందిస్తామని భరోసా ఇచ్చారు.



హస్తినాపురం డివిజన్ పరిధి జెడ్పీ రోడ్‌లోని భవిష్య మాంటిస్సోరి పాఠశాలలో పదవ వార్షికోత్సవ వేడుకలను యాజమాన్యం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి, వారి భవిష్యత్‌కు బంగారు బాటలు వేసే విధంగా విద్యాబోధనలు అందిస్తున్నట్టు చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ - హస్తినాపురం

వంతెనను పరిశీలించిన ఎమ్మెల్యే బలాల



నవతెలంగాణ- మలక్‌పేట్

ముషారాంబాగ్‌లోని మూసీ నదిపై రూ.52 కోట్లతో నిర్మిస్తున్న వంతెనను శుక్రవారం ఎమ్మెల్యే అహమ్మద్ బిన్ అబ్దుల్లా బలాల పరిశీలించారు. వీర్గో (బాధిత) సంక్షేమ సంఘ ఆధ్వర్యంలో ముషారాంబాగ్‌లోని వెస్ట్ ప్రశాంత్ నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నిర్మాణంలో 40 మంది వారి ఆస్తులు కోల్పోవాల్సి వస్తున్నదని, బ్రిడ్జి ర్యాంప్ ఎక్కువ దూరం రాకుండా ఎత్తును తగ్గించాలని ప్రాజెక్ట్ అధికారులకు సూచించినట్టు తెలిపారు. ఈ సమావేశంలో వీర్గో సంక్షేమ సంఘ అధ్యక్షులు భాష నవాజ్ ఖాన్, ఉపాధ్యక్షులు ఎంఎస్ నిరంజన్, కార్యదర్శి రాజశేఖర్, కోశాధికారి ధనుంజయ్ పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం



నవతెలంగాణ - బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీలో రూ.40లక్షల హెచ్‌ఎండీఏ నిధులతో చేపట్టిన డ్రైనేజీ నిర్మాణ పనులను కౌన్సిలర్ బుడుమాల యాదగిరి, మాజీ ఉప సర్పంచ్ జహంగీర్‌లు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైనేజీ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. త్వరగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. ఇప్పటికే జల్‌పల్లి 16వ వార్డులో కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసినట్టు తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

కుక్కలకు యాంటీ రాబీస్ టీకాలు



- **మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి**

నవతెలంగాణ-బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి పురపాలక సంఘం కార్యాలయంలో జంతు జనన నియంత్రణ, వీధి కుక్కలకు యాంటీ రాబీస్ టీకాలను 'బ్లూ క్రాస్' సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం వేసినట్టు జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్ ఏ. వాణిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ యాంటీ రాబీస్ టీకా మాత్రమే కుక్కలకు శాస్త్రీయ, సమర్థవంతంగా రాబీస్ వ్యాధిని నివారించగలదన్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ జరిగిన కుక్కలు, కుక్కల జాతి, కుక్కల సంఖ్యను తగ్గిస్తాయన్నారు. దీని వలన కుక్క కాట్లు తగ్గుతాయని పేర్కొన్నారు.

అదేవిధంగా జల్‌పల్లి మున్సిపల్ పరిధిలో వీధి కుక్కల వలన ఎటువంటి సమస్యలున్నా వార్డ్ కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్, అసిస్టెంట్ ఇంజనీర్, మాజీ ఫారెస్ట్ ఆఫీసర్, ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ శ్రీను, బ్లూ క్రాస్ సంస్థ ప్రతినిధి కుమారి తదితరులు పాల్గొన్నారు.

పలు చోట్ల మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-హయత్ నగర్

మహిళలతోనే దేశం అభివృద్ధి చెందుతుందని సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజ్ రవీంద్ర చారి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ హయత్ నగర్ మండల సమితి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన జెండాను రంగారెడ్డి జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లీలమ్మ శుక్రవారం ఆవిష్కరించారు. హయత్ నగర్ మండల మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి కే.సరిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజ్ రవీంద్ర చారి హాజరై మాట్లాడారు. ప్రపంచం లోనే స్త్రీ శక్తి అమోఘమైనదని, స్త్రీ లేనిదే ఈ ప్రపంచంలో లేదు అని అన్నారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మగవారికి సరి సమానంగా తూగ గలిగిన శక్తి మహిళలది అని కొనియాడారు. అలాంటి దేశంలో 75% ఉన్నటువంటి మహిళలకు చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్లు, స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు గడుస్తున్నా ఆ బిల్లు పాస్ కాలేదంటే మహిళల పట్ల పార్టీలకు ఉన్నటువంటి చిత్తశుద్ధిని ఒకసారి పరిశీలించాలన్నారు. ఎందుకు మహిళల పట్ల వివక్షత చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ మండల సీపీఐ పార్టీ సహాయ కార్యదర్శి శ్రీదేవి, మహిళా సమైక్య నాయకురాండ్లు దీపిక, అరుణ, సుజాత, ఆదిలక్ష్మి, ఉమారాణి, సౌజన్య ఎల్. సుజాత, సౌజన్య, పారిజాత, జ్యోతి, శివ, జ్యోతి, శిల్ప పాల్గొన్నారు.

నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధిలోని సాగర్ రోడ్ వద్ద గల వెల్ నెస్ హాస్పిటల్‌లో శుక్రవారం మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ యాజమాన్యం, జి.ఎం సీతారామ రావు, తదితరులు పాల్గొన్నారు.



మహిళలను సన్మానించిన పెండెం కృష్ణ కుమార్



నవతెలంగాణ - చైతన్యపురి

మహిళా దినోత్సవం సందర్భంగా మెడికల్ షాప్ నిర్వహిస్తున్న ఎస్. కల్యాణిని, పలు సంస్థలలో ఉద్యోగాలు చేస్తున్న మహిళలకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హెూల్డర్, రచయిత, ప్రముఖ కళాకారులు, రంగారెడ్డి జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పెండెం కృష్ణ కుమార్ శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణ కుమార్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందు ఉంటేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు.



నవతెలంగాణ - ఎల్బీనగర్

మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు రైస్ ఏటీఎం, ప్రాజెక్ట్ ప్రిష ఆధ్వర్యంలో శుక్రవారం టీ షాపులు, టిఫిన్ సెంటర్లు, కుట్టు మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా దోసపాటి రాము, యశస్విని జొన్నలగడ్డ మాట్లాడుతూ కరోనా నుండి నేటి వరకూ 3 వేల మందికి సహాయం అందించి ఉపాధి కల్పించినట్లు తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా 15 కుటుంబాలకు చేయూత ఇచ్చినట్టు పేర్కొన్నారు. 2 టీ షాప్‌లు, 3 టిఫిన్ సెంటర్లు, ఐదు కుట్టు మిషన్లు, ఐదు తోపుడు బండ్లు అందజేసినట్టు చెప్పారు. కరోనా తరువాత పరిస్థితులు కొన్ని వేల మందిని రోడ్డున పడేశాయని, అందుకే రైస్ ఏటీఎం సేవలను ఇంకా కొనసాగిస్తున్నట్టు తెలిపారు.

నవతెలంగాణ- నాగోల్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నాగోల్ పోలీస్ స్టేషన్‌లోని మహిళా సిబ్బందికి ఎల్బీనగర్ జోన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కృష్ణయ్య, ఇన్‌స్పెక్టర్ పి.పరుశు రాము ఆధ్వర్యంలో శుక్రవారం చీరలు అందజేశారు.



నవతెలంగాణ - సంతోష్ నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని పవన్ పూరి కాలనీ జీవన్ ఆసుపత్రి వెనుక లైన్ ఎస్ఆర్ మోటార్స్ కార్ సేల్స్ అండ్ పర్చేస్ అండ్ వాషింగ్ సర్వీస్ ఎదురుగా కాలనీ రోడ్ వద్ద మురుగు రహదారిలో ఏర్పాటు చేసిన పైపు లైన్ ద్వారా ప్రధాన నాలాలోకి చేరాలి. అయితే స్థానిక అధికారులు అనాలోచితంగా ఏర్పాటు చేసిన భూగర్భ డ్రైనేజీ పైపులైన్ కారణంగా నిత్యం ఉదయం, సాయంత్రం మురుగు రోడ్డుపైకి చేరుతోంది. పదేండ్ల కిందట ఏర్పాటు చేసిన పైపులైన్ సామర్థ్యం సరిపోకపోవడంతో ఇప్పటికీ మూడుసార్లు పైపులైన్ పునర్నిర్మించారు. అయినా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం లేదు. రెండేళ్ల కిందట ఏర్పాటు చేసిన పైపులైన్ సామర్థ్యం సరిపోకపోవడంతో మరోసారి కాలనీ వద్ద 300 మీటర్ల పొడవునా మురుగు రోడ్డుపై పారుతోంది. ఈ మురుగు కారణంగా వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారిపై దుర్గంధం వ్యాపిస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైపులైన్ సామర్థ్యం పెంచి, మురుగు సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.



మార్మోగిన శివనామస్మరణం



నవతెలంగాణ- సంతోష్ నగర్

మహేశ్వరం శివగంగ ఆలయంలో పూజలు చేసిన చైర్మన్ పి. పర్వత్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కుంటి కూర చంద్రశేఖర్ రెడ్డి, సెక్రెటరీ సామ మహేందర్ రెడ్డి, కమిటీ సభ్యులు రాజేష్, రామ్ రెడ్డి, రమేష్, భాస్కర్, స్టేట్ సోషల్ వెల్ఫేర్ కో కన్వీనర్ మన్నె శ్రీనివాస్ రావు తదితరులు.

నవతెలంగాణ - హయత్ నగర్



మన్సూరాబాద్ డివి జన్ పరిధిలోని వీరన్న గుట్టలో జరిగిన పూజలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, కమల దంపతులు, కార్పొరేటర్ కొప్పుల నర్సిం హా రెడ్డి పాల్గొన్నారు.

శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్, కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పొరండ మహేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ సంతోష్ నగర్

పూజలో పాల్గొన్న చైర్మన్ శివ గోపాల్,



బసవరాజు, విఠాల్ గౌడ్, హరినాథ్ రావు, మోహన చారి, పెంటయ్య, మల్లేష్, ప్రధానార్చకులు శ్రీనివాస్ శర్మ పాల్గొన్నారు.



నవతెలంగాణ- సంతోష్ నగర్



ఓల్డ్ మలక్ పేట్ మల్లికార్జున దేవాలయంలో ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి, ఉత్సవాల కమిటీ చైర్మన్ చౌకి రవికుమార్ పటేల్ తదితరులు..

నవతెలంగాణ - సంతోష్ నగర్



చంపాపేట్ డివిజన్ కర్మన్ ఘాట్ శివాలయంలో ఆలయ కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాస శర్మ, చైర్మన్ రఘుమా రెడ్డి, ధర్మకర్తలు తదితరులు..

నవతెలంగాణ - చైతన్యపురి



మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ పరిధిలోని ఎస్ ఆర్కేపురంలోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, మధుర రెడ్డి దంపతులు, ఆలయ మాజీ చైర్మెన్ జగిని రమేష్ తదితరులు..

నవతెలంగాణ-హయత్ నగర్



మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని హయత్ నగర్‌లో ఉన్న ప్రాచీనమైన వీరన్నగుట్ట భద్రకాళి రామలింగేశ్వర స్వామి ఆలయంలో బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్, కుటుంబ సభ్యులు, కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డిలు పూజలు చేశారు.

నవతెలంగాణ - బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్‌గూడ శ్రీ కృష్ణ దేవాలయంలో దేవాలయ కమిటీ చైర్మన్ డి. కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షురాలు లక్ష్మీకల్యాణ, ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, కృష్ణ మూర్తుల



ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నవతెలంగాణ - హస్తినాపురం



హస్తినాపురం డివిజన్ పరిధిలోని సత్యదేవ్ ఎంక్లేవ్ కాలనీ, అగ్రికల్చర్, టీచర్స్ కాలనీలల్లోని ఆలయాల్లో కాలనీల ప్రతినిధులు, తదితరులు పూజలు చేశారు.

నవతెలంగాణ - చైతన్యపురి



చైతన్యపురి డివిజన్‌లోని మూసీ రివర్ పక్కనున్న దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ రంగా నరసింహా గుప్తా, తదితరులు.

'చేవెళ్ల అభ్యర్థి విజయం కోసం పనిచేయాలి'



నవతెలంగాణ - బడంగ్‌పేట్

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కోసం పనిచేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని మహేశ్వరం నియోజకవర్గం నాదర్‌గుల్ బీజేపీ పార్టీ కార్యాలయంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డితో పాటు శ్రీరాముల యాదవ్ హాజరై మాట్లాడారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి విజయం కోసం నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసినట్టు తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ ఎల్మేటి దేవేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, బాలాపూర్ బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు గడ్డం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల కోసం మంచి మార్గంలో నడవాలి

- **ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య**



నవతెలంగాణ- నాగోల్

తమలో ఉన్న చెడు ప్రవర్తనను మానుకొని పిల్లల భవిష్యత్ కోసం మంచి మార్గంలో నడవాలని ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య గౌడ్ నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసముంటున్న అనుమానితులకు సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన నాగోలు పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సందర్భంగా.. స్టేషన్ పరిధిలో నివాసముంటున్న అనుమానితులను పిలిపించి, కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ చెడు ప్రవర్తన మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగోలు పోలీస్ స్టేషన్ సీఐ పి. పరశురాం, ఎస్ఐలు శ్రీనివాసులు, మధు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



కాప్రా డివిజన్‌లోని ఎల్లారెడ్డి గూడ హనుమాన్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన Riasing Stars Box Cricket Clubను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఆయన వెంట క్లబ్ నిర్వహకులు, తదితరులు ఉన్నారు. -నవతెలంగాణ,కాప్రా

కాంగ్రెస్‌లోకి జెడ్పీటీసీ శైలజ విజయానందరెడ్డి ?



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల బీఆర్ఎస్ జెడ్పీటీసీ అమ్మగారి శైలజ, జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు విజయానందరెడ్డి దంపతులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరనున్నట్టుగా సమాచారం. మేడ్చల్ మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దుబ్బ రామస్వామి ముదిరాజ్, మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు రామన్నగారి రాఘవేందర్ గౌడ్ సైతం కాంగ్రెస్‌లో చేరబోతున్నట్లుగా తెలుస్తోంది. కాగా శుక్రవారం మున్సిపల్ బీఆర్ఎస్ నాయకుడు దుబ్బ రామస్వామి ముదిరాజ్ బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. వీరందరూ నేడు గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయలో నిర్వహించే సీఎం రేవంత్‌రెడ్డి సభలో కాంగ్రెస్‌లో చేరనున్నట్లుగా సమాచారం.

సీసీ రోడ్లు, డ్రయినేజీ నిర్మాణాలు చేపట్టాలి

- పార్లమెంట్ ఎన్నికలకు ముందే పనులన్నీ పూర్తి చేయాలి
- సీపీఎంఎల్ మాస్ లైన్ మేడ్చల్ డివిజన్ కార్యదర్శి ప్రవీణ్

నవతెలంగాణ-జవహర్‌నగర్

జవహర్‌నగర్‌లో డ్రయినేజీ, సీసీ రోడ్డు నిర్మాణాలను చేపట్టాలని సీపీఎంఎల్ మాస్ లైన్ మేడ్చల్ డివిజన్ కార్యదర్శి ప్రవీణ్ అన్నారు. పాలకులు డ్రయినేజీ నిర్మాణం కోసం వచ్చిన "ఫండ్"ను పంచుకోవడం, దాచుకోవడం తప్ప చేసిందేమీ లేదని విమర్శించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. జవహర్ నగర్ కార్పొరేటర్లు రోడ్లు, డ్రయినేజీ నిర్మాణాలను తూతూ మంత్రంగా పనులు చేసి చేతులు దులుపుకున్నారని తెలిపారు. చిత్తశుద్ధితో పనులు చేసింది లేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా జవహర్ నగర్‌లో పార్లమెంట్ ఎన్నికలకు ముందే సీసీ రోడ్ల నిర్మాణం, డ్రయినేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు. పనులను పూర్తి చేయకపోతే ఎన్నికల్లో ఓట్లు అడిగే అర్హత కోల్పోతారని హెచ్చరించారు. 24 ఏండ్ల క్రితం ఏర్పడిన ప్రగతి నగర్ బస్తీలో నేటి వరకు డ్రయినేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు నిర్మాణం పూర్తిగా జరగలేదన్నారు. పదేండ్ల కేసీఆర్ పరిపాలనలో ఎన్నో విజ్ఞప్తులు చేసినా పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. 21వార్డు కార్పొరేటర్ తూతూ మంత్రంగా కొన్ని రూట్లల్లో డ్రయినేజీ నిర్మాణం చేపట్టినా మిగతా అనేక రోడ్లల్లో డ్రయినేజీ తవ్వకాలు చేపట్టలేదని పేర్కొన్నారు. అంతేకాకుండా కొన్ని రోడ్లకు మాత్రమే డ్రయినేజీ తవ్వి సీసీ రోడ్లు నిర్మించారని తెలిపారు. కానీ డ్రయినేజీ కనెక్షన్ ఇవ్వకపోవడంతో డ్రయినేజీని వాడుకునే పరిస్థితి లేదని వాపోయారు. ఇప్పటికైనా స్పందించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

మహిళా కండక్టర్లను సన్మానించిన వాసవీ క్లబ్ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్ గుప్తా



నవతెలంగాణ-మేడ్చల్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మేడ్చల్ మండల వాసవీ క్లబ్ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్ గుప్తా శుక్రవారం మేడ్చల్ ఆర్టీసీ డిపోలో పని చేసే మహిళా కండక్టర్లకు శాలువలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు సమాజంలో మహిళలు ఆడ, మగ అనే తేడా లేకుండా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. మహిళలను వంటింటికే పరిమితం చేయకుండా వారికి అభిరుచి కలిగిన రంగంలో రాణించడానికి ప్రోత్సహించాలని సూచించారు. మహిళలకు సైతం పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని తెలిపారు. చట్ట సభల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.

మహిళలపై జరుగుతున్న హింసలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాలి



- ఐపీవోడబ్ల్యూ పెర్క సునీత, సంపంగి పద్మ
- సీపీఐ(ఎంఎల్) నాయకులు మల్లెపల్లి ప్రభాకర్

నవతెలంగాణ-జవహర్‌నగర్

ప్రపంచ మహిళా శ్రామికోద్యమ చరిత్రలో అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకున్న రోజు మార్చి8 అని భారత ప్రగతిశీల మహిళా సంఘం (ఐపీఓడబ్ల్యూ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పెర్క సునీత, సంపంగి పద్మ, సీపీఐ(ఎంఎల్) మల్లెపల్లి ప్రభాకర్ అన్నారు. జవహర్‌నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ, భారత రైతు కూలీ సంఘం సంయుక్తంగా కలిసి నిర్వహించిన అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ సభలో మాట్లాడుతూ.. ప్రపంచ శ్రామిక మహిళలారా ఏకంకండి అని నినదిస్తూ మహిళలపై జరుగుతున్న అన్ని రకాల హింసలు, వివక్షతలు, అణిచివేతలు, అసమానతలకు వ్యతిరేకంగా సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. నేడు భారతదేశంలో మహిళలు ఎన్నో రకాల మానసిక, శారీరక వేధింపులకు గురౌతున్నారని గుర్తు చేశారు. 75 ఏండ్ల స్వాతంత్ర్య దేశంలో స్త్రీకి సంపూర్ణ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలకోసం పోరాడుతూనే ఉన్నారని గుర్తు చేశారు. ప్రేమ పేరుతో దాడులు, వరకట్న దురాచారాలు నేటికీ కొనసాగుతున్నాయని అన్నారు. స్త్రీలు అన్నిరంగాలలో అభివృద్ధి చెందారని, మహిళా హక్కులు, మహిళా సాధికరత కోసం పాలకులు పాటు పడుతున్నామని చెప్పడం పచ్చి భూటకమన్నారు. జనాభా ప్రకారం పురుషులతో సమానంగా ఉన్న స్త్రీలను మనలాంటి దేశాలలో ఓటు బ్యాంకుగానే చూస్తారే తప్ప, సమాన అవకాశాలు, సమాన హక్కులు కల్పించడం లేదని స్పష్టం చేశారు. పైగా మతం, కులం, ప్రాంతం, లింగ విద్వేషాలు సృష్టించి, దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలకు గురి చేస్తున్నారని ఎత్తిచూపారు. కేంద్రంలో బీజేపీ అనుసరిస్తున్న మతతత్వ, కార్పొరేట్ రాజకీయ విధానాలతో స్త్రీలకు రక్షణ కరువైయిందన్నారు. ఇందుకు మణిపూర్ ఉద్దాంతమే నిదర్శనమన్నారు. ఇటీవల జవహర్ నగర్ ప్రాంతంలో ఒక యువతిని నడిరోడ్డులో వివస్త్రను చేసిన ఘటన, భువనగిరిలో జరిగిన హాస్టల్ విద్యార్థినుల ఆత్మహత్యల సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. బాధిత మహిళలకు, కుటుంబ సభ్యులకు అన్యాయమే జరుగుతున్న దని ఆవేదన వ్యక్తం చేశారు. దోపిడీ, పీడన, అణిచివేతలేని సమసమాజ స్థాపన కోసం విద్య, ఉద్యోగ, రక్షణ, ఉపాధి, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్ల డిమాండ్ల సాధన కోసం వర్గ చైతన్యాన్ని పెంచుకొని, సమరశీలంగా ఉద్యమిం చాలన్నారు. ఈ సందర్భంగా భారత అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో ఆలపించిన శ్రామిక మహిళ పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) కేంద్ర కమిటీ కార్యదర్శి చంద్ర పుల్లారెడ్డి, మల్లెపల్లి ప్రభాకర్, ఐపీఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ సంపంగి పద్మ ఎం.పుణ్య వతి, లలిత, ఐద్వా నాయకులు మాధవీ, బిర్రు యాకస్వామి, వడ్డెర నర్సింహ్మా, జ్యోతి, మహమ్మద్ రషీద్, ఐఎఫ్‌టీయూ (శ్రామిక స్పందన) జాతీయ కార్యదర్శి షేక్ షావలి, ఆంజనేయులు, ముస్లిం కమిటీ కార్యదర్శి షర్మిల, కాలేషా, తదితరులు పాల్గొన్నారు.

చికెన్, ప్లాస్టిక్ వ్యర్థాలు డంప్.. ఇబ్బందుల్లో ప్రజలు

నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్ సర్కిల్ పరిధిలోని లోతుకుంట సాయి నగర్‌కాలనీ, లక్ష్మీ కళామందిర్ థియేటర్ సమీపంలో ఉన్న ఓ ప్రయివేట్ స్థలంలో పలువురు చెత్తను డంప్ చేస్తున్నారని ఆయా కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చికెన్, చాప, వ్యర్థాలతో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలను వేసి కాల్చేస్తున్నారు. వాటి వల్ల వచ్చే వాసనకు అనేక రోగాలకు గురువుతున్నామని పేర్కొన్నారు. కాగా ఇటీవల డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి రోడ్డు పక్కన, చెరువుకట్ట వద్ద, ఆరు బయట చెత్త వేస్తే తగిన చర్యలు తీసుకుంటామని, రూ.500 జరిమానా విధిస్తామని తెలిపారు. ప్రకటనలకు పరిమితం కాకుండా చెత్త వేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు పాండు, గణేష్ కోరారు.

ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- శివుడిని దర్శించుకున్న నాయకులు
- శివనామ స్మరణంతో పూజలు
- ఉపవాస దీక్షలు చేపట్టి మొక్కులు చెల్లింపు





నవతెలంగాణ-కీసర

హరహర మహదేవా శంభో శంకర అంటూ శివనామ స్మరణతో కీసరగుట్ట పరసరా ప్రాంతం భక్తులతో పులకించిపోయింది. శుక్రవారం శివరాత్రి సందర్భంగా నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఉదయం నుంచి ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల సౌకర్యం కోసం క్యూలైన్‌లు ఏర్పాటు చేయడంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి ఎదురుగా ఉన్న శివలింగాలకు భక్తులు అభిషేకాలు నిర్వాహించారు.

వైభవంగా శ్రీభవాని శివదుర్గ శ్రీరామలింగేశ్వరస్వామి కల్యాణం



శ్రీ భవాని శివదుర్గ సమేత శ్రీరామలింగేశ్వరస్వామి వారి కల్యాణ మహోత్సవం గురువారం రాత్రి వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య కన్నుల పండువగా నిర్వహించారు. స్వామివారికి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మెన్ శరత్‌చంద్రారెడ్డి దంపతులు ప్రభుత్వ పరంగా పట్టు వస్త్రాలు సమర్పించారు. కల్యాణ మహోత్సవంలో ఆలయ చైర్మెన్ తటాకం నాగలింగం శర్మ దంపతులు, ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులు , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

లక్ష్మీ నృసింహస్వామిని దర్శించుకున్న రాష్ట్ర ల్యాండ్ రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ విట్టల్ దంపతులు



మహాశివరాత్రి సందర్భంగా చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి, శ్రీ గంగా భ్రమరాంభిక సమేత మల్లికార్జున స్వామి వారికి రాష్ట్ర ల్యాండ్ రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ విట్టల్ దంపతులు పంచామృత నవ కలశాభిషేకం చేశారు. వారికి ఆలయ ఫౌండర్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరి, వేదపండితులతో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శ్రీ స్వామి వారి దర్శనమనంతరం స్వామివారి శేష వస్త్రాలు తీర్థప్రసాదాలు, స్వామివారి చిత్రపటంతో అందజేశారు.

కాప్రాలో..

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కీసరగుట్ట శ్రీమల్లికార్జున స్వామిని కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి అభిషేకం చేశారు.



మల్లాపూర్‌లో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా మల్లాపూర్‌లోని శ్రీ నందీశ్వరాలయంలోని మహాశివుడిని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శివుడికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఆయన వెంట ఆలయ కమిటీ సభ్యులు గడ్డమీది శ్రీహరిగౌడ్, పీఆర్. నాగరాజు, తోట నవీన్ గౌడ్, రాజేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

కీసర రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం కీసరగుట్టలోని రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శివరాత్రి రోజు భగవంతుడిని స్మరించికోవడం ఎన్నో జన్మల పుణ్యమన్నారు. ప్రతిఒక్కరూ భక్తిభావం పెంచుకోవాలన్నారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరారు. అనంతరం సోలీస్ ఆస్పత్రి వారు ఏర్పాటు చేసిన పాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభం చారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి, నాయకులు గంధం నాగేశ్వర్ రావు, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కాసం మహిపాల్ రెడ్డి, ఆకుల మహేందర్, కిషోర్, మహేష్, కిరణ్, నిరంజన్ ఉన్నారు.

శామీర్‌పేట్‌లో..

కన్నులపండువగా శివపార్వతుల కల్యాణం



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం తూంకుంట మున్సిపాలిటీ, శామీర్‌పేట, మూడుచింతల పల్లి మండలాల్లోని ప్రతి గ్రామంలో ఉన్న శివాలయాలు శివనామస్మరణతో మారుమోగాయి. భక్తులు శివ లింగానికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మాపూర్‌లోని మరకత రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శివపార్వతుల కల్యాణం కన్నుల పండువగా జరిగింది. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామి వారి కల్యాణాన్ని వీక్షించారు. సాయంత్రం ఉపవాసదీక్షలో ఉన్న భక్తులు శివాలయాల్లో స్వామి వారిని దర్శించుకుని ఉపవాసదీక్షను విరమించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్‌లో..

మల్కాజిగిరి నియోజకవర్గంలోని అల్వాల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం మహా శివరాత్రి పర్వదిన వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శివాలయాలు భక్తులతో రద్దీగా మారాయి. తెల్లవారు జాము నుంచే ఆలయాల ఎదుట భక్తులు బారులు తీరారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, శివనామ స్మరణతో మార్మోగాయి. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే, కార్పొరేటర్లు, వివిధ పార్టీల, నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ప్రత్యేక పూజలు



నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని యాప్రాల్ మల్లన్న స్వామి ఆలయంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పూజలు చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ మల్కాజిగిరి సర్కిల్ వైస్ ప్రెసిడెంట్ ఉపేందర్ రెడ్డి, శివ, రమేష్, రావుల అంజయ్య హనుమంతరావు, సాయిగౌడ్, శ్యామ్, రాజు, మధుసూధన్‌రెడ్డి, నవీన్, శోభ, పరిమళ ఉన్నారు.

వినాయక్ నగర్‌లో..

మహాశివరాత్రి సందర్భంగా వినాయకనగర్ డివిజన్‌లోని వినాయక నగర్ 7వ వీధిలోని శ్రీ ఉమామహేశ్వరి, శివాలయంలో నిర్వహించిన శివాభిషేకం, పూజలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు మహేష్ యాదవ్ ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బద్దం పరశురాంరెడ్డి, గుత్తి రాంచందర్, ఎం.ఆర్. శ్రీనివాస్ యాదవ్, యు. సాయి కుమార్, దుర్గాసాయి, బాలకృష్ణ, పేపర్ శ్రీను, ఫరీద్, కరీం, సాయిరాం, ఓజాల్, జగదీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ ప్రత్యేక పూజలు..

మహాశివరాత్రి పురస్కరించుకుని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిశోర్‌గౌడ్ వెస్ట్ వెంకటాపురం, వెంకట సాయినగర్‌లలోని దేవాలయంలో శివుడుకి అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సురేష్, శ్రీనివాస్, వెంకటేష్, రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్‌లో.. కార్పొరేటర్ బల్లి రోజా పూజలు



మహాశివరాత్రి పండుగ నేపథ్యంలో జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్‌లో ఉన్న ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో మూడో డివిజన్ కార్పొరేటర్ బల్లి రోజా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో వేదపండితుల మంత్రోచ్చారణతో, బిల్వార్చన, రుద్రాభిషేకం, పంచామృత అభిషేకాలు నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి మంఖాల రవి, గట్టు చంద్రశేఖర్, రమేష్, కాలనీవాసులు పాల్గొన్నారు.







లోటస్ వాటర్ బర్తింగ్.. వినూత్నమైన ప్రసవ అనుభవం



నవతెలంగాణ-సిటీబ్యూరో

జయలక్ష్మి అనే మహిళకు అసాధారణమైన ప్రసవ అనుభవం కావాలనే కోరిక ఆమెను ఒక పరివర్తన ప్రయాణంలో నడిపించింది. చివరికి బెంగళూరులోని రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో ప్రసూతి వైద్యురాలు డాక్టర్ శైలజ ఎన్ సంరక్షణలో ఆ ప్రయాణం విజయవంతంగా ముగిసింది. లోటస్ వాటర్ బర్తింగ్ అనే ప్రత్యేక మైన వినూత్న ప్రక్రియ ద్వారా విజయవంతంగా బిడ్డను ప్రసవించడం ద్వారా ప్రపంచ స్థాయి ప్రసూతి, గైనకాలజీ సంరక్షణను అందించడంలో రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ తన నైపుణ్యాన్ని మరోసారి ప్రదర్శించింది. అనేక మంది ఆరోగ్య సంరక్షణ నిపుణులతో అనేక కన్సల్టేషన్ల తర్వాత, జయలక్ష్మి బెంగళూరులోని రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో అడుగుపెట్టారు. లోటస్-వాటర్ బర్తింగ్‌లో డాక్టర్ శైలజ ఎన్ కీర్తి, నైపుణ్యం ఆమెను అక్కడకు రప్పించింది. డాక్టర్ శైలజ ఆధ్వర్యంలో జయలక్ష్మి ఈ ప్రసవ పద్ధతి ప్రయోజనాల గురించి, ప్రత్యేకంగా ప్రసవ సమయంలో, ప్రసవ అనంతర సమయం లో నొప్పిని నిర్వహించడంలో దాని ప్రభావం గురించి పూర్తి పరిజ్ఞానం పొందా రు. బెంగళూరులోని రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్‌లోని అబ్‌స్టెట్రిక్స్ గైనకాలజిస్ట్ డాక్టర్ శైలజ ఎన్ మాట్లాడుతూ "ఈ సరికొత్త సహజమైన ప్రసవ పద్ధతిని స్వీకరించడం ద్వారా విజయవంతంగా ఆరోగ్యకరమైన బిడ్డను ప్రసవింపజేయగలిగినందుకు మా అందరికీ ఆనందకరమైన క్షణమిది. జయలక్ష్మి ఈ ప్రక్రియ ద్వారా ప్రసవించాలని కోరుకున్నారు. మా బంధం మార్గదర్శకత్వంలో ఆమె ఎలాంటి సాంప్రదాయ ప్రసూతి జోక్యాలు లేకుండా సౌకర్యవంతంగా ప్రసవించారు. శస్త్ర చికిత్స విధానాలు లేకపోవడం, లోటస్, నీటి అడుగున డెలివరీ టెక్నిక్‌లు రెండింటినీ చేర్చడం వంటివి ఈ ప్రక్రియను మరింత శక్తివంతం చేసింది" అని అన్నారు.

డిప్యూటీ కమిషనర్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు దారుణం



- ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ-అల్వాల్

బీఆర్ఎస్ నాయకులు డిప్యూటీ కమిషనర్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టడం దారుణమని కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం అల్వాల్‌లోని మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ఎల్ఆర్ఎస్ రద్దు చేయాలని మున్సిపల్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాలో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి పట్ల అనుచితంగా ప్రవర్తించడమే కాకుండా ఆయనపై పోలీస్ స్టేషన్ ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. దళితుల పేరు చెప్పుకొని కొంతమంది బీఆర్ఎస్ నాయకులు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే బీఆర్ఎస్ నాయకులు చేసిన అక్రమాలను బయటపెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్‌లోని 133,134,135 డివిజన్ల కాంగ్రెస్ నాయకులు నిమ్మల అశోక్ రెడ్డి, కవిత, మల్లికార్జున్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళా స్వయం సంఘాల సభ్యులతో .. సీఎం ముఖాముఖి సభ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-మేడ్చల్

నేడు గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా గేట్వే ఐటీ పార్క్ శంకుస్థాపన అనంతరం మహిళా స్వయం సహాయక సంఘాలతో నిర్వహించే ముఖాముఖి కార్యక్రమ ఏర్పాట్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ గౌతమ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. వారి వెంట జిల్లా అదనపు కలెక్టర్లు అభిషేక్ అగస్త్య, విజయేందర్ రెడ్డిలు ఉన్నారు.

10న సతీషన్ నాయర్ జ్ఞాపకార్థం రక్తదానం శిబిరం

నవతెలంగాణ-కేశంపేట

అయ్యప్ప స్వాముల గురుస్వామి సతీషన్ నాయర్ జ్ఞాపకార్థం ఈనెల 10న కేశంపేట మండల కేంద్రంలో రక్తదానం శిబిరం నిర్వహించనున్నట్టు కేశంపేట మండల గురుస్వామి తిరుమలయ్య గౌడ్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. అయ్యప్ప భక్త సమాజం వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అయ్యప్పస్వామి భక్తులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భక్త సమాజం సభ్యులు తిరుమలయ్య గౌడ్ తోపాటు సంతోష్ కుమార్ గుప్తా, పాండుగౌడ్, రమణరెడ్డి, అమరేష్ యాదవ్, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డిలు కోరారు.

మృతిచెందిన వృద్ధుడి నేత్రాలు దానం

నవతెలంగాణ-చేవెళ్ల

చేవెళ్ల మండల పరిధిలోని చన్‌వెల్లి అనుబంధ గ్రామం ఇక్కారెడ్డిగూడ గ్రామానికి చెందిన వృద్ధుడు గణపతి కృష్ణారెడ్డి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. 2015 సంవత్సరంలో ఇచ్చిన అంగీకారం మేరకు కుటుంబ సభ్యులు, కుమారులు గణపతి విట్టల్ రెడ్డి , మోహన్‌రెడ్డిలు ఎల్‌వీ ప్రసాద్ కంటి వైద్యశాలకు దానం చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
శనివారం | మార్చి 09, 2024 | www.navatelangana.com

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డికి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి బాటలో నడిపించ... కార్పొరేషన్‌కు అవార్డులను సాధించిన మేయర్‌కు అభినందనలు చక్కటి పదజాలంతో శీర్షిక కూడిన ఫోటో చిత్రపటాన్ని శుక్రవారం నిజాంపేట్‌కు చెందిన విశ్రాంత శ్రద్ధ ఉపాధ్యాయుడు, జర్నలిస్టు ముకర్ల లాలయ్య అందజేశారు. ఈ కార్యక్రమములో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళ అధ్యక్షురాలు సబిత జలంధర్ రెడ్డి పాల్గొన్నారు.



నవతెలంగాణ-దుండిగల్

ప్రత్యేక పూజలలో పాల్గొన్న బండి రమేష్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కూకట్‌పల్లి నియోజకవర్గం, కూకట్‌పల్లిలోని పాత శివాలయం, ఏవీబీపురం, మూసాపేట, అలాగే నియోజకవర్గంలోని వివిధ శివాలయాలలో కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు ప్రత్యే క పూజలు, కుంకుమార్చన, అభిషేకం, అర్చనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ప్రజలందరికి మహాశివ రాత్రి శుభాకాంక్షలు తెలుపుతూ... ప్రజలందరూ భోళాశంకరుడి దయవలన సుఖసంతోషాలతో ఉండాల ని కోరారు. ఈ కార్యక్రమంలో శేరి సతీష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సుదర్శన్, మేకల రమేష్, ప్రవీణ్, పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు కబ్జా



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ప్రభుత్వ భూములు కబ్జా చేస్తూ ప్రభుత్వం పై విమర్శలు చేయడం సరికాదని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి అన్నారు. మాజీ మంత్రి మల్లారెడ్డి అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి అక్రమంగా చెరువు భూమిని కబ్జా చేసి, భవనాలు నిర్మిస్తే గౌరవ హై కోర్ట్ ఆదేశాల ప్రకారమే నిన్న కూల్చివేతలు జరిగాయన్నారు. దాన్ని కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి ఆపాదించడం సబబు కాదు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఈ రోజు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావుతో కలిసి నిర్వహించిన పత్రికా సమావేశంలో పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోనే 1300 ఎకరాల మేర ప్రభుత్వ భూములు కబ్జా చేసి, సుమారు రూ.25000 కోట్ల దోచేసిన చరిత్ర బీఆర్ఎస్ నాయకులది అని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇలాంటివన్నీ గుర్తించి ప్రభుత్వ స్థలాలు, చెరువులు, కుంటలను కాపాడేందుకు ప్రత్యేక వ్యవస్థను తీసుకుని వచ్చి ప్రభుత్వ స్థలాలను కాపాడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఇన్‌చార్జి కోలన్ హనుమంత్ రెడ్డి, మేడ్చల్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేష్ యాదవ్, కూకట్‌పల్లి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేశ్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

కండ్లకోయ సభను విజయవంతం చేద్దాం

నవతెలంగాణ-దుండిగల్

మేడ్చల్ జిల్లా కండ్ల కోయలో నేడు నూతనంగా నిర్మించబోతున్న ఐటీ పార్క్ శంకుస్థాపన భారీ బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచేయుచున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల నేతృత్వంలో విజయవంతం చేయడానికి బహిరంగ సభ విజయవంతం చేయడానికి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంత్ రావు, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వజ్రేష్ యాదవ్, మేడ్చల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్‌ల సమక్షంలోని సమావేశంలో ప్రెస్. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి



మాట్లాడుతూ రేవంత్ రెడ్డి విచేయుచున్న భారీ బహిరంగ సభకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయ వంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ను ఇప్పటి వరకు 4 గ్యారంటీలు అమలు అయ్యాయని త్వరలోనే గృహలక్ష్మి పథకం ద్వారా అర్హులైన వారికి ఇంటి స్థలం, ఇండ్లు కట్టుకోవడానికి రూ.5 లక్షలు ఇవ్వనున్నారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలను గౌరవించడం మన సంప్రదాయం



- జింకల వెంకటేష్ ముదిరాజ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

సమాజంలో అన్ని వర్గాల మహిళలను గౌరవించడం మన సాంప్రదాయమని రవితేజ ఫౌండేషన్ అధ్యక్షులు జింకల వెంకటేష్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి చెన్నారెడ్డినగర్‌లోని శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ మంటపంలో రవితేజ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు పదిమంది పారిశుధ్య కార్మికులను శాలువాలతో సన్మానించి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ చైర్మెన్ మోతే రాజేశ్వరరావు మాట్లాడుతూ మన తెలుగుదనం సంస్కృతి, సాంప్రదాయాలను ప్రపంచ దేశాలకు చాటి చెబుతున్న మహిళలకు శతకోటి వందనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తాండూరు భాషయ్య, వెంకట సూర్య నారాయణ, ఎం.సంజీవ్ కుమార్, మాజీ వార్డు సభ్యురాలు మోతే లత, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన ఏసీపీ

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జీడిమెట్ల సాయిబాబా నగర్ చౌరస్తాలో 'విప్లవ జ్యోతి అల్లూరి ఫౌండేషన్' వారు ఏర్పాటు చేసిన చలివేంద్రంను ముఖ్య అతిథులుగా విచ్చేసిన బాలానగర్ ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, జీడిమెట్ల ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళతో రిబ్బన్ కటింగ్ చేయించి ప్రారంభించారు. మొదటి రోజు సందర్భంగా అక్కడకు విచ్చేసిన ప్రజలకు ఫౌండేషన్ వారు (క్రరి బాజ్జిగారు) ఏర్పాటు చేసిన మజ్జిగను అందించారు. ఈ సందర్భంగా మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏసీపీ మహిళలను, యువతులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏసీపీ, సీఐ మాట్లాడుతూ... ప్రజల దాహార్తిని తీర్చే ఇంతటి మంచి కార్యక్రమం చేపట్టినందుకు ఫౌండేషన్ ప్రతినిధులను అభినందించారు. ఈ యొక్క కార్యక్రమానికి చేయూతను అందించిన ప్రతీ ఒక్కరికీ ఫౌండేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో జి.సత్తిబాబు, జే.తాతాజీ, సి.నాగరాజు, ఎ.నరసింహ, చిన్న, పి.నాగరాజు, గంగాధర్, హను మంతు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



వైభవంగా మహాశివరాత్రి వేడుకలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని సూరారం శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భక్తుల రద్దుని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక క్యూలైన్లు, చలువ పందిళ్లు, పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. తెల్లవారుజాము నుంచే భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తులతో దైవ క్షేత్రం కిక్కిరిసిపోయింది. మహాశివరాత్రి పురస్కరించుకొని ఉదయం 4 గంటలకే అభిషేకం చేశారు. భక్తులు భక్తిశ్రద్ధలతో ఉమామహేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఆలయ ధర్మకర్త ముద్దాపురం మదన్ గౌడ్ అన్ని సదుపాయాలు కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరమశివుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకున్నప్పుడే మానసిక ప్రశాంతత దొరుకుతుందన్నారు. శనివారం అన్నదాన కార్యక్రమంలో భక్తులందరు పాల్గొనాలని కోరారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 132 జీడిమెట్ల డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్ గ్రామం శివాలయంలో న్యూ వివేకానంద నగర్‌లో ఏర్పాటు చేసిన శివరాత్రి మహోత్సవాలలో 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహరెడ్డి మహాశివుని ఆలయాలలో పరమ శివుణ్ణి దర్శించుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఝాన్సీ, నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, సందీప్ గౌడ్, మహేష్ గౌడ్, నాగదీప్ గౌడ్, అర్జున్, పాల్గొన్నారు.





మహా శివునికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ....

కుత్బుల్లాపూర్‌లో మహాశివరాత్రి వేడుకలు

- చిదానంద రూప...శివోహం... శివోహం...
- పలు శివాలయాలను సందర్శించుకుని ప్రత్యేక
- పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని పలు శివాలయాలలో నిర్వహించిన వేడుకల్లో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పాల్గొని ఆ నీలకంఠుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరాకారుడు, నీలకంఠుడు అయిన ఆ పరమేశ్వరుని కొలవడం ద్వారా మానసిక ప్రశాంతత లభించడమే కాకుండా కోరిన కోరికలు నెరవేరుతాయన్నారు.

అంగడిపేటలో...

132- జీడిమెట్ల డివిజన్ అంగడిపేటలోని శివాలయంలో నిర్వహించిన మహాశివరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ఎమ్మెల్యేతో పాటు 132 డివిజన్ బీఆర్ఎస్ నాయకులు కుంట సిద్ధిరాములు, జైపాల్ గౌడ్, అనిల్ గౌడ్, వినీత్, దీక్షితులు పంతులు, సమ్మయ్య నేత, నరేందర్ రెడ్డి, జగద్గిరిగుట్ట శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మెన్ వేణు యాదవ్ పాల్గొన్నారు.





మాణిక్య నగర్‌లో...

131 - కుత్బుల్లాపూర్ డివిజన్ మాణిక్య నగర్‌లోని కాశీ విశ్వేశ్వరాలయంలో నిర్వహించిన శివరాత్రి ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్‌తో కలిసి స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో 131 డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, నాయకులు కిషోర్ చారి, మహేష్, ఖలీల్, రమేష్, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ్ నగర్ - కాలనీలో...

125 - గాజుల రామారం డివిజన్ శ్రీరామ్ నగర్ - కాలనీలోని శ్రీ శివ మార్కండేయ స్వామి దేవస్థానం నందు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాశివరాత్రి పూజా కార్యక్రమాల్లో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాల్గొని శివ మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు. ఈ పూజా కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, జగన్, ఆలయ ధర్మకర్త రాజశేఖర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, సింగార మల్లేష్, మహేష్, సుజాత్ తదితరులు పాల్గొన్నారు.

సూరారం కాలనీ ద్వాదశ జ్యోతిర్లింగ దేవాలయంలో...

130- సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీలోని ద్వాదశ జ్యోతిర్లింగ దేవాలయంలో నిర్వహించిన మహాశివరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కుమ్మరి కృష్ణ, డివిజన్ సీనియర్ నాయకులు యూసుఫ్, పాల్గొన్నారు.

సూరారం శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో...

130-సుభాష్ నగర్ డివిజన్ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన మహాశివరాత్రి ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ పాల్గొని నిరాకారుడు, నీలకంఠుడు అయిన ఆ దేవదేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ముద్దాపురం మదన్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, గుబ్బల లక్ష్మీనారాయణ, మహేష్ గౌడ్, కూన రవీందర్ గౌడ్‌పాల్గొన్నారు.



సుభాష్ నగర్ కాశీ విశ్వేశ్వర దేవాలయంలో...

130-సుభాష్ నగర్ డివిజన్ సుభాష్ నగర్ నందుగల కాశీ విశ్వేశ్వర ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శివరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద గారు పాల్గొని ఆ గంగాధరుడైన మహాశివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బిజిలి సాంబయ్య, అడప శేషు, అనోక్, బిజిలి గోపి, బిజిలీ యువరాజ్, నదీమ్ రాయ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



శివాలయంలో ప్రత్యేక పూజలు



- వై.ఎఫ్.సి.ఏ. జంట నగరాల అధ్యక్షులు దంపనబోయిన శ్రీనివాస్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలని ఆధ్యాత్మికతతోనే శాంతి సమాజం నెలకొంటుందని వై.ఎఫ్.సి.ఏ.జంట నగరాల అధ్యక్షులు, కుత్బుల్లా పూర్ నియోజకవర్గం శెట్టిబలిజ సంఘం సలహాదారులు,సంఘ సేవకులు దంపనబోయిన శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గాజుల రామారం డివిజన్ మహదేవపురం ప్రాంతం సమీపంలోని చీకటిగుట్టలోని శ్రీ భక్త వీరాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో కొలువై ఉన్న శివాలయంలో ఆయనతోపాటు పలువురు సంఘ సేవకులు పాల్గొని ప్రత్యేకపూజలు చేశారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహకులు వెంకటరెడ్డి, సంఘ సేవకులు, బిల్డర్ రమేష్, ద్వారకా నగర్ జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

శివాలయాల్లో శివరాత్రి సందడి



- శివనామస్మరణతో మారుమ్రోగిన శివాలయాలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శుక్రవారం కుత్బుల్లాపూర్,గాజులరామారం,జంట సర్కిళ్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో గల శివాలయాలు విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. ఉదయం నుంచే శివాలయాలు భక్తుల తాకిడితో కిటకిటలాడిపోయాయి. శివనామ స్మరణతో మారు మ్రోగాయి..

రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలో...

మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గురుమూర్తి నగర్ లో గల శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి ఆలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుండే అభిషేకాలు జరగడంతో పాటు సాయంత్రం ఉపవాస దీక్ష ముగించుకుని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహా శివునికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఆంజనేయ శాస్త్రి, కమిటీ సభ్యులు ఓంకార్ రెడ్డి, నరసింహ, శ్రీనివాస్, స్థానికులు పాల్గొన్నారు.

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో..

మగ్దూమ్ నగర్ లోని శ్రీ శివ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి.స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్,స్థానికులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీవారి ఆలయ ప్రాంగణంలో గల భ్రమరాంబ మల్లికార్జున కేతమ్మ దేవాలయంలో ఆలయ చైర్మన్ జెకె.శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి వేడుకలకు పలు పార్టీలకు నాయకులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

గాజులరామారం డివిజన్ పరిధిలో...

శ్రీ రామ్ నగర్‌లోని శ్రీ మార్కండేయ దేవాలయంలో ఆలయ నిర్వాహకులు గుదే రాజశేఖర్ పద్మశాలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహాశివరాత్రి వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్, కార్పొరేటర్లు కొలుకుల జగన్, మంత్రి సత్యానారాయణ,అడ్వకేట్ ఎస్. కమలాకర్, బి.ఆర్.ఎస్.నాయకులు మునిపల్లి జనార్ధన్,రుద్ర అశోక్,సింగారం మల్లేష్,వేణు యాదవ్, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.



శివరాత్రి ప్రత్యేక పూజలో కొలన్



నవతెలంగాణ-తెలంగాణ

మహా శివరాత్రి పర్వదినం సందర్భముగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ దేవాలయాల్లో కాంగ్రెస్స పార్టీ అది నాయకుడు కొలను శ్రీనివాస్ రెడ్డి నిజాంపేట్ లోని సుప్రసిద్ధం అయిన అభయ ఆంజనేయ స్వామి దేవాలయ ధర్మకర్త గా సతి సమేతముగా తేజ శ్రీనివాస్ రెడ్డి తో పాటు పాల్గొని లింగ రూపంలో కొలువు తీరిన ఆ పరమ శివుడికి పంచామృతాలతో, చందన, కుంకుమ,విభూది, మారేడు దళాలతో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేయించారు. అలాగే కనక దుర్గమ్మ వారి దేవాలయం ఆలయ చైర్మన్ గా శ్రీనివాస్ రెడ్డి దంపతులు ఇరువురు అమ్మ వారికి పట్టు చీర ఒడి బియ్యం సమర్పించి కుంకుమ అర్చన చేయించి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం రాజీవ్ గృహకల్ప లో ఉమా మహేశ్వర దేవాలయము లో ఆలయ చైర్మెన్‌గా దేవాలయంలో లింగ రూప శివుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రతి గుడిలోను ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాసరెడ్డి దంపతులను శాలువాతో సత్కరించారు అర్చకులు అభిషేక జలాలతో ఆశీర్వదించారు. ఈ సందర్భం గా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆ పరమశివుని పూజించండి మీరు కోరిన కోరికలు ఆయన దివ్య ఆశీస్సులతో నెరవేరుస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు



- ఎమ్మెల్యే కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కూకట్‌పల్లి నియోజకవర్గంలో, వివిధ ఆలయాల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్పొరేటర్లు, జూపల్లి సత్యనారాయణ, పండాల సతీష్ గౌడ్, మందడి శ్రీనివాస్ రావు, ఆవుల రవీందర్ రెడ్డి, మాజీ పగుడాల బాబూరావు, కాలనీవాసులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి వేడుకలలో పాల్గొన్న కె.పి. విశాల్ గౌడ్ ...

కుత్బుల్లాపూర్: మహాశివరాత్రి సందర్భంగా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు శివాలయాలలో నిర్వహించి న పూజా కార్యక్రమాలకు, ఆలయ కమిటీల వారి ఆహ్వానం మేరకు, ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ కె.పి.విశాల్ గౌడ్ విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలను తెలియజేశారు. పరమశివుని ఆశీస్సులు కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పి వెంకటేష్, జిట్టా రామేశ్వర్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు విజయ్ కుమార్ జోషి, ప్రవీణ్ కుమార్ జోషి, శ్రీనివాసచార్యులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శనివారం | మార్చి 09, 2024 | www.navatelangana.com

సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి

- నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్



నవతెలంగాణ-బంజారాహిల్స్

కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవచూపాలని పలువురు కార్మికులు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నరసింహనికి వినతిపత్రాన్ని అందజేశారు. శుక్రవారం నిమ్స్ ఆస్పత్రిలో ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఎం.వెంకటేష్ ప్రధాన కార్యదర్శి ఇ.నరసింహులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవాన్ని ఒక్కరోజుకే పరిమితం చేయొద్దు

- ప్రముఖ వైద్యురాలు డా.మంజుల



నవతెలంగాణ-బంజారాహిల్స్

మహిళా దినోత్సవాన్ని ఒక్కరోజుకే పరిమితం చేయొద్దని ప్రముఖ వైద్యురాలు పద్మశ్రీ అవార్డు గ్రహీత డా.మంజుల అంఘని తెలిపారు.మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని వేగా శ్రీ డైమండ్స్ అండ్ జ్యూలరీస్‌లో 10 తేదీ నుంచి 18 వరకు కొనుగోలుపై ప్రత్యేక రాయితీలు ప్రకటిస్తూ నిర్వాహకులు నవీన్ కుమార్ వనమా, మనిదీప్ ఏచూరి,కళ్యాణ్ కుమార్ గోల్లలతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు.

మహిళా సాధికారతకు ప్రతి ఒక్కరూ కృషి చేద్దాం

- మహనీయుల ఆశయాలను సాకారం చేద్దాం -
- ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. పి.లక్ష్మీనారాయణ పిలుపు
- ఎంఎంటీటీసీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



నవతెలంగాణ-ఓయూ

మహిళల సమగ్ర అభివృద్ధి, సాధికారత కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.పి.లక్ష్మీ నారాయణ పిలుపునిచ్చారు. మహనీయులు గాంధీజీ, అం బేడ్కర్, సరోజినీ నాయుడు ఆశయాలను సాకారం చేయా లని అన్నారు. మహి ళలు వ్యక్తిగతంగానే కాకుండా దేశ నిర్మాణంలో భాగస్వాములు అయ్యేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఓయూ యూజీసీ-మాళ వీయ మిషన్ టీచర్ ట్రైనింగ్ సెంటర్-ఎంఎంటీటీసీలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ప్రొ. లక్ష్మీ నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. "వనితా వందనం" పేరుతో నిర్వ హించిన కార్యక్రమంలో "ఇన్వెస్ట్ ఇన్ విమెన్:యాక్సిలరేట్ ప్రోగ్రెస్" అంశంపై ప్రసంగించారు. మహిళలను ప్రోత్సహి ంచేందుకు యూనివర్సిటీ ఆధ్వ ర్యంలో అందరూ ఉమ్మడిగాకృషి చేయాలని సూచిం చా రు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, యూపీఎస్సీ సివిల్ సర్వీస్ ఫస్ట్ ర్యాంకర్ ఇషితా కిశోర్, చంద్రయాన్-3 ప్రయోగంలో కీలక భాగస్వామి రితూ కరిధాల్ శ్రీవాస్తవ, మొదటి మహిళా నావికా దళవార్ కమాండర్ ప్రేరణ ధియోస్థలి, గ్రూప్ కెప్టెన్ శాలిజాధామి, ఇండో-కెనడియన్ మ్యాథమెటిషియన్ సుజాత రామ్ దొరై, ఐబీఎస్ఏలో గోల్డ్ మెడల్ సాధించిన భారతీయ అంధుల క్రికెట్ జట్టు సభ్యులు, ఫిల్మ్ డైరెక్షన్ విభాగంలో మొదటిసారి ఆస్కార్ అవార్డు గ్రహీతగా నిలిచిన కార్తికి గోన్ సాల్వేస్, సామాజిక సేవ రంగంలో పద్మభూషణ్ అం దుకున్న సుధా మూర్తి వంటి వారిని విద్యార్థినులు, మహి ళలు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. గత విజ యాలను స్మరించుకుంటూనే భవిష్యత్తు లక్ష్యాల దిశగా బాటలు వేయాలని ప్రొ. లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. యూనివర్సిటీలోని అన్ని విభాగాల అధికారులు మహిళల అభ్యు న్నతికి పాటు పడాలని కార్యక్రమ నిర్వాహకురాలు ఎంఎంటీటీసీ డైరెక్టర్ ప్రొ. స్మితా. సి.పవార్ అన్నారు. విద్యారంగంలో మహిళలను అంకితభావంతో ప్రోత్సహిం చాలని సూచించారు. మహిళలు తమ ప్రతిభాపాటవా లను నిరూపించుకునే వాతా వరణం కల్పించాలన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా నేషనల్ ఇనిస టూట్ ఆఫ్ న్యూట్రిషన్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.హేమలత, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం ఇంఛార్జి వీసీ ప్రొ. ఎం.విజ్జులత, ప్రొ. ఎన్.వి.మాధురి, ఆక్స్ఫర్డ్ యూని వర్సిటీ ప్రెస్ ఇండియా మేనేజర్ ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ డాక్టర్ హేమా ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

పచ్చని చెట్లు అగ్నికి ఆహుతి

- అరుదైన " కేసియా జవానిక" వృక్షం నరికివేత
- పట్టించుకోని అధికారులు
- కనీసం అనుమతులు లేకుండా అడ్డగోలుగా పచ్చని చెట్లును నరికేస్తున్న వైనం





నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం పచ్చని చెట్లకు, ఆహ్లా దకమైన వాతావరణం నిలయం. అలాంటి విశ్వవిద్యాలయంలో గత నాలుగు సంవత్సరాల క్రితం " హెచ్ఎండిఏ " వారి సహకారంతో ఓయూలో సుమారు లక్షలాది మొక్కలు నాటారు. పలుచోట్ల " మియావాకి " విధానం ద్వారా చెట్లను గుంపులు గుంపులుగా నాటారు. దీనితో ఓయూకు మరింత పచ్చదనం వరించింది.

అనుమతులు లేకుండానే..అడ్డగోలుగా నరికివేత

ఇటీవలే ఓయూలో మొక్కలను వివిధ నిర్మాణాల వద్ద కనీస అనుమతులు లేకుండా ఇష్టానుసారం యథేచ్ఛగా నరికేయడం ఓయూలో ఆనవాయితీగా మారింది. నూతనంగా నిర్మిస్తున్న సెంటినరీ పైలాన్, నిర్మాణం వద్ద, ఓయూ నాన్ టీచింగ్ హోమ్ నుండి ఆంధ్ర మహిళాసభ వరకు లింక్ రోడ్డు నిర్మాణంలో భాగంగా సదరు గుత్తేదారుడు కనీస అనుమతి లేకుండా వృక్షాలు నరికి వేశారు. ఇక నూతన పరిపాలన భవన్ నిర్మాణం వద్ద కొన్ని వృక్షాలు తొలగించి ఇంకొంటికీ నిప్పు పెట్టి కాల్చేశారు.

అరుదైన కేసియా "జావానికా వృక్షాన్ని " ఆనవాళ్లు లేకుండా అంతమొందించారు.

ఇదే రోడ్డు నిర్మాణంలో భాగంగా ఉన్న " కేసియా జవానికా " అనే జాతికి చెందిన రాష్ట్రంలో ఉన్న ఏకైక వృక్షాన్ని కూడా ఆనవాళ్లు లేకుండా తొలగించారు. వాస్తవానికి ఈ వృక్షాన్ని ఒక వేళ తొలగించాల్సి ఉంటే కనీసం సంబంధిత విభాగం అనుమతి తీసుకోవాలి. ఇంకా వృక్షాల సంరక్షణ పట్ల చిత్తశుద్ధి ఉంటే" కేసియా జవానికా " ఇతరచోట అయిన రిప్లాంటేషన్ అయిన చేయాల్సి ఉండాలి. అలాంటిది తొలగించారు. కనీసం దీని సంరక్షణ ఓయూ వృక్షా శాస్త్ర విభాగం కృషి చేయక పోగా, సంరక్షణ చర్యలు చేపట్టాలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

సజీవ దహనం చేస్తున్నారు

ఇటు ఓయూ గ్రీన్ బెల్ట్ అటు జిల్లా ఆటవీశాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరితో ఓయూలో చెత్తని ఎత్తివేయాల్సి ఉన్న సదరు సిబ్బంది అధికారుల పర్యవేక్షణ కరువై చెట్ల పొదల్లో, చెట్ల సమూహాల వద్ద చెత్తను డంపు చేయటం ఒక ఎత్తు అయితే అలా డంపు చేసిన చెత్తను అక్కడే నిప్పు పెట్టి కాల్చేస్తున్నారు. ఇలా చేయటంతో అక్కడ ఉన్న వృక్షాలు, పలు మొక్కలు అగ్ని అహుతికి కాలి పోవడంతో పాటుగా కొన్ని వృక్షాలు ధ్వంసమవుతు న్నాయి. ఇది ఓయూ బహిరంగ ప్రదేశాల్లోనే కాక ఓయూ అటవీ ప్రాంతాల్లో అనుకోకుండా వ్యాపంచిన మంటల్లో వందలాది సం ఖ్యలో వృక్షాలు అర్ధ ఆయుష్‌తో తనువు చాలిస్తున్న దుస్థితి నెలకొంది. ఈ విషయంలో ఒకాసి జీహెచ్ఎంసీ అధికారులు ఓయూ మాజీ రిజిస్ట్రార్‌ను హెచ్చరించిన కనీసం స్పందించని దుస్థితి ఉందని పలువురు స్థానిక విద్యార్థులు తెలిపారు.







మహిళా హక్కుల కోసం ఉద్యమిద్దాం



- నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) పంజాగుట్ట

నవతెలంగాణ-బంజారాహిల్స్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8న పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రిలో సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీలు సంయుక్తంగా సభ నిర్వహిం చాయి. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఐద్వా నగర కార్యదర్శి కె.నాగలక్ష్మి, నిమ్స్ యూనియన్ అధ్యక్షులు ఎం.వెంక టేష్ లు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు 8గంటల పని దినం కోసం,కనీస వేతనాల కోసం, మెరుగైన పని పరిస్థితుల కోసం,ఓటు హక్కు కోసం వీరోచితంగా పోరాడి కొన్ని హక్కులు సాధించుకున్నారని ఆ పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ ప్రస్తుత సమస్యల పరిష్కారానికి పోరాడాలని వారు చెప్పారు. గతంలో అనేక పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను కూడా ప్రస్తుత పాలక వర్గాలు నీరు గార్చే పనిలో ఉన్నారని,8 గంటల పని స్థానంలో 12 గంటల పని విధానం తెస్తున్నారని,కార్మికులకు కనీస వేతనాలు లేవని,పెరిగుతున్న ధరలు ప్రజలకు పెను భారంగా మారాయని చెప్పారు.బేటీ బచావో అని చెప్తున్న బీజేపీ ప్రభుత్వంలో మహిళలపై దాడులు తీవ్రంగా పెరిగాయని చెప్పారు.బాధితుల పక్షాన ఉండాల్సిన పాలకులు నేరస్తులకే కొమ్ము కాస్తున్నారని విమర్శించారు. బడా కార్పొరేట్లకు లక్షల కోట్ల రాయితీలిస్తున్న కేంద్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలపై,గ్యాస్ పెట్రోల్,డీజిల్ ధరలు పెంచుతూ భారం మోపుతోందని, ఉన్న ఉద్యోగాలు కూడా ఊడగొడుతోందని కనుక రాబోయే రోజుల్లో కార్మికులు, మహిళలు అందరూ ఐక్యంగా సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని చెప్పారు.ఈ సభలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఇ.నర్సింహ, సీఐటీయూ నగర నాయకురాలు టి.యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ఫోన్ ట్యాపింగ్‌లపై విచారణ చేయండి

- పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేసిన న్యాయవాది అరుణ్ కుమార్



నవతెలంగాణ-బంజారాహిల్స్

తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఫోన్ టాపింగ్ లపై సమగ్ర విచారణ జరిపించాలని న్యాయవాది అరుణ్ కుమార్ పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం రాత్రి ఫిర్యాదు కాపీని పంజాగుట్ట పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శోభన్‌కు అందజేశారు. రాష్ట్రంలో జరిగిన ఫోన్ టాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి కేసీఆరే ప్రధాన నిందితుడని ఆయనను ఏ-1గా చేర్చి కేసును దర్యాప్తు చేయాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తీవ్రమైన రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు అప్పటి ముఖ్యమంత్రి పాల్పడ్డారని ఆరోపించారు. కేంద్ర హోంశాఖ ప్రత్యేక ఆదేశాలతో మాత్రమే ఫోన్ సంభాషణలు వినే అవకాశం ఉంటుందని అందుకు విరుద్ధంగా అధికారులపై ఒత్తిడి చేసి ఫోన్ చేయించారని మండిపడ్డారు. ఈ మొత్తం వ్యవహారం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ లబ్ధి కోసమే జరిగినందున తక్షణమే విచారణ ప్రారంభించి చట్టపరంగా ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ హయాంలో జరిగిన అన్ని అవినీతి అక్రమాలపై తాము న్యాయపరమైన పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో అసలు డిఆర్ఎస్ పార్టీని కనుమరుగవుతుందని ఆయన అన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'విష్' ఛానల్



మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర రెడ్డి..

నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'విష్ ఛానల్' పని చేస్తుందని బీజేపీ చేవెళ్ళ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ళ ప్రాంత ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు 'విష్' ఛానల్ వార ధిలా పని చేస్తుందన్నారు. ఒక ఎంపీగా నియోజక వర్గల్లోని ప్రజలందరిని కలవడం సాధ్యం కాకపోవచ్చని, స్థానికంగా ఉండే సర్పంచ్‌లకు ఆ వెసులుబాటు ఉంటుందనీ, ఆ లోటును పూడ్చేందుకే 'విష్' చానల్ ద్వారా ముందుకు వస్తున్నానని తెలిపారు. ఈ చానల్లో 'విష్ అన్నతో మన ముచ్చట' కార్యక్రమం ద్వారా ప్రతిరోజు ఉదయం 7:30 నుంచి 8:00 గంటల మధ్య ప్రజలు తమ సమస్యలను ఫోన్ ద్వారా చెప్పవచ్చన్నారు. సమస్యలు వినడానికి ఒక వేదిక కావాలని, ఆ వేదిక ఈ విష్ చానల్ అన్నారు. చేవెళ్ళ నియోజకవర్గంలో సగం హైదరాబాదు, సగం గ్రామీణ ప్రాంతం కలిసి ఉందన్నారు. నా దృష్టి ఎప్పుడూ విద్య, వైద్యంపైనే ఉంటుందని, రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ళ ప్రాంత అభివృద్ధి కోసమే రాజకీయాలలోకి వచ్చానని తెలిపారు.

తెలంగాణ భవన్‌లో మహిళా దినోత్సవ వేడుకలు

ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

తెలంగాణ భవన్‌లో శుక్రవారం మహిళా దినోత్సవ వేడుకలను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్ ముఖ్య అతిథగా పాల్గొన్నారు. పలువురు మహిళా నాయకులకు మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసారు.

సనత్ నగర్ పోలీస్ స్టేషన్‌లో



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

సనత్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ పురేంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళాపోలీస్ అధికారులు, సిబ్బందిని శాలువాలతో సత్కరించి, వారి సేవలను అభినందిస్తూ వారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్‌ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్



మహిళలపై లింగ వివక్షత పూర్తిగా సమిసిపోయే వరకు ప్రతి ఒక్క మహిళ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ భవన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక కార్పొరేటర్ నూన్ కవితరెడ్డి, సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్, స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులతో కలిసి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.

చలనశీలతలో మహిళల వేడుక







- స్త్రీలు ఏపనినైనా చేయగలరు డాక్టర్ కె.సి. వోహ్రా, ప్రాక్టీస్ ప్రొఫెసర్ ఎఐసీటీఈ-ఐఎన్ఏఈ విశిష్ట విజిటింగ్ ఫ్యాకల్టీ
- వైవిధ్యం లాభాలను తెస్తుంది : రెనాల్ట్ నిస్సాన్ టెక్‌కి చెందిన గాయత్రి కెంబురు
- స్త్రీలు తమను తాము నమ్ముకోవాలి : బీవీఆర్ఐటీ కళాశాల డాక్టర్ హెచ్ సుజన

నవతెలంగాణ-హైదరాబాద్

సైనిండియా, బీవీఆర్‌టీ కళాశాల నర్సాపూర్ క్యాంపస్‌లో బజాసైనిండియా-2024ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బజాసైనిండియా-2024కు చెందిన ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీ టీఈ) ఇండియన్ నేషనల్ అకాడెమీ ఆఫ్ ఇంజనీరింగ్ (ఐఎన్ఏఈ) విశిష్ట విజిటింగ్ ప్రొఫెసర్ అయిన డాక్టర్ వోహ్రా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ ఉమెన్ ఇన్ మొబిలిటీని జరుపుకోవడానికి ఇది ఒక సందర్భమని, మహిళలు రవాణాలో కొత్త ఆవిష్కరణలు చేస్తున్నారని, వారు మొబిలిటీ పరిశ్రమలో ముందంజలో ఉన్నారన్నారు. కమ్మిన్స్ ఇండియా అనే కంపెనీ నేడు కంపెనీలో 40శాతం మహిళల ప్రాతినిధ్యం కలిగి ఉందని ఈ సందర్భంగా తెలిపారు. పురుషుల కంటే మహిళలు ఎందుకు మెరుగ్గా పనిచేస్తారు అని అడిగారు ? అయనే సమాధానమిస్తూ ప్రసవ వేదనను భరిం చగలిగితే, వారు ఏదైనా పని చేయగలరని అతను చెప్పాడు. పురుషులకు సమానంగా స్త్రీలు శారీరకంగా మరియు పురుషుల కంటే మానసికంగా బలంగా ఉన్నారు అన్నారు. ఈ వేడుకల్లో ఆటోమొబైల్ పరిశ్రమలో అత్యంత నిష్ణాతులైన కొందరు మహిళలు పాల్గొన్నారు. వీరిలో శివాని పర్మార్, ముంబైకి చెందిన నేషనల్ ర్యాలీ డ్రైవర్‌బీ హీరో మోటో కార్ప్ నుండి ఖుషబు గుప్తా, రెనాల్ట్ నిస్సాన్ టెక్‌కి చెందిన గాయత్రి కెంబురుబీ డెట్రాయిట్ ఇంజనీరింగ్ ప్రొడక్ట్స్ నుండి ఎలంగేశ్వరిబీ గుణ్ణం లాస్య, సీనియర్ మేనేజర్ టాటా మోటార్స్ బీవర్ట్ కళాశాల డాక్టర్ హెచ్ సుజన బివిఆర్‌ఐటి కళాశాల డాక్టర్ హెచ్ సుజన మాట్లాడుతూ మహిళలు తమను తాము నమ్ముకోవాలని అన్నారు. హార్వర్డ్ సర్వే ప్రకారం, స్త్రీల కంటే పురుషులు తమను తాము ఎక్కువగా నమ్ముతారు అన్నారు. రెనాల్ట్ నిస్సాన్ టెక్‌కి చెందిన గాయత్రీ కెంబురు మాట్లాడుతూ తయారీ రంగం వంటి పురుషుల ఆధిపత్య పరిశ్రమలలో మహిళలు పనిచేయలేం నేది ప్రజల మైండ్ బ్లాక్ అని అన్నారు. ఇది ఇకపై పురుషుల ఆధిపత్య పరిశ్రమ కాదు అన్నారు. వియత్నాం జనాభాలో 62శాతం మంది మొబిలిటీ రంగంలో పనిచేస్తున్నారని ఆమె తెలిపారు. భారతదేశంలో 15 నుండి 20శాతం మాత్రమేనన్నారు. శ్రీ విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, బాలికల ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన 200 మందికి పైగా బాలికలు కొంతకాలం పాటు 10కి పైగా ఆల్-టెర్రైన్ ఆఫ్-రోడ్ వాహనాలను తయారు చేసి తమ సామర్థ్యాలను నిరూపించుకున్నారని టాటా మోటార్స్ సీనియర్ మేనేజర్ గుణ్ణం లాస్య అన్నారు.

పీఎంజే జ్యువెల్స్ ఆధ్వర్యంలో 'బ్లిస్ కలెక్షన్' ఆవిష్కరణ..

నవతెలంగాణ-బంజారాహిల్స్

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని హీరోయిన్స్ ఆఫ్ రియల్ లైఫ్ పీఎంజే జ్యువెలర్స్ 'బ్లిస్ కలెక్షన్'ను హైదరాబాద్‌లోని హిల్స్ ప్రాంతాల్లో (పిఎంజే), జ్యువెల్స్ ఫ్లాగ్‌షిప్ స్టోర్‌లో అద్భుతమైన కార్యక్రమాన్ని చిన్నపిల్లలతో మహి ళలతో ఉత్సాహంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉమెన్ ఆఫ్ బ్లిస్ అని పిలవబడే ఈ విశిష్టమైన మహిళల సమావేశం పిఎంజే,జ్యువెల్స్ బ్లిస్ కలెక్షన్‌ను వినూత్న ఆభరణాల శ్రేణిని ప్రారంభించిన సందర్భంగా వారికి యాంకర్ స్వప్న,సెల్ఫ్ ఫోర్స్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ లక్ష్మి, ఫైనాన్షియల్ కన్సల్టెంట్ స్వాతి,లూసిడ్ డయాగ్నోస్టిక్స్‌కు చెందిన డాక్టర్.సునీతలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ ట్రెండ్‌సెట్టింగ్ డిజైన్లతో, అసమానమైన కస్టమర్ సేవలతో, నాణ్యత- మన్నికకు వేదుకగా నిలిచిందని ఈ సందర్భంగా తెలిపారు. వివిధ రంగాల్లోని విశిష్ట మహిళలు, ఆయా రంగాల్లో అడ్డంకులను అధిగమించి నిజజీవితంలో విజేతులగా నిలిచారన్నారు. అలాంటి నిజీవిత తారల విశేషమైన సహ కారాన్ని గౌరవించడం కోసం అంకితం చేశారని, ఈ సత్కార కార్యక్రమం మీడియా ప్రముఖులు, వైద్యులు, ఐటీ నిపుణులు, వ్యా పార మహిళలు, న్యాయవాదులు తదితర విభాగాల్లో సామాజిక అడ్డంకులను చేధిస్తూ,మహిళల విజయాలను గుర్తించిందని, మహిళలు సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవడం, వృత్తి పరమైన ప్రదేశాల్లో వివక్షకు వ్యతిరేకంగా ప్రశ్నించడం, ప్రాముఖ్యతను చెప్పారు.మహిళ అవిశ్రాంత కృషి, అంకితభావాన్ని ప్రత్యేకంగా కొనియాడారు.



బోరబండలో మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

బోరబండలో మాజీ డిప్యూటీ మేయర్ ప్రస్తుత కార్పొ రేటర్ బాబా ఫసివుద్దీన్ సతీమణి హబీబా సుల్తానా ఆధ్వ ర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హిం చారు. స్థానిక తుర్రి బాజ్ ఖాన్ కమ్యూనిటీ హాల్లో స్థానిక మహిళలతో కలిసి వారు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కవిత, రేణుక, మహే శ్వరి ,రాధారెడ్డి, వహీదా,పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
11
శనివారం మార్చి 09, 2024 www.navatelangana.com



షాబాద్ పోలీస్ స్టేషన్ పోలీస్ ఇన్‌స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కాంతారెడ్డిని, కాంగ్రెస్ నాయకులు శుక్రవారం కలిసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. సన్మానించిన కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి, వడ్ల సత్యనారాయణ చారి, అత్తిలి శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి, రాజు గౌడ్, శంకరయ్య, భాస్కరాచారి, తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-షాబాద్

ఆర్టీసీ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-సిటీబ్యూరో

యావత్తు టీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 2013 పే స్కేల్ తర్వాత ఇప్పటివరకు 2 పేస్కేల్ లను అనేక సమస్యలను పరిష్కరించకుండా ఇబ్బంది పెట్టిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని సమస్యలు పరిష్కారం అవుతామని నమ్మి కాంగ్రెస్ పార్టీకి టీఎస్ఆర్టీసీ ఉద్యోగులు అండగా ఉండి గెలిపించుకొని సంతోష పడుతున్న సందర్భంలో ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టిన సమస్యలు ఒక్కటి కూడా నెరవేర్చ కపోవడంతో లియావత్ ఆర్టీసీ ఉద్యోగులు అనేక రకాలుగా ఆర్థికంగా, శారీరికంగా, మానసి కంగా ఇబ్బందులు గురవుతున్నారు. రేవంత్ రెడ్డి ఆర్టీసీ ఉద్యోగుల ప్రభుత్వంలో విలీన అపాయింటెడ్ డేట్ ప్రకటించాలని, పేస్కేలు వెంటనే చేయాలని, మాకు రావాల్సిన బకాయి డబ్బులు మొత్తం చెల్లించాలని అదేవిధంగా యూనియన్లను అనుమతిం చాలని ఎస్‌డబ్ల్యూసీ(ఐఎన్‌టీయూసీ) రాష్ట్ర సెక్రటరీ జనరల్ హనుమంతు ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రాజిరెడ్డి, అబ్రహం ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేశారు.

నగరం శిఖలో డబుల్ డెక్కర్ కారిడార్...

- జంట నగరాలు సహా అయిదు జిల్లాల ప్రజలకు ప్రయోజనం
- ఎన్‌హెచ్-44పై రూ.1,580 కోట్ల వ్యయంతో 5.320 కిలోమీటర్లు
- నేడు పనులకు శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

జంట నగరాలతో పాటు ఉత్తర తెలంగాణలోని అయిదు జిల్లాల ప్రజలు, వాహనదారుల ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుంబిగించింది. జాతీయ రహదారి (ఎన్‌హెచ్)-44పై దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న వాహనదారుల కష్టాలకు చరమగీతం పాడేందుకు రూ.1,580 కోట్ల వ్యయంతో చేపట్టనున్న 5.320 కిలోమీటర్ల మేర కారిడార్ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కండ్లకోయ జంక్షన్ సమీపంలో శనివారం శంకుస్థాపన చేయనున్నారు. ఈ ఎలివేటెడ్ కారిడార్‌పై తర్వాత మెట్రో మార్గాన్ని నిర్మించనున్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్‌తో పాటు మేడ్చల్-మల్కాజిగిరి, మెదక్, కామారెడ్డి, నిర్మల్-ఆదిలాబాద్ మీదుగా సాగే ఎన్‌హెచ్-44పైన జంట నగరాల్లో విపరీతమైన వాహన రద్దీతో నగర ప్రజలు, ప్రయాణికులు నిత్యం పలు అవస్థలు పడుతున్నారు. వారికి ఉపసమనం కల్గుతుంది. ఈ రకంగా నగరంలో తొలి డబుల్ డెక్కర్ కారిడార్‌కు శనివారం నాంది ప్రస్థానం ప్రారంభం కానుంది. 2019లో మల్కాజిగిరి ఎంపీగా ఎన్నికైన రేవంత్ రెడ్డి ఆ మరుక్షణం నుంచే ఈ విషయంపై ప్రత్యేక దష్టి సారించారు. సికింద్రాబాద్ ప్రాంతంలో రహదారుల విస్తరణ, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి రక్షణ శాఖ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు విజ్ఞప్తి చేశారు. ఆ తర్వాత ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించడంతో ఈ అంశంపై ఆయన ప్రత్యేక దష్టి సారించారు.

తగ్గనున్న ప్రమాదాలు, ట్రాఫిక్ ఇబ్బందులు

నిత్యం ట్రాఫిక్ రద్దీతో నగరంలోని వివిధ ప్రాంతాల ప్రజలు నిత్యం నానా అవస్థలు పడుతున్నారు. నిత్యం చోటుచేసుకుంటున్న రహదారి ప్రమాదాలతో పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు. మరికొందరు క్షతగాత్రులవుతున్నారు. అత్యవసర సమయాల్లో గమ్యాన్ని చేరుకోలేక ప్రయాణికులు తీవ్ర ఒత్తిడి, అసహనానికి గురవుతున్నారు. వాహన రద్దీతో గంటలకొద్ది ట్రాఫిక్ నిలిచిపోతుండడంతో ఇంధనానిని భారీగా వ్యయం అవుతోంది. అయితే ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంతో సమయం కలిసిరావడంతో పాటు ఇంధనంపై అయ్యే వ్యయంతోపాటు ప్రమాదాల సంఖ్య తగ్గిపోనుంది.

ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం ఇలా....

ఎన్‌హెచ్-44పై సికింద్రాబాద్‌లోని ప్యారడైజ్ జంక్షన్ నుంచి మొదలై తాడ్‌బండ్ జంక్షన్, బోయినపల్లి జంక్షన్ మీదుగా డెయిరీ ఫాం రోడ్డు వద్ద ముగుస్తుంది. ఈ మొత్తం కారిడార్ పొడవు 5.320 కిలోమీటర్లు. ఇందులో ఎలివేటెడ్ కారిడార్ 4.650 కిలోమీటర్లు ఉంటుంది. అండర్ గ్రౌండ్ టన్నెల్ 0.600 కి.మీ ఉంటుంది. మొత్తం 131 పియర్స్ (స్తంభాలు) ఉంటాయి. మొత్తం ఆరు వరుసల్లో ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తారు. ఎలివేటెడ్ కారిడార్‌పైకి రాకపోకలు సాగించేందుకు



వీలుగా బోయినపల్లి జంక్షన్ సమీపంలో ఇరువైపులా (0.248 కి.మీ. వద్ద), (0.475 కిలోమీటర్ వద్ద) రెండు చోట్ల ర్యాంపులు నిర్మిస్తారు. ఇది పూర్తయిన తర్వాత ఈ ఎలివేటెడ్ కారిడార్‌పై మెట్రో మార్గం నిర్మించనున్నారు. ఫలితంగా ఆ మార్గంలో ప్రయాణం మరింత క్షేమంగా, వేగంగా, సుఖవంతంగా సాగనుంది.

ముఖ్యాంశాలు....

- మొత్తం కారిడార్ పొడవు: 5.320 కి.మీ.
- ఎలివేటెడ్ కారిడార్ పొడవు: 4.650 కి.మీ.
- అండర్‌గ్రౌండ్ టన్నెల్: 0.600 కి.మీ.
- పియర్స్: 131
- అవసరమైన భూమి: 73.16 ఎకరాలు
- రక్షణ శాఖ భూమి: 55.85 ఎకరాలు
- ప్రైవేట్ ల్యాండ్: 8.41 ఎకరాలు
- అండర్‌గ్రౌండ్ టన్నెల్‌కు: 8.90 ఎకరాలు
- ప్రాజెక్టు వ్యయం: రూ.1,580 కోట్లు
- ప్రాజెక్టుతో ప్రయోజనాలు:
- జాతీయ రహదారి-44లో సికింద్రాబాద్‌తో పాటు ఆదిలాబాద్ వైపు జిల్లాల ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తీరుతాయి
- ఆదిలాబాద్ వైపు మెరుగైన ప్రయాణ సదుపాయం
- ఇంధనం మిగులుతో వాహననదారులకు తగ్గనున్న వ్యయం
- నగరం నుంచి ట్రాఫిక్ ఆటంకాలు లేకుండా ఓఆర్ ఆర్ వరకు చేరుకునే అవకాశం
- మేడ్చల్-మల్కాజిగిరి-మెదక్-కామారెడ్డి-నిజామాబాద్-నిర్మల్-ఆదిలాబాద్‌కు ప్రయాణికుల, సరకు రవాణా చేరవేత వేగంగా సాగుతుంది.

పెద్ద చెరువు, నల్ల చెరువు ఎస్టీపీలను ప్రారంభించనున్న సీఎం



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ మహా నగరంలో వంద శాతం మురుగు నీరు శుద్ధి చేసే లక్ష్యంతో చేపట్టిన ఎస్టీపీల ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన పెద్ద చెరువు, నల్లచెరువు మురుగు నీటి శుద్ధి కేంద్రాలను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శనివారం ప్రారంభించనున్నారు. వీటిలో పెద్ద చెరువు ఎస్టీపీని వర్చువల్‌గా ప్రారంభిస్తారు.

నగరంలో సీవరేజీ మాస్టర్ ప్లాన్ ఎస్టీపీల ప్రాజెక్టు ప్యాకేజీ-1లో భాగంగా నల్ల చెరువు ఎస్టీపీని నిర్మించారు. 86.5 ఎంఎల్డీలు సామర్థ్యంతో రూ. 119.80 కోట్లు ఖర్చుచేశారు. నాచారం, కంటోన్మెంట్, కాప్రా, బాబా నగర్, ఈఎస్ఐ, హెచ్ఎంటీ నగర్, హైకోర్టు కాలనీ, సేశాయి నగర్, ద్వారకా నగర్, కమలా నగర్, సౌత్ స్వరూప్ నగర్‌తోపాటు ఓల్డ్ రామంతాపూర్, అంబర్‌పేట్, ఉప్పల్ భగాయత్, ఆదిత్య హాస్పిటల్, ఐడీఏ ఉప్పల్, ఉప్పల్ స్టేడియం, మోడర్న్ బేకరీ రోడ్డు, ఉప్పల్, హబ్సిగూడ, శ్రీనివాస కాలనీ, విజయపురి కాలనీ వాసులకు ప్రయోజనం కల్గుతుంది. ఎస్టీపీ పరిధిలోని ప్రాంతంలో మురుగు నీరు శుద్ధి అవుతుంది. క్యాచ్ మెంట్ ఏరియాలోకి సీవరేజీ నీరు ప్రవాహం తగ్గుతుంది. ఇదిలావుండగా 17.50 ఎంఎల్డీల సామర్థ్యంతో రూ.45.67కోట్లు వ్యయంతో పెద్ద చెరువు ఎస్టీపీని పూర్తి చేశారు. దాంతో నాచారం, తార్నాక, మల్లాపూర్, తదితర ప్రాంతాల నుంచి నాలా ద్వారా వచ్చే మురుగు నీరు శుద్ధి అవుతుంది.

మురుగునీరు వంద శాతం శుద్ధి చేయడానికి వీలుగా ఎస్టీపీ

నగరంలో మురుగు నీటి వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకుంటోంది. హైదరాబాద్ అర్బన్ ఆగ్లోమెరేషన్ పరిధిలో ప్రస్తుతం రోజూ 1950 ఎంఎల్డీల మురుగు నీరు ఉత్పన్నమవుతోంది. ఇది జీహెచ్ఎంసీ ప్రాంతంలో 1650 ఎంఎల్డీలుగా ఉంది. ఇప్పటికే 25 ఎస్టీపీల ద్వారా 772 ఎంఎల్డీల మురుగు నీటిని (46 శాతం) శుద్ధి చేస్తున్నారు. మురుగు నీటిని వంద శాతం శుద్ధి చేయడానికి వీలుగా మరిన్ని ఎస్టీపీల ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. ఈ ప్రాజెక్టులో భాగంగా 3 ప్యాకేజీల్లో మొత్తం రూ.3866.41 కోట్ల వ్యయంతో 1259.50 ఎంఎల్డీల సామర్థ్యం గల 31 కొత్త మురుగు నీటి శుద్ధి కేంద్రాల (ఎస్టీపీ)ను జలమండలి 5 సర్కిళ్లలో నిర్మిస్తోంది. 2036 సంవత్సరం వరకు రాబోయే కాలంలో ఉత్పన్నమయ్యే మురుగును వీటి ద్వారా శుద్ధి చేస్తారు.

ఉద్యోగులపై హరీష్ రావు మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాం

జీవో 317 ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉద్యోగులపై హరీష్ రావు చేసిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని జీవో 317 ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం తెలిపింది. ఇటువంటి మాటలు అభ్యంతకరం ఆక్షేపనీయమంది. ఈ మేరకు ఆ సంఘం అధ్యక్షులు విజయకుమార్, ప్రధాన కార్యదర్శి దత్తాద్రి, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు శుక్రవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఉద్యోగస్తులు ఏసీ రూములలో కూర్చొని జీతాలు తీసుకుంటారని ఓ మీటింగ్‌లో హరీష్ రావు మాట్లాడడం సరికాదన్నారు. నెల నెల పని చేసి తీసుకునే జీతాలకు సంక్షేమ పథకాలతో ముడిపెట్టడం ఎంతవరకు సబబు అని వారు ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతులకు రైతుబంధు ఇస్తే తప్పు లేదని, రైతులకు రైతుబంధు ఇవ్వకుండా ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నారని హరీష్ రావు చేసిన వ్యాక్యాలు తీవ్ర ఆక్షేపణీయమని వారు తెలిపారు. సంక్షేమ పథకాలు వేరు.. నెల జీతం తీసుకునే ఉద్యోగులు వేరే అనే విషయం హరీష్ రావు మరిచారా అని వారు ప్రశ్నించా రు. వేతనా లు తీసుకునే ఉద్యోగులకు సంక్షేమ పథకాలతో ముడి పెట్టడం ఎంతవరకు సబబు హరీష్ రావుకే తెలియాలని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్ళేది ఉద్యోగులు, ఉపాధ్యాయులే అనే విషయాన్ని వారు గుర్తు చేశారు. తెలంగాణ కోసం సకల జనుల సమ్మెలో పాల్గొని పోరాటాలు జరిపి తెలంగాణ తేవడంలో కీలకంగా మారిన ఉద్యోగుల పట్ల ఈ విధంగా మాట్లాడడం సరికాదని వారు తెలిపారు.

విద్యాశాఖలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకులు

నవతెలంగాణ-సిటీబ్యూరో



టీఎన్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్యూకేషన్ డిపార్ట్‌మెంట్ హైదరాబాద్ జిల్లా ప్రెసిడెంట్ కె. ఆర్. రాజ్‌కుమార్, సెక్రటరీ ఎం. భాస్కర్, అసోసియేట్ ప్రెసిడెంట్ డేవిడ్, జాయింట్ సెక్రటరీ జయంతి రెడ్డి, ఈసీ ముజాహిద్, వారి కార్యవర్గం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఈవో ఆర్.రోహిణీ విచ్చేసి కేక్ కట్ చేసి.. మహిళ ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యాలయ ఏడీ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ జూపల్లి నర్సింగ్ రావు సమక్షంలో జాయింట్ సెక్రటరీ జయంతి రెడ్డి సంఘం మహిళ ప్రాథమిక సభ్యులతో పాటు మహిళా ఉద్యోగులందరినీ శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రజిత, కనీజ్, ఉమా, అనురాధ, విజయలక్ష్మి, సరళా రెడ్డి, ప్రవీణా, అజ్మత్, మంజు, శశరత్న, రాణి, శశికళ, గిరిజా, అరుణ, సుదేష్ణ, లావణ్య, గౌసియా రహీమ్, సౌజన్య, సుకన్య, సుజాత, శ్రీదేవి, జాన్సీ, శశి, సునిత, లక్ష్మి తదిరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited **LB Nagar Branch**, Hyderabad Dist is dealing with financing business in the course of business **Sri.Nenavath Narayana, S/o.Nenavath Harya & Smt.Narsinga Shyamala, W/o.Nenavath Narayana,** approached our client for finance and accepted to deposit their title deeds in respet of their property i.e. All that the piece and parcel of the open Plot.No.258 Southern Part of West Part, in Survey Nos.129, 130, 131 and 132, admeasuring 90.Sq.yards or equivalent to 75.24.Sq.mtrs, Situated at Almasguda Village, Balapur Revenue Mandal (Previously Saroornagar Mandal), Ranga Reddy District under Badangpet Municipality and Bounded as follows:-

NORTH: Plot No.258 Northern Part
SOUTH: 25 Wide Road
EAST: Plot No.258 Southern Part East Part, **WEST:** 25 Wide Road

towards security for the loan availed by them. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned **within 7 days** from the date of this publication or else our clinet will proceed with the transaction.

S.SRINIVAS RAO
A.SUPRIYA
Advocates
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad - 500 039 Cell: 9948104019

PUBLIC NOTICE

The general public hereby informed that **KURAKULA RAMESH S/O. KURKULA KRISHNA SWAMY** aged about 41years, Occ: Business, R/O.H.No.1-88, Rajbollaram Village, Medchal Mandal, Medchal-Malkajgiri Dist., has approached the Shriram Finance Ltd., **Medchal Branch**, Hyderabad., by put his documents by way of mortgage in respect of Schedule of Property to secure the Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim **within seven days**, failing which the loan amount shall be sanctioned to **KURAKULA RAMESH S/O.KURKULA KRISHNASWAMY** and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the Part and Parcel of the House No.1-40 Part, Tax Receipt No.4126, **dt.10.07.2020**, admeasuring 66.11 Square yards (Out of 206 Sq.Yds.,) with a plinth area of 200 Sq.ft., of ACC, situated at Rajbollaram Village, Grampanchayat, Medchal Mandal, Medchal-Malkajgiri Dist., and bounded by:

Boundaries of House No.1-40 Part

NORTH: 20' Wide Road
SOUTH: Open Place of Macha Sainath Goud.
EAST: 20' Wide Road
WEST: House of Macha Sabitha

R.VENKATESHWAR RAO
ADVOCATE
5-3-29, Near Ramlayam Temple, Kukatpally, Hyderabad – 72.
Cell.:9391093566, 8519985749

LOST OF SALE DEEDS

నేను S.వీరయ్య తండ్రి: S.భద్రయ్య R/o. 1-7-139/44, ఎస్.ఆర్.కె.నగర్, జమిస్తాన్‌పూర్, ముషీరాబాద్, హైదరాబాద్. గత 04-03-2024 రోజు న చిక్కడపల్లి నుండి R.T.C క్రాస్‌రోడ్ మార్గం మధ్యలో ఒరిజనల్ సేల్ డీడ్స్ నెం: 6401/2001 మరియు 6402/2001 డాక్యుమెంట్‌లు పోయినవి. నేను (S.వీరయ్య) మరియు ఎం.ఎ.గఫూర్ లు, ప్రతినిధులుగా సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (CITU) కోసం 2001లో కొనుగోలు చేయడం జరిగింది. ఎవరికైన దొరికిన చో క్రింది నెంబరకు తెలుపగలరు. నెం: 9490098026

PUBLIC NOTICE

It is hereby informed to the general public that, our client **A. Ravinder Reddy** filed O.S. No.5845/2023 on the file of the Hon'ble XIX Junior Civil Judge, City Civil Court at Hyderabad to declare him as successor of A. Krishna Reddy in respect of schedule property bearing H.No.17-1-40/C, LIGH, Santoshnagar, Hyderabad, bounded by:
North : Road
South : H.No.55/C
East : H.No.39/C
West : H.No.41/C

The Hon'ble Court has directed our client to issue public notice in the leading daily newspaper i.e. NAVA TELANGANA. The case is posted on 14-03-2024 and if anybody is having objection, they may appear before the undersigned on or before 14-03-2024, failing which, it is deemed that nobody is having objection and the case will be decided on merits according to law.

V.V. Narasimha Rao,
Advocate,
H.No.17-1-382/1/2, Opp: Focus Hospital, Nagarjuna Colony, Champapet, Hyderabad.

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited **L.B.Nagar Branch** Hyderabad Dist is dealing with financing business in the course of business **Sri.Yanamu Suresh Kumar, S/o.Sahadeva Sastry & Smt.Yanamu Padmavathi, W/o. Yanamu Suresh Kumar,** approached our client for finance and accepted to deposit their title deeds in respct of their property i.e. All that the Piece and parcel of Flat bearing No.305 in Third Floor, Block No.VIII, bearing Municipal No.1-1-404/305, (PTI No.1030108114) of **'PRAJAY NIVASA II'**, with a plint area of 530 Sq.feet, including common areas along with undivided share of land admeasuring 8.74 Sq.yards or 7.31 Sq.mtrs, out of Ac.3-00 Guntas, in Survey No.121, 122, 123 and 124, Situated at Mohan Nagar, Kothapet Village, Uppal Mandal, Ranga reddy Dist, under GHMC, L.B.nagar Circle and Bounded as follows:-

BOUNDARIES FOR ENTIRE LAND

NORTH: Survey No.124 & 114
SOUTH: Survey No.123
EAST: Road & Neighbours Land
WEST: Survey No.117

BOUNDARIES FOR FLAT

NORTH: Corridor and Open to Sky
SOUTH: Open to Sky
EAST: Flat No.304/VIII
WEST: Open to Sky

towards security for the loan availed by them. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned **within 7 days** from the date of this publication or else our clinet will proceed with the transaction.

S.SRINIVAS RAO
A.SUPRIYA
Advocates
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad - 500 039 Cell: 9948104019

IN THE COURT OF HON'BLE III ACJ CCC, AT: HYDERABAD
E.A.No.33 of 2024
in
E.P.No.4 of 2008
in
O.S.No.311 of 1999

Between:
D.Lakshmi Bai and others ...Petrs.Respts./DHs
Vs
D.Muthyalu (since deceased rep.by LRs R2 to R14) & other. ...Respts./Petrs./JDs

NOTICE

To
R-9).Mrs.M.Bhagyavathi, D/o late D.Muthyalu, W/o.Sri Eshwar, R/o: H.No.12-1-1609, Lalaguda, Secunderabad.
R-13.Mrs.Nagarani, D/o.Late D.Muthyalu, W/o.Sri.Krishna, R/o: H.No.1-1/2, Hanuman Nagar Main Road, Boduppal, Ghatkesar Mandal, R.R.District.

Take notice that the Petitioner has filed the above application i.e. IA 33/2024 to hear EP.No.4 of 2008 on date to date basis for disposal. The notices sent to you have been returned unserved. Now the Hon'ble Court doth orders you both to appear before the Court on **15-03-2024 by 10.30 A.M** and show cause, as to why the application should not be considered, failing which you will be set-exparte and the matter will be decided as per law.

//BY ORDER//
V Raghu,
Advocate,
4-1-750, JN Road, HYDERABAD-500001
C-9440051529

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT. AT: HAYATHNAGAR.
O.S.NO.171 OF 2024.

Between:
Ramana Burrey & another ...Plaintiffs
And
The Tahsildar Abdullapurmet Mandal & another ...Defendants

To,
All Concerned ...Defendant No.2

Please take notice that the Plaintiffs have filed the above suit against you and another, to declare them as the Legal Heirs of the deceased Burri Mallaiah @ Burrey Mallaiah, S/o.Burrey Rangaiah and consequently to declare them as absolute owners and peaceful possessors of the suit schedule property. The above suit is posted to **02-04-2024**. You are hereby summoned to appear before the Hon'ble Court **on 02-04-2024, at about 10.30 A.M.** either in person or through an Advocate, failing which the matter will be decided as per law. Hence this notice.

SCHEDULE PROPERTY

All that the land bearing Plot No.150 Eastern Part, admeasuring 156.5 Sq.yds., or 130.84 Sq.mtrs., in Sy.Nos.568, 569 and 576, situated at Pedda Amberpet Village, erstwhile under Hayathnagar Revenue Mandal, presently Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District and bounded by:

NORTH : Plot No.133
SOUTH : 30' Wide Road
EAST : Plot No.151
WEST : Plot No.150 West Part

(BY ORDER OF THE COURT)
M/s.HEMANTH PRAVEEN KUMAR
Advocate & Associates
Plot No.71, Raghavendra Nagar, Hayathnagar, Hyderabad
Counsel for the Plaintiffs.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI
G.W.O.P.No.1 OF 2024

BETWEEN:
Master Bangla Srihan Reddy.Rep. by mother and natural guardian Smt. Bangla Shirisha, W/o.Late. Anil Kumar Reddy, ...PETITIONER
AND
1. Cheeraboina Kartheek
2. All Concerned ...RESPONDENTS

To
All Concerned, Telangana

Take notice that the above named plaintiff filed the above suit for alienation of minor's share (2) of the petition schedule property against Respondent No.1 & All Concerned. The above said suit stands posted on **26-03-2024**. If any person/s is/are having got any objections for alienation of petition schedule property to the Respondent No.1, he/she/they may enter their appearance personally or through duly instructed counsel **on 26-03-2024 at 10:30 A.M** in the above designated Court.

Therefore make it convenient to attend the court on the said date and time before the Hon'ble Court. In the event of your failure to appear before the designated court on the said date and time, the matter will be heard and appropriate orders will be passed by the Hon'ble court in accordance with law.

//By Order of the Hon'ble Court//
V.LINGASWAMY,
ADVOCATE
R/o: Plot No.37, Road No.8, Mythripuram Colony, Karmanghat, Ranga Reddy District- 500079.
Cell No.9848389497
Counsel for the plaintiff

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT JADCHERLA
I.A.No. OF 2021
IN
O.S.No.38 of 2018

Between:
Pathlavath Deepla ...Petitioner/Plaintiff
And
M.Surender Reddy and Others ...Respondents/Impleading as Defendants 4 to 7.

NOTICE

To
R-4/D-4 D.Thiruipal Naik S/o Bheema Naik aged 73years,Occ;Retired Govt.Employee,R/o.Plot.No 101.Sainagar Apts.,Prakashnagar,Begumpet,Hyderabad-500003.

WHEREAS the above named petitioner had instituted a petition for Cancellation of Regd.Sale Deed of the suit schedule properties against you as Respondent No.4/Proposed Defendant No.4 and the same is coming for your appearance on 20-03-2024 and same is pending before the above said court.Therefore you are here by directed to appear before the above said Hon'ble Court on 20-03-2024 at 10.30 A.M.in person or through Pleader.Other wise the matter will be decided as ex-parte in absence of you.

(BY ORDER OF THE COURT)
DHANALA THIRUPATHI
Advocate-Notary,
JADCHERLA,
MAHABUBNAGAR Dist.
Cell:9440296189

IN THE COURT OF THE XI ADDL CHIEF JUDGE COURT, CITY CIVIL COURT, AT: HYDERABAD.
C.MA.No.12 OF 2023

BETWEEN:
M/S.SRI RAM MANDAL COMMITTEE Reg.Society with Registrar of Societies, Hyderabad, Vide No.164/2/2003, Dated 10.11.2003, with Registrar Office at 13-5-190, Amalapur, Karwan, Hyderabad.Rept. by its General Secretary, Sri.Ashok Rao Jagtap, S/o.Sri.Kishan Rao Jagtap, **...APPELLANT/ PLAINTIFF**
AND
Sri Thakur Ajit Singh, & Another ...RESPONDENTS /DEFENDANTS

NOTICE

To,
1.Sri.J. Mahender S/o.J.Venkatesham, Aged about 55 years, Occ: Business, R/o.H.No.13-5-565, Malaimet, Karwan, Hyderabad-500 067.T.S. **...RESPONDENT /DEFENDANT No.2**

Please take Notice that the above said Appellants/Plaintiffs have filed an Appeal Suit against you on the file of **Hon'ble XI Addlchief judge court, Civil Court, Hyderabad vide C.M.A.No.12/2023,** being aggri eved by the Order and decree in I.A.No 551/2021 in OS No.3827/2021 The said Appeal is posted on **26.03.2024** for your appearance. Please be present in the court on the above said date either in person or through your authorized representative at **10.30.A.M. on 26.03.2024**, failing which, the Hon'ble Court shall pass appropriate orders placing you exparte.

//BY THE ORDER OF THE COURT//
SRI.B.GOPAL KRISHNA
K.SANDEEP,
ADVOCATES.
H.No:3-6-145/9/1/2, First Floor, Street No.17, Himayathnagar, Cell : 9849054599,9014703889

IN THE COURT OF THE I SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD.
S.O.P.No.24 OF 2024

Between:
Pabbiseety Srinivas ...Petitioner
And
Cameo Corporate Services Limited & Others ...Respondents

NOTICE

To
1.Cameo Corporate Services Limited, Subramanian Building,1, Club House Road Rep by its authorized signature Chennai, Tamil Nadu-600002.
1.L.G. Balakrishnan & Bros Ltd, (Incorporated under the Companies Act, 1913) Regd Office: 6/16/13, Krishnarayapuram Road, Ganapathy, Coimbatore-641 006.
3.All Concerned

Please take Notice that the above said Petitioners had filed an Original Petition under Section 372 of the Indian Succession Act, 1925 for grant of Succession Certificate in respect savings bank account and investments of Late Sri.:P S Adi Lakshmi Narayana against you on the file of **Hon'ble I Senior Civil Judge, City Civil Court, Hyderabad vide S.O.P.No:24/2024** The said Petition is posted **on 03.04.2024** for your appearance. Please be present in the court on the above said date either in person or through your authorized representative **at 10.30 A.M. on 03.04.2024**, failing which, the Hon'ble Court shall pass appropriate orders placing you exparte.

//BY THE ORDER OF THE COURT//
SRI.B.GOPAL KRISHNA,
K.SANDEEP,
ADVOCATES.
H.No:3-6-145/9/1/2, First Floor, Street No.17, Himayathnagar, Cell : 9246888669, 9014703889

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited **L.B.Nagar Branch** Hyderabad Dist is dealing with financing business in the course of business **Sri.Dandla Venkatesh, S/o.D.Komuraiah,** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e. All that the Plot No.48 A Part, admeasuring 65.5 Sq.yards or 55 Sq.mtrs, (Out of 260 Sq.yards), in Survey Nos.206, Situated at Dayara Village, Gram panchayat Keesara, Keesara Mandal, Medchal Malkajgiri District and Bounded as follows:-

NORTH :25 Wide Road
SOUTH : Existing Plots
EAST : Plot No.48
WEST : Plot No.48 A Part

towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned **within 7 days** from the date of this publication or else our clinet will proceed with the transaction.

S.SRINIVAS RAO
A.SUPRIYA
Advocates
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad - 500 039 Cell: 9948104019

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT. AT: HAYATHNAGAR.
O.S.NO. 81 OF 2020.

Between:
Iqbal unnisa & others rep.by their G.P.A.Holder V.Krishna ...Plaintiffs
AND
Tahsildar Abdullapurmet &another ...Defendants

To,
All Concerned ...Defendant No.2

Please take notice that the Plaintiffs have filed the above suit against the Defendants herein to declare them as the oners of suit schedule property being the legal heirs of deceased Syed Abdul Mohi, S/o.Late Syed Akram Ali and consequently to declare them as the legal heirs of **Late Syed Abdul Mohi, S/o.Late SyedAkramAli** The above suit is posted to **18-03-2024.** You are hereby summoned to appear before the Hon'ble Court on **18-03-2024, at about 10.30 A.M.** either in person or through an Advocate, failing which the matter will be decided as per law.Hence this notice.

SCHEDULE OF PROPERTY

ALL THAT PIECE AND PARCEL of the open land bearing Plot No. 235/2, admeasuring 250 Sq.Yards or 209.02 Sq.Mtrs., in Survey Nos .172 (P), 190 (P), 191 (P) and 195, Situated at Taramathipet Revenue Village, Abdullapurmet Mandal, Ranga Reddy District, and bounded by:

NORTH: Plot No.236,
SOUTH: Neighbour's Land,
EAST: Plots No.264 and 264/1,
WEST:30' Wide Road.

(BY ORDER OF THE COURT)
M/s.HEMANTH PRAVEEN KUMAR
Advocate & Associates
Plot No.71, Raghavendra Nagar, Hayathnagar, Hyderabad
Counsel for the Plaintiffs.

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: RAJENDRA NAGAR
O.S.No.56 OF 2024

BETWEEN:
Jarupula Shankar ...Plaintiff
And
[1] The Tahasildar, Shamshabad Mandal
[2] All Concerned ...Defendants

NOTICE/SUMMONS

To,
D-2 All Concerned,

Please take notice that the above named Plaintiff filed a suit for Declaration to declare the plaintiff as sole legal heir/surviving legal representative of late Jarupula Andya, S/o.Badya &Jarupula Selvi, W/o.Badya in respect of the below mentioned schedule property who died intestate on **09-06-2001 & 06-08-2015** respectively and if anybody is having any objection to whom so ever it may concern and the above said suit is posted on **27-03-2024 at 10:30 AM** for Appearance and answers if any.

Therefore I, hereby requested you to appear in the above said suit proceedings in O.S.No.56 of 2024 either in person or through an advocate **on 27-03-2024 at 10:30 A.M.** before the above Hon'ble Court, otherwise the matter will be decided in your absence as per law.

SCHEDULE OF PROPERTY

Immovable property of agricultural land for an extent of Ac.0-36 Guntas in Survey No. 76/E, situated at Madanapalle Village, Shamshabad Mandal, Ranga Reddy District, Telangana State, with in the following boundaries; **North:** Land inSurvey No.76, **South:** Road, **East :** Land in Survey No.76/Part, **West :** Land in Survey No.82 and Madanapalle Tanda

//BY ORDER OF THE COURT//
Sd/-
K. Venkateswara Rao,
Advocate Associates,
Off: 5-5-35/190, Prashanth Nagar, Kukatpally, Hyderabad-500072
Contact No.9642375369

ప్రతి ఒక్కరు మహిళలను గౌరవించాలి

- చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సీతయ్య



నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రతి ఒక్కరూ మహిళలను ప్రత్యేకంగా గౌరవించాలని చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సీతయ్య తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో మహిళా సిబ్బందికి అవార్డులు ప్రధానం చేసి సన్మానించారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలకు సమానంగా రాణించాలన్నారు. ప్రతి ఒక్కరు మహిళలను గౌరవిం చాలని వారిని చులకనగా చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఒంటరి మహిళకు ఫ్రూట్స్ బండి అందజేత



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఒంటరి మహిళకు సెవెన్ రేస్ ఫౌండేషన్ సీఈఓ డాక్టర్ సారా ఫ్రూట్స్ బండిని అందజేశారు. ఈ సందర్భంగా సారా మాట్లాడుతూ సింగరేణి కాలనీకి చెందిన ఒంటరి మహిళ మంగ తనను సంప్రది ంచడంతో బతుకుదెరువు కోసం ఉమెన్స్ డే సందర్భంగా ఫ్రూట్స్‌తో పాటు బండిని కూడా అందజేసినట్టు తెలిపారు. ఈ బండి ద్వారా మంగ తన ఫ్యామిలీని పోషించుకుం టారని తెలిపారు. పేదలకు సహాయం చేస్తూనే ఉంటాననీ, భవిష్యత్‌లో మరింత సహాయ సహకారాలు అందిస్తానని సారా పేర్కొన్నారు.

డీఎస్సీతో పాటు టెట్ పరీక్ష నిర్వహించాలి



- డీఎస్సీ టీచర్ పోస్టులు 24 వేలకు పెంచి భర్తీ చేయాలి
- 11న ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద భారీ ధర్నా
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య

నవతెలంగాణ-ముషీరాబాద్

డీఎస్సీ తో పాటు టెట్ పరీక్ష నిర్వహించాలని టీచర్ పోస్టులు 24 వేలకు పెంచి భర్తీ చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు 11న ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద భారీ ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. శుక్రవారం విద్యానగర్ బీసీ భవన్ లో నిరుద్యోగ జేఏసీ చైర్మెన్ నీలా వెంకటేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎంపీ ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ.. టెట్ డీఎస్సీ నోటిఫికేషన్ ఒకేసారి వేయడానికి ప్రభుత్వానికి అభ్యంతరాలు ఏమిటి అని ప్రశ్నించారు. టెట్ పాస్ కాకపోతే డీఎస్సీకి అర్హత లేదు టెట్ నిర్వహించి ఆరు నెలలు గడిచింది గత టెట్ పరీక్షలో 10 శాతం మంది పాసయ్యారు. 90 శాతం మంది ఫెయిలయ్యారని తెలిపారు. ఇప్పుడు టెట్ రాసి పాస్ అయితే ప్రమోషన్ అర్హత పొందుతారు. టెట్ వేయడం వలన ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. బీఈడీ, డీఈడీ పాసైన నిరుద్యోగులు టెట్ నిర్వహించక పోవడంతో తీవ్ర ఆగ్రహం అసంతృప్తితో ఉన్నారు. ఒక అవకాశం కోల్పోతామని నిరుద్యోగులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని తెలిపారు. వెంటనే టెట్ నోటిఫికేషన్ వేయాలని విజ్ఞప్తి చేశారు. డీఎస్సీ టీచర్ పోస్టులు 24 వేలకు పెంచి భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో 25, 000 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పీఆర్సీ కమిటీ రిపోర్టులో పేర్కొందన్నారు. డీఎస్సీతో పాటు టెట్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు నందగోపాల్, సుధాకర్, రాజేందర్, రాజ్ కుమార్, ఉదయ్, వంశీకృష్ణ, జయంతి, తదితరులు పాల్గొన్నారు

పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి



నవతెలంగాణ-బంజారా హిల్స్

సూర్యోదయానికి ముందే మహా నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్న పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేని వని అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో వక్తలు కొనియాడారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ లో జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న మహిళ కార్మి కుల కోసం వేడుకలను నిర్వహించారు. కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, సీనియర్ నాయ కులు చిన్న శ్రీశైలం యాదవ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని మహిళా కార్మికులను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ... సుమారు కోటి మందికి పైగా నివాసముంటున్న మహా నగరాన్ని మహిళా కార్మికులు అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారన్నారు.

నేటికీ క్రైస్తవులు, మైనార్టీలపై

దాడులు ఆందోళనకరం

- దాడులకు పాల్పడుతున్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి
- 'మత మార్పిడి నిరోధక బిల్లును' రద్దు చేయాలి
- 'దళిత క్రైస్తవులకు' ఎస్సీహెూదా కల్పించాలి
- క్రిస్టియన్ డెమొక్రెటిక్ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో 'క్రైస్తవుల సమస్యలు - రాజ్యాంగ పరిష్కారం' అంశంపై సదస్సు



నవతెలంగాణ-సిటీబ్యూరో

దేశ పౌరులందరికీ స్వేచ్ఛ సమానత్వం, న్యాయం రాజ్యాంగంలో పొందపర్చినా నేటికి అమలు కావడం లేదని తెలిపారు. క్రిస్టియన్ డెమొక్రెటిక్ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో 'క్రైస్తవుల సమస్యలు - రాజ్యాంగ పరిష్కారం' అంశంపై సదస్సును నిర్వహించారు. శుక్రవారం సికింద్రాబాద్‌లోని అమృతవాణి భవనంలో నిర్వహించిన ఈ సదస్సులో ప్రొఫెసర్ పీ.యల్.విశ్వేశ్వరరావు, సీపీఐ(ఎం) తెలంగాణ స్టేట్ సెక్రటేరియల్ మెంబర్ యం.డీ.అబ్బాస్, సీపీఐ తెలంగాణ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కే.ఏసురత్నంతోపాటు అధ్యక్షులు పీ.ఎం.మెల్కి సెదెక్, ఉపాధ్యక్షులు టీ.సీ.క్రిస్టఫర్ సుధాకర్, కోఆర్డినేటర్‌లు డా.ఎస్.అబ్రహాం, పీ.హెచ్. లారెన్స్, సికింద్రాబాద్ సీఎస్ఐ క్రైస్ట్ చర్చ్ రెవ. రాజేశ్వర్ సాలోమెన్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 75సంవత్సరాల స్వతంత్ర భారత దేశంలో నేటికీ ప్రాథమిక హక్కులు అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అందరూ కలసిమెలసి జీవిస్తున్నా కానీ గత కొన్ని సంవత్సరాలుగా కొన్ని సంస్థలకు చెందిన కొంతమంది మతోన్మాదులు క్రైస్తవులు, మైనార్టీలపై దాడులకు పాల్పడుతున్నారని, అవి నానాటికీ పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దాడులకు పాల్పడుతున్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోకుండా కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు 'మత మార్పిడి నిరోధక బిల్లును' అమలు చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధ కాదా అని ప్రశ్నించారు. క్రైస్తవ మతంలోకి మారిన షెడ్యూల్డ్ కులాల (ఎస్‌సీ)కు 'దళిత క్రైస్తవులు' ఎస్సీహెూదా కల్పించాలని ఎన్నో ఏండ్లుగా డిమాండ్ చేస్తున్నా పట్టించుకోవడం లేదని గుర్తు చేశారు. పార్లమెంట్‌లో చట్ట సవరణ ద్వారా ఎస్సీ హెూదాను కల్పించాలని డిమాండ్ చేస్తున్నా ఇంత వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. దేశ వ్యాప్తంగా క్రైస్తవులపై జరుగుతున్న దాడులను చట్టపరంగా అరికట్టాలని, మతమార్పిడి నిరోధక బిల్లును వెంటనే ఉపసంహరించాలని ఈ సదస్సు ద్వారా డిమాండ్ చేశారు. .రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఆయా రాజకీయ పార్టీలు మానిఫెస్టోలో 'దళిత క్రైస్తవ రిజర్వేషన్ బిల్లు' అంశాన్ని చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆమ్‌ఆద్మీపార్టీ డాక్టర్ సాలోమన్ రాజ్, సమాజ్‌వారి పార్టీ రవిచంద్ర, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పీ.స్వర్ణకుమారి, కోఆర్డినేటర్లు యం.నిరీక్షణ, కురేష్, ఇ.అల్బర్ట్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.



మహిళలు ధృఢంగా ఉండాలి

- సినీ నటి కుషిత కల్లపు



నవతెలంగాణ-సిటీబ్యూరో

మహిళలు దఢంగా ఉంటేనే సమాజం కూడా ధృఢంగా ఉంటుందని సినీ నటి కుషిత కల్లపు తెలిపారు. కొండాపూర్‌లోని అపోలో క్రెడిల్‌లో 'స్ట్రాంగ్ ఉమెన్ స్ట్రాంగ్ భారత్' థీమ్తో శుక్రవారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆమె మాట్లాడారు. మహిళలు కుటుంబం పట్ల ఎంత శ్రద్ధ వహిస్తారో.. అంతే శ్రద్ధ తమ పట్ల వహించాలన్నారు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయాలన్నారు. ఎప్పటికప్పుడు చెకప్ చేయించుకోవాలని చెప్పారు. వైద్యుల సలహాలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అపోలో క్రెడిల్ ప్రసూతి, గైనకాలజిస్టులు డాక్టర్ సుధా మాధురి, డాక్టర్ వంగల్లు పద్మిని శిల్ప, అపోలో క్రెడిల్ అండ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ ఫీటల్ మెడిసిన్ డాక్టర్ శ్వేతా సికర్వార్, కోబ్‌స్టెట్రిషియన్, గైనకాలజిస్ట్ డాక్టర్ హారికారెడ్డి, డాక్టర్ నందిని, తదితరులు పాల్గొన్నారు.



బంజారాహిల్స్‌లోని బ్రహ్మకుమారిస్‌లో మహాశివరాత్రి దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఐటీ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జెఎస్ రంజన్ ప్రముఖులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. బ్రహ్మకుమారిస్ సేవలు అపూర్వమన్నారు. యోగా ద్వారా ప్రశాంతత మానసిక ఒత్తిడిని అధిగమించి జ్ఞాపకశక్తిని పెంపొందించుకోవచ్చని తెలిపారు.

నవతెలంగాణ-బంజారా హిల్స్

11 నుంచి కుష్ఠు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

కుష్ఠు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కింగ్ కోఠి క్లస్టర్ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ పద్మజ అన్నారు. కోఠిలోని ఆర్ఎఫ్‌టీసీ యూపీహెచ్‌సీ ఆవరణలో ఈ నెల 11 నుంచి 24 వరకు నిర్వహించనున్న జాతీయ కుష్ఠు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కుష్ఠు వ్యాధి గ్రస్తుల గుర్తింపు సర్వే 14 రోజుల లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్- 2024 బ్రోచర్ ఆమె ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. స్పర్శలేని గోధుమ రంగు మచ్చలు, కాళ్లు, చేతులలో తిమ్మిర్లు, మొద్దు బారి ఉన్నట్లయితే కుష్ఠు వ్యాధిగా భావించి ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించాలని పిలుపునిచ్చారు. కింగ్ కోఠి క్లస్టర్ పరిధిలోని ఆరు యూపీహెచ్‌సి, 13 బస్తీ దవాఖానాలకు చెందిన ఏఎన్ఎంలు, ఆశావర్కర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్ రెడ్డి, డీపీఎంవో శ్రీనివాస్ రెడ్డి, పిహెచ్ఎన్‌లు విజయమ్మ, యేసులత, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నాంపల్లి ప్రభుత్వ రైల్వే పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ బి.ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు యమునా, ప్రణీత, భాగ్య, కళ్యాణిలకు పూలబొకే అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాయికుమార్, నరసింహారావు ,కోటేశ్వరరావు ,శ్రీనివాస్, ప్రభాకర్, నర్సింగ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

రజాకార్ సినిమా రిలీజ్ ఆపాలి

- హైకోర్టులో పిల్ దాఖలు చేసిన ఏపీసీఆర్

APCR
Telangana State

నవతెలంగాణ-ధూల్‌పేట్

హైదరాబాద్ నిశబ్ద మారణహెూమం ట్యాగ్ లైన్‌తో మార్చి 15న రిలీజ్ కాబోతున్న రజాకార్ సినిమా విడుదలను ఆపాలంటూ ఏపీసీఆర్ (అసోంయేషన్ ఫర్ సివిల్ రైట్స్) సంస్థ హైకోర్టులో పిల్ దాఖలు చేసింది. ఈ సినిమా రెండు మత వర్గాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టేలా ఉందని, సమాజాన్ని విచ్ఛిన్నం చేసే కంటెంట్ ఉందని ఏపీసీఆర్ సెక్రటరీ నదీమ్ ఆరోపించారు. తెలంగాణలో ఉన్న గంగా-జమునా తహెజీబ్ కు ఈ సినిమా తీవ్ర విఘాతం కలిగిస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే రజాకార్ సినిమా రిలీజ్ ఆపాలన్నారు.



హిందీ ప్రచార సభ హైదరాబాద్ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాలలో విశేష ప్రతిభ ప్రదర్శిస్తున్న మహిళా ప్రముఖులను ఘనంగా సత్కరించారు. హిందీ ప్రచార సభ హైదరాబాద్ అధ్యక్షులు ఎస్.గైబువల్లి, ప్రముఖ న్యాయవాదులు జె.వెంకటరామ్, నర్సింహరెడ్డి, మహాపాత్రుడు, మిలింద్ ప్రకాశన్ పబ్లిషర్స్ అధినేత శృతికాంత్ భారతి, మహిళా ప్రముఖులు నీల మహంతి, విజయ, మాధురి, తెలంగాణ హిందీ ప్రచార సభ అధ్యక్షులు రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

అన్ని రంగాల్లో మహిళలు మార్గదర్శులుగా రాణించాలి



- సీఎస్ డాక్టర్ నరాల వరలక్ష్మి

నవతెలంగాణ-హిమాయత్ నగర్

అన్ని రంగాల్లో మహిళలు మార్గదర్శులుగా రాణించాలని సీఎస్ డాక్టర్ నరాల వరలక్ష్మి సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇన్స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రెటరీస్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో శుక్రవారం 'మార్గదర్శి-మహిళా సాధికారత' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు విద్యా, ఆర్థిక, వ్యాపార, నైపుణ్యాభివృద్ధి, వ్యవసాయం వంటి అనేక రంగాలలో అత్యద్భుతంగా రాణిస్తూ దేశ ప్రగతి, ఆర్థికాభివృద్ధిలో భాగస్వాములుగా నిలుస్తున్నారన్నారు. మహిళల అభివృద్ధికై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, బ్యాంకులు మహిళల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా రూపొందించిన వివిధ ఫైనాన్స్ స్కీమ్స్‌ను ఉపయోగించుకొని వివిధ రంగాలలో ఎలా రాణించాలో ఈ సదస్సులో మహిళలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. మహిళలు తలచుకుంటే సాధించలేనిదంటూ ఏమీ ఉండదని, మహిళ లు ఇంటికే పరిమితం కాకుండా, తమ అభిరుచికి అనుగుణంగా వివిధ రంగాల్లో అడుగు వేసి, మహిళలు మార్గదర్శులుగా రాణించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సులర్, ప్రొఫెసర్ విజ్జులత, ఐసీఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ లక్ష్మీనారాయణ గుప్తా, సభ్యులు వెంకట రమణ, మహాదేవ్, లలితాదేవి, తదితరులు పాల్గొన్నారు.

ఏఐసీసీ లీగల్ సెల్ కో-ఆర్డినేటర్‌గా

చల్లా దామోదర్‌రెడ్డి నియామకం



నవతెలంగాణ-అంబర్‌పేట

ఏఐసీసీ లీగల్ సెల్ జాతీయ కో-ఆర్డి నేటర్‌గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, హైకోర్టు న్యాయవాది చల్లా దామోదర్‌రెడ్డి నియమితుల య్యారు. ఆయన నియామకాన్ని ఏఐసీసీ జాతీయ కార్యదర్శి విపుల్ మహేశ్వరి ప్రకటించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన డీడీ కాలనీలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జాతీయ కో-ఆర్డినేటర్‌గా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన కేసులను పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మెన్‌గా గతంలో దశాబ్ద కాలంగా తాను పనిచేయడం జరిగిందని తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం రావడం కోసం తాను అందించిన సేవలను పార్టీ అధిష్టానం గురించి పదవి కల్పించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ పదవికి న్యాయం చేసి పార్టీ అధిష్టానం కల్పించిన అవకాశాన్ని నిలబెటుకుంటామన్నారు. సహకరించిన సీఎం రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ పార్టీ జాతీయ అగ్రనేతలు రాహుల్ గాంధీ, సోని యాగాంధీ, ఏఐసీసీ అధ్యకుడు మల్లికార్జున ఖర్గేలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ ఎంపీ స్థానాలు గెలిపించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.

మరమ్మతు పనులు వాయిదా..

- నీటి సరఫరా యథాతథం

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో అన్ని ప్రాంతాల్లో మంచి నీటి సరఫరా యథాతథంగా కొనసాగు తుందని జలమండలి అధికారులు తెలిపారు. హైదరాబాద్ మహానగరానికి మంచినీటిని సరఫరా చేస్తున్న ఉస్మాన్ సాగర్ జలాశయం లోని కాండూట్ (నీటి కాలువ)కు హకీంపెట్ ఎంఈఎస్ వద్ద ఏర్పడ్డ భారీ నీటి లీకేజీని అరికట్టడానికి శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం అర్ధరాత్రి వరకు దాదాపు 18 గంటల వరకు మరమ్మతు పనులు నిర్వహించాలని జలమండలి అధికారు లు నిర్ణయించారు.

ఈ సమయంలో తాగు నీటి సర ఫరాకు అంతారాయం కలుగుతుందని జలమండలి ఇంతకుముందు ప్రకటించిన విషయం తెలిసిందే. కొన్ని అనివార్య కారణా ల వల్ల వాయిదా మరమ్మత్తు పనులు వాయి దా పడినట్టు జల మండలి అధికారులు తెలిపారు. దాంతో నగరంలో అన్ని ప్రాంతాల్లో మంచినీటి సరఫరా యథాతథంగా కొనసాగుతుందని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మతుల పనులను తిరిగి ప్రకటిస్తామని తెలిపారు.

మహిళా సంఘాల పోరాటాలు స్ఫూర్తిదాయకం

- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

స్వేచ్ఛ, సమానత్వం కోసం మహిళా సంఘాల పోరాటాలు స్ఫూర్తిదాయకమని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఇంక్విలాబ్ సేన మహిళా విభాగం ఆధ్వర్యంలో ఉజ్వలమైన భవిష్యత్తు కోసం "మహిళలకు సాధికారత" అనే అంశంపై నిర్వహించిన మహిళ దినోత్సవ వేడుకలకు ఆమె ముఖ్య అతిదిగా హాజరై మాట్లాడారు.మహిళలు, బాలికలందరూ ధృఢత్వం, ధైర్యం, నాయకత్వం, న్యాయం, సామర్థ్యాన్ని గ్రహించగలిగే భవిష్యత్తు కోసం మనల్ని మనం పునరంకితం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా మహిళా కమ్యూనిటీలకు, దేశానికి, ప్రపంచానికి అమూల్యమైన కృషి చేసిన మహిళలందరికీ అభినందనలు తెలియజేశారు. అనంతరం ఇంక్విలాబ్ సేన రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు ఆషియా సుల్తానా, ప్రధాన కార్యదర్శి శివరాణి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం, మహిళల సాధికారతకు, వారి హక్కులను పరిరక్షించడానికి, మహిళలపై వివక్ష, హింసను తొలగించడానికి వ్యక్తులు, సంస్థలు, విధాన నిర్ణేతలుగా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి స్త్రీ, బాలికను గౌరవంగా సమానత్వంతో చూసే ప్రపంచాన్ని నిర్మించుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ సాజిదా సికిందర్, రజని, రాష్ట్ర అధ్యక్షులు జానీ, ప్రధాన కార్యదర్శి ఎం.ఎం.హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు



- మహాశివరాత్రి మహెూత్సవాల్లో పాల్గొన్న టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్‌లో మహాశివరాత్రి మహెూత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా డివిజన్ లోని వివేక్‌నగర్ ఆంజనేయస్వామి దేవాలయంలో ఆలయ మాజీ ధర్మకర్త, యోచన స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు జానకి సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన పూజలకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ మాజీ ధర్మకర్త, యోచన స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు జానకి సుధాకర్ ఆధ్వర్యంలో భక్తులకు జరిగిన పండ్ల పంపిణీలో అంజన్ కుమార్ యాదవ్ పాల్గొని అందచేశారు. ఈ సందర్భంగా శివుడికి ప్రత్యేక అభిషేకాలను నిర్వహించారు. అంజన్‌కుమార్ యాదవ్‌ను జానకి సుధాకర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శీలం సత్యనారాయణ, జయేందర్ బాబు, గుర్రం శంకర్, డిసిసి ప్రధాన కార్యదర్శులు బంటారం యాదగిరి గౌడ్, జగదీష్ బాబు, డివిజన్ అధ్యక్షుడు అభిషేక్ కెనడి, శ్యామ్ ముదిరాజ్, బాబ్జి, నర్సింగ్‌రావు, సుబ్బు, భాస్కర్‌రెడ్డి, శశి, ఆలయ అర్చకులు లక్ష్మీపతి శర్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అంబర్‌పేట ప్రేమనగర్ లోని శ్రీ వీర అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో రాష్ట్ర బీసీ విద్యార్థి విభాగం నాయకుడు రాజశేఖర్ గంగపుత్ర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన భక్తులతో కలిసి శివలింగానికి అభిషేకం జరిపారు. భక్తులందరిపై పరమేశ్వరుని కరుణ కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని మహాశివుని ఆశీస్సులు సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవలయ కమిటీ సభ్యులు ఆలయ అర్చకులు సంతోష్, శ్రీరామ శర్మ, రాజేష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి వేడుకల్లో ..

మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొన్న ప్రముఖ హైకోర్టు న్యాయవాది జి ఎల్ నరసింహారావు, సేవ యూత్ అధ్యక్షులు రచ్చ శ్రీనివాస్, సాక్షి జర్నలిస్టు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దాత్రిక్ నాగేందర్ బాబ్జి, నాయకులు, సదానందు, రాము, రమేష్, శేషు మదన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ముషీరాబాద్



మహా శివరాత్రి సందర్భంగా శివాలయంలో స్వామివారికి బీఆర్ఎస్ నాయకులు నగేశ్ ముదిరాజ్ అభిషేకం నిర్వహించారు.

పురానాపూల్ శివాలయంలో ..


నవతెలంగాణ-సుల్తాన్ బజార్

పురానాపూల్ శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జస్టిస్ రాధికా జైస్వాల్, వైద్య భూషణ్ అవార్డు గ్రహీత పి. మాణిక్ రావు, భక్తులు తదితరులు





మనుషుల జీవితాలలో ఏది ఎక్కువైనా, తక్కువైనా ఇబ్బందే. తక్కువైతే ఒక రకమైన ఇబ్బంది. ఎక్కువైతే మరో రకమైన ఇబ్బంది. ఏ ఇబ్బందీ లేకుండా ఉండాలంటే అన్నీ సమపాళ్ళలో ఉండేలా చూసుకోవాలి. కూరలో ఉప్పు ఎక్కువైతే తినలేం, అదే తక్కువైతే కాస్త వేసుకొని అయినా తినొచ్చు. వివాహ బంధంలో ప్రేమ కూడా అలాంటిదే. తక్కువైతే ఇంకా కావాలి అనిపిస్తుంది. ఎక్కువైతే భరించడం కష్టమౌతుంది. అలాంటి సమస్యే ఈవారం ఐద్వా అదాలత్...



అతి ప్రేమా అనర్థమేనా..?

భూమికకు సుమారు 29 ఏండ్లు ఉంటాయి. భర్త సందీప్. వీరికి ఒక బాబు. వీరి పెండ్లి జరిగి ఎనిమిదేండ్లు అవుతుంది. బాబుకు ఐదేండ్లు, స్కూల్‌కి వెళతాడు. సందీప్ వాళ్ళ ఆఫీస్ ఇంటికి చాలా దగ్గర. మూడు నిమిషాల ప్రయాణం. సందీప్ చాలా మంచి వాడు. భార్యను ఎంతో ప్రేమగా చూసుకుంటాడు. భార్య ఉద్యోగం చేస్తూ ఇబ్బంది పడటం ఇష్టం లేక తనకు వచ్చే జీతం సరిపోతుందని ఇంట్లోనే ఉండమన్నాడు.

ప్రస్తుతం ఆమె ఇంట్లోనే ఉంటుంది. ఇంట్లో కూడా పెద్దగా పనేమీ ఉండదు. ఇంటి పనులు చేయడానికి పనమ్మాయి ఉంటుంది. వంట సందీప్ చేస్తాడు. ఉదయం ఆమె కంటే ముందే లేస్తాడు. వంట మొత్తం చేసి తర్వాత భూమికను లేపుతాడు. ఆమె స్నానం చేసి వచ్చే సరికి టిఫెన్ రెడీ చేసి పెడతాడు. 'ఎందుకు మీరు ఈ పనులు చేయడం, కనీసం వంట పనైనా నేను చేస్తాను' అన్నా వినిపించుకోడు. 'నిన్ను నేను మహరాణిలా చూసుకుంటానని మీ అమ్మానాన్నలకు మాట ఇచ్చాను. కాబట్టి నీకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవడం నా బాధ్యత. నువ్వు ఏ పనీ చేయడానికి వీల్లేదు' అంటాడు.

'చుట్టు పక్కల వారు అందరూ నన్ను చూసి నవ్వుకుంటున్నారు. సందీప్ ఇంటి పనులన్నీ చేస్తాడు, భర్తను తనకు బానిసలా మార్చుకుంది అంటున్నారు. ఈ మాటలు నేను భరించలేకపోతున్నాను' అనేది. అయినా వాళ్ళ మాటలు పట్టించుకోవద్దు అనేవాడు. భూమికకు జ్వరం వస్తే చిన్న పిల్లని చూసుకున్నట్టు చూసుకుంటాడు. ఆఫీస్‌కి వెళ్ళిన తర్వాత కూడా 'తిన్నావా, టీ తాగావా, బాబు స్కూల్ నుండి వచ్చాడా' అంటూ నాలుగైదు సార్లు ఫోన్లు చేస్తాడు. చివరకు బాబు పనులు కూడా అతనే చేస్తాడు. సాయంత్రం ఇంటికి వచ్చిన తర్వాత బాబుతో గడుపుతాడు. భూమిక అడక్క ముందే అన్నీ తెచ్చి పెడతాడు. తనకు కావల్సిన చీరలు, నగలు, వస్తువులు అన్నీ తీసుకుంటారు. అయితే తనకు నచ్చినవి మాత్రమే తీసుకుంటాడు. ఆమె ఒక వేళ తనకు అది నచ్చలేదు అన్నా పట్టించుకోడు. అతనికి నచ్చింది ఎంత రేటైనా తీసుకుంటాడు. అతన్ని ఏమైనా తీసుకోమంటే 'అంత రేటు నాకు వద్దు' అంటాడు. భూమికను వదిలి పెట్టి అస్సలు ఉండలేడు. తను బంధువుల ఇంటికి వెళ్ళినా, పుట్టింటికి వెళ్ళినా తనతో పాటే వెళతాడు. తను ఎన్ని రోజులు అక్కడ ఉంటే అన్ని రోజులు అక్కడే ఉంటాడు. అక్కడ కూడా ఆమెను ఒక్క పని కూడా చేయనీయడు.

ఒక రోజు సందీప్ ఆఫీస్ నుండి భూమికకు ఫోన్ చేశాడు. అది సైలెంట్‌లో ఉండి ఆమె చూసుకోలేదు. దాంతో టెన్షన్ పడుతూ ఇంటికి వచ్చేశాడు. 'చాలా కంగారుగా భూమికా, నీకేం కాలేదుగా, బాగానే ఉన్నావుగా. ఫోన్ తియ్యకపోతే నాకు భయం వేసింది. అందుకే వెంటనే ఇంటికి వచ్చేశాను' అన్నాడు. ఇలా సందీప్ తనపై చూపించే అతి ప్రేమతో భూమిక చాలా ఇబ్బంది పడుతుంది. పొరపాటున తనకు ఏమైనా అయితే సందీప్ ఏమైపోతాడో అనే భయం పట్టుకుంది. అతనికి అసలు కోపం రాదు. భార్య ఎంత ఇబ్బంది పెట్టినా తిరిగి ఆమెను ఒక్క మాట కూడా అనడు. ఇదంతా ఇబ్బందిగా అనిపించి సలహా కోసం భూమిక ఐద్వా లీగల్ సెల్‌కు వచ్చింది.

మేము సందీప్‌కు ఫోన్ చేసి పిలిపించాము. భూమిక ఇబ్బంది గురించి చెబితే 'నేను నా భార్యను ప్రేమించడం తప్పెలా అవుతుంది. ఆమెకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మహరాణిలా చూసుకోవాలని నా కోరిక. నేను ఇలాగే చూసుకుంటాను. ఆమెకు కావల్సినవన్నీ అడక్కుండా ఇవ్వడం నా బాధ్యత. నేనేమీ ఆమెను కొట్టడం లేదు తిట్టడం లేదు. పట్టించు కోకుండా ఉండటం లేదు. నేను నా భార్యను ఓ తల్లిలా, కూతురిలా చూసుకుంటున్నాను. నాకు ఆమె తప్ప ఎవ్వరూ లేరు. అమ్మా, నాన్న, అక్క, చెల్లి, తమ్ముడు ఎవ్వరూ లేరు. నా చిన్నతనంలో మా నాన్న బాగా తాగొచ్చి మా అమ్మను కొట్టేవాడు. దాంతో మా అమ్మ ఎప్పుడూ నాతో 'నీ భార్యను నువ్వు ప్రేమగా చూసుకోవాలి, ఏ కష్టం రానీయకూడదు. భార్య అంటే అన్నీ వదిలేసుకొని నిన్ను నమ్ముకొని వస్తుంది. తనను మంచిగా చూసుకోవడం నీ బాధ్యత' అని చెప్పేది.


అందుకే నేను భూమికకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటున్నాను. తనను ఒక్క మాట కూడా అనను. ఆమె నాకు కోపం తెప్పించాలని ఎన్నో విధాలుగా ప్రయత్నించేది. అయినా నేను తనపై ఎప్పుడూ కోప్పడలేదు. ప్రతి నెలా బాబును తీసుకొని బయటకు వెళతాం. ఆమె వాళ్ళ అమ్మానాన్న ఇంటికి వెళతానంటే నేను కూడా వెంట వెళతాను. ఇప్పుడు అక్కడికి అవసరమా అని కూడా అడగను. తను ఎన్ని రోజులు అక్కడ ఉంటే అన్ని రోజులు ఉండమంటాను. నేను కూడా తనతోనే ఉంటాను. ఎందుకంటే తనని చూడకుండా నేను ఉండలేను. తనపై ఉన్న ప్రేమను నేను ఈ విధంగా చూపిస్తున్నాను. ఇలా చేయడం తప్పెలా అవుతుంది' అన్నాడు.

ఇద్దరి మాటలు విన్న తర్వాత 'ప్రతి మనిషికి కొంత ప్రైవసీ అనేది ఉండాలి. అది మన జీవిత భాగస్వామికి కూడా అవసరం అనేది గుర్తించాలి. మీ విషయంలో అది కాస్త లోపించింది. కొద్దిగ సరి చేసుకుంటే సరిపోతుంది. భార్య భర్తపైనా, భర్త భార్యపైనా చూపించే ప్రేమ వ్యక్తిగత విషయం. దాని గురించి ఇతరులు మాట్లాడుతున్నారని భూమిక ఇబ్బంది పడుతుంది. అలాగే తను ఏమీ అడగకుండానే అన్నీ తెచ్చి ఇస్తున్నావు. కానీ తనకు అది నచ్చిందో లేదో కూడా చూసుకోవాలి. తనకు నచ్చినవి కొనివ్వడం కూడా నీ బాధ్యతే. అలాగే ఆమె పుట్టింటికి వెళితే మీరూ ఆమెతో పాటు అక్కడే ఉంటున్నారు. అది చూసే వాళ్ళకు అంతగా బాగోదు. కావాలంటే వదిలి పెట్టి, మళ్ళీ వచ్చేటప్పుడు తీసుకురావొచ్చు. అలా కాకుండా ఆమెను చూడకుండా నిమిషం కూడా ఉండలేను అంటే ఎలా? ఫోన్ లిఫ్ట్ చేయక పోతే కంగారు పడతారు. ఇంటికే వచ్చేస్తారు. మరీ ఇంత భయం మంచిది కాదు' అని చెప్పాము.

ఆమెతో 'భర్తను బానిసలా చూస్తున్నావని ఎవరైనా అంటే వాళ్ళకు నువ్వు సమాధానం చెప్పాలి. నా భర్త నన్ను ప్రేమగా చూసుకుంటుంటే మీకేంటి సమస్య అనాలి. అంతే కాని వాళ్ళన్నారు వీళ్ళన్నారు అని భర్తను నీ ప్రేమను తగ్గించుకో అనడం సరైనది కాదు. దీని వల్ల అసలికే సమస్యలు వస్తాయి. వాళ్ళ అమ్మ పడ్డ బాధలు నువ్వు పడకూడదు అనుకుంటున్నాడు. కాబట్టి కాస్త నువ్వే మెల్లగా అతనికి అర్థమయ్యేలా చెప్పుకో. దీని గురించి పెద్దగా ఆలోచించి బాధపడకు' అని చెప్పి పంపించాము.

- వై. వరలక్ష్మి, 9948794051

> భర్తను బానిసలా చూస్తున్నావని ఎవరైనా అంటే వాళ్ళకు నువ్వు సమాధానం చెప్పాలి. నా భర్త నన్ను ప్రేమగా చూసుకుంటుంటే మీకేంటి సమస్య అనాలి. అంతే కాని వాళ్ళన్నారు వీళ్ళన్నారు అని భర్తను నీ ప్రేమను తగ్గించుకో అనడం సరైనది కాదు. దీని వల్ల అసలికే సమస్యలు వస్తాయి. వాళ్ళ అమ్మ పడ్డ బాధలు నువ్వు పడకూడదు అనుకుంటున్నాడు. కాబట్టి కాస్త నువ్వే మెల్లగా అతనికి అర్థమయ్యేలా చెప్పుకో





ఈ డైట్ ఫాలో అవుదామా...!

ఆరోగ్యం మీద చాలా మందికి శ్రద్ధ పెరిగింది. డైట్ విషయంలో చాలా రకాల మార్పులు చోటు చేసుకుంటున్నాయి. అయితే డైట్‌లో నిర్దిష్టమైన నియమాలు, కఠినమైన పద్ధతులు ఉంటుంటాయి. వాటిని ఫాలో కాలేక, ఆ ఫుడ్ తినలేక కొందరు పూర్తిగా డైటింగ్ మానేస్తూ ఉంటారు. అలాంటి వారు ఎలాంటి కఠినమైన నియమాలు ఫాలో అవ్వకుండా.. హెల్తీగా, ఫిట్‌గా ఉండటానికి ఫ్లెక్సిటేరియన్ డైట్ సహాయ పడుతుంది. అదేంటి అంటే... సౌకర్యవంతమైన ఆహారం తీసుకోవడం... ఈ డైట్‌లో కొన్ని బేసిక్ రూల్స్ తప్ప నిర్దిష్టంగా పాటించాల్సిన నియమాలు లేవు. ఏ ఆహారాన్ని పూర్తిగా మానేయకుండా సమపాళ్లలో బ్యాలెన్స్ చేస్తూ ఉంటారు. ఈ డైట్‌లో మాంసాహారం మితంగా తీసుకుంటూ, ఎక్కువ కూరగాయలతో నిండిన ఆహారం తినడమన్న మాట. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు ఎక్కువగా, మాంసం మితంగా తినాలి. చికెన్, చేపలు వంటి లీన్ ప్రొటీన్ మాంసం తీసుకోవచ్చు. ఫ్లెక్సిటేరియన్ డైట్ తీసుకుంటే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలుంటాయో తెలుసుకుందాం.

బరువు అదుపులో... : ఫ్లెక్సిటేరియన్ డైట్ ఎక్కువగా.. కాయగూరలు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి. వీటిలో కేలరీలు తక్కువగా ఉంటాయి, ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఫైబర్ కడుపును ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. అందువల్ల ఆహారం తక్కువ తీసుకుంటాం. ఈ ఫైబర్ రిచ్ ఫుడ్ ఆహారం అతిగా తినకుండా నిరోధిస్తుంది. తద్వారా బరువు కంట్రోల్‌లో ఉంటుంది. అంతేకాదు, ఇందులో ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియ సమస్యలను దూరం చేస్తుంది.

పదిలమైన గుండె : ఫ్లెక్సిటేరియన్ ఆహారం రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు తీసుకోవడం వల్ల.. గుండె సమస్యల ముప్పు తగ్గుతుంది.

దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం తక్కువ : ఈ డైట్‌ను ఫాలో అవ్వడం వల్ల శరీరానికి విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా అందుతాయి. డయాబెటిస్, క్యాన్సర్, హైపర్‌టెన్షన్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించవచ్చు.

పెరిగే శక్తి స్థాయిలు : ఈ ఆహారాలలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి కావాల్సిన శక్తిని అందిస్తాయి. విటమిన్లు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇవి ఇన్ఫెక్షన్లు, అనారోగ్యాల నుంచి శరీరాన్ని రక్షిస్తాయి.

మానసిక ఆరోగ్యం : మెదడు ఆరోగ్యానికి పోషకాలు అవసరం. మెదడు పనితీరు, మానసిక స్థితి, మొత్తం మానసిక ఆరోగ్యాన్ని మెరుగు పరచడానికి తోడ్పడతాయి.

మైనార్టీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

(మొదటిపేజి తరువాయి)

కళాశాలలు మరిన్ని చూడాలనుకుంటున్నట్టు హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాలను సీఎం ప్రారంభించడం సంతోషకరమన్నారు. స్థానిక ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్‌తో కలిసి 2020లో ఈ పాఠశాల, కళాశాల భవనాల నిర్మాణానికి తాను శంకుస్థాపన చేసినట్టు గుర్తు చేశారు. రూ.20 కోట్లతో జీ ప్లస్ -4 అంతస్తులు, విద్యార్థులు ఆడుకోవడానికి ఖాళీ స్థలం, 28 తరగతి గదులు, కనీసం 500 మంది విద్యార్థులు ఉండేందుకు వీలుగా దీన్ని నిర్మించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్‌యాదవ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు కౌసర్ మొహియుద్దీన్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, టెమరీస్ సెక్రటరీ ఆయేషా మస్రత్‌జహ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనలో మహిళల ప్రాతినిథ్యం పెరిగింది : సీఎం రేవంత్ రెడ్డి

నవతెలంగాణ - హైదరాబాద్

రాష్ట్రంలో కాంగ్రెస్ సారథ్యంలో నడుస్తున్న ప్రజాపాలనలో మహిళల ప్రాతినిథ్యం, భాగస్వామ్యం గణనీయంగా పెరిగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సీఎం మహిళలకు శుభాకాంక్షలు తెలుపుతూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని రంగాల్లో మహిళలను అభివద్ధి, ప్రగతి పథంలో తీసుకెళ్లేందుకు తమ ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతోందన్నారు. మహిళల సాధికారితతో పాటు ఆర్థిక స్వాలంబనకు మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, ఇంటింటికీ రూ.500 గ్యాస్ సిలిండర్ పథకాలను అమల్లోకి తెచ్చామని తెలిపారు. పురుషులతో సమానంగా మహిళలకు అవకాశాలు, హక్కులు దక్కాలని రేవంత్ ఆకాంక్షించారు. వారి అభ్యున్నతి లక్ష్యంగా రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల ద్వారా త్వరలోనే మరిన్ని కొత్త కార్యక్రమాలను చేపడుతామన్నారు. మహిళా సంక్షేమంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. మహా శివరాత్రి పండుగను పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.,

రాజ్యసభకు సుధామూర్తి..

- నామినేట్ చేసిన రాష్ట్రపతి

న్యూఢిల్లీ: ప్రముఖ విద్యావేత్త, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి సతీమణి సుధామూర్తి రాజ్యసభకు నామినేట్ అయ్యారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమెను ఎగువ సభకు నామినేట్ చేసినట్లు ప్రధాని మోడీ 'ఎక్స్ (ట్విటర్)' వేదికగా వెల్లడించారు.ఈ సందర్భంగా పలు రంగాల్లో సుధామూర్తి విశేష కృషిని ప్రధాని కొనియాడారు. "సామాజిక సేవ, దాతృత్వం, విద్యతో పాటు విభిన్న రంగాల్లో ఆమె చేసిన కషి అపారం, స్ఫూర్తిదాయకం. ఆమె రాజ్యసభకు నామినేట్ అవడం 'నారీశక్తి'కి బలమైన నిదర్శనం. దేశ నిర్మాణంలో మన మహిళల శక్తి సామర్థ్యాలను చాటిచెప్పడానికి చక్కటి ఉదాహరణ. ఆమె పార్లమెంటరీ పదవీకాలం ఫలప్రదమవ్వాలి" అని మోడీ ఆకాంక్షించారు.

డబుల్ సర్‌ప్రైజ్: సుధామూర్తి

రాజ్యసభకు నామినేట్ అవడంపై సుధామూర్తి ఆనందం వ్యక్తం చేశారు. ప్రస్తుతం థాయ్‌లాండ్ పర్యటనలో ఉన్న ఆమె పీటీఐతో ఫోన్‌లో మాట్లాడారు. "మహిళా దినోత్సవం రోజున ఈ ప్రకటన రావడం డబుల్ సర్‌ప్రైజ్. చాలా ఆనందంగా ఉంది. ప్రధానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. నిజానికి నాకు చాలా ఆశ్చర్యంగా ఉంది. నేను ఏనాడూ పదవులు కోరుకోలేదు. ప్రభుత్వం నన్ను ఎందుకు ఎంపిక చేసిందో తెలియదు. అయితే, దేశానికి సేవ చేసేందుకు ఇదో కొత్త బాధ్యత అని నమ్ముతున్నా" అని ఆమె పేర్కొన్నారు.73 ఏండ్ల సుధామూర్తి ప్రస్తుతం 'మూర్తి ట్రస్ట్'కు చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. రచయిత్రిగా, విద్యావేత్తగా, వితరణశీలిగా దేశవ్యాప్తంగా సుపరిచితమే. ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్‌లో వృత్తి జీవితాన్ని ప్రారంభించిన ఆమె.. పలు అనాథాశ్రయాలను నెలకొల్పారు. గ్రామీణాభివృద్ధికి, విద్యావ్యాప్తికి కృషి చేస్తున్నారు. కర్నాటకలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్, గ్రంథాలయ వసతులు కల్పించారు. ఆమె సేవలకు గుర్తింపుగా 2006లో కేంద్రం పద్మశ్రీ, 2023లో పద్మభూషణ్ పురస్కారాలతో సత్కరించింది.

నాలుగేండ్లలో పాతబస్తీకి మెట్రో

- ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు..
- మిగతా టైంలో అభివృద్ధికే మా ప్రాధాన్యత
- హైదరాబాద్ అభివృద్ధి కోసం ఎంఐఎంతో కలిసి ముందుకెళ్తాం
- చంచల్‌గూడ జైలు స్థానంలో విద్యాసంస్థ : సీఎం రేవంత్‌రెడ్డి
- ఎంజీబీఎస్-ఫలక్‌నుమా మెట్రో లైన్‌కు సీఎం శంకుస్థాపన
- రేవంత్ రెడ్డి మొండిఘట్టం.. పట్టుదలతో ఈ స్థాయికి వచ్చారు • ఎంపీ అసదుద్దీన్



నవతెలంగాణ-సిటీబ్యూరో

"రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం.. ఆ తర్వాత అభివృద్ధికే మా ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుంది.. ఓల్డ్‌సిటీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం.. ఈ విషయంలో ఎంఐఎంతో కలిసి పనిచేస్తాం.. నాలుగేండ్లలో పాతబస్తీ మెట్రో రైలు మార్గాన్ని ప్రయాణికులకు అందుబాటులోకి తెస్తాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు 5.5కిలోమీటర్ల మేర పాతబస్తీ మెట్రో ప్రాజెక్టు విస్తరణకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి మెట్రో పాతబస్తీ రూట్ మ్యాప్ గురించి వివరించారు.


అనంతరం సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ నగర ప్రతిష్ఠను నిలబెట్టడానికి తాము మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకెళ్తున్నామన్నారు. ఇది ఓల్డ్ సిటీ కాదు.. ఇది ఒరిజినల్ హైదరాబాద్ సిటీ అని చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధికి 2050 వైబ్రంట్ మాస్టర్ ప్లాన్ తయారు చేస్తున్నామన్నారు. పాతబస్తీలో రోడ్ల విస్తరణకు రూ.200 కోట్లు కేటాయించామన్నారు. మూసీ నదిని 55 కి.మీ మేర సుందరీకరిస్తామని, మూసీ రివర్ ఫ్రంట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇందుకోసం ఇప్పటికే లండన్ థేమ్స్ నగరాన్ని అక్బరుద్దీన్‌తో కలిసి సందర్శించామన్నారు.

మెట్రో రైలు బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌కే కాదు పాతబస్తీకి ఉండాలన్నారు. చాంద్రాయణగుట్ట క్రాస్ రోడ్ మెట్రోలో అతిపెద్ద జంక్షన్ కానుందని, చంచల్‌గూడ జైలును అక్కడి నుంచి తరలించి.. విద్యాసంస్థ ఏర్పాటు చేస్తామన్నారు. 2034 వరకు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల కోసం మెట్రో ఫేజ్-2ను తీసుకొస్తున్నామన్నారు. 2028వరకు పాతబస్తీ మెట్రో మార్గాన్ని అందుబాటులోకి తెస్తామని చెప్పారు.

హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ.. హైదరాబాద్‌కు గుండెలాంటి పాతబస్తీలో సీఎం రేవంత్‌రెడ్డికి స్వాగతమని, ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తారని ఆశిస్తున్నామన్నారు. మీ చేతుల్లో అయిదేండ్లు అధికారం ఉంటుందని, అభివృద్ధికి తాము పూర్తి సహకరమందిస్తామని చెప్పారు. ఉస్మానియా ఆస్పత్రికి కొత్త భవనం నిర్మించాలని, చంచల్‌గూడ జైలును బయటికి తరలించి అందులో కేజీ టూ పీజీ విద్యాబోధన జరిగేలా చూడాలని కోరారు. రేవంత్ రెడ్డి చాలా మొండి ఘటం.. తన పట్టుదలతో ఈ స్థాయికి వచ్చారని అభినందించారు. తెలంగాణలో ప్రజలు కలిసిమెలిసి జీవిస్తున్నారని, కొన్ని శక్తులు విధ్వంసానికి కుట్రలు చేస్తున్నాయని, వాటిని అడ్డుకోవాలన్నారు. రాష్ట్రాన్ని శాంతియుతంగా ముందుకు తీసుకెళ్లాలన్నారు. పాతబస్తీలో అభివృద్ధి పనుల కోసం సీఎంను కలవగానే రూ.120 కోట్లు విడుదల చేశారని, మూసీ నది అభివృద్ధిలో తాము ప్రభుత్వానికి సహకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్, ఎంఐఎం ఎమ్మెల్యేలు, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎలక్షన్ సబ్సిడీ

- వంట గ్యాస్ ధర రూ.100 తగ్గింపు
- ఎన్నికల ఎత్తుగడే అంటున్న ప్రతిపక్షం



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎల్పీజీ సిలిండర్ల ధరను రూ. 100 తగ్గించినట్టు ప్రధాని మోడీ ప్రకటన చేశారు. దీనిపై ప్రతిపక్షాలు ఘాటుగా స్పందించాయి. మహిళా దినోత్సవం సందర్భంగా నారీ శక్తిని బలపరిచే క్రమంలో వంట గ్యాస్ ధరను సిలిండర్‌కు రూ.100 చొప్పున తగ్గించాలని తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ప్రధాని మోడీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. అయితే కేంద్రం నిర్ణయంపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తూ ఎన్నికలకు ముందు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం రాజకీయ ఎత్తుగడేనని, ఇది మోడీ సర్కార్ మోసపూరిత చర్యని ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే ఆక్షేపించారు. గత తొమ్మిదేండ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ గతంలో ఇలా ఎందుకు ఆలోచించలేదని ఆమె ప్రశ్నించారు. ఎన్నికలు ముంచుకొచ్చినప్పుడే వారికి గ్యాస్ ధరల భారం గుర్తుకువచ్చిందా? అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వ హయాంలో గ్యాస్ సిలిండర్ కేవలం రూ. 430 కే లభించేదని గుర్తు చేశారు. గత ఏడు నెలలుగా గ్యాస్ ధరలను ఎందుకు తగ్గించలేదని, ఎన్నికలకు ముందు ఇప్పుడే ఇలా ఎందుకు చేశారని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాకేత్ గోఖలే కేంద్రాన్ని నిలదీశారు.బీజేపీ తెలివైన పార్టీ అని, వారు రూ. 395 విలువైన సిలిండర్లను రూ. 1000కి విక్రయిస్తూ ఇప్పుడు ప్రధాని మోడీ దాన్ని రూ. 100 తగ్గించినట్లు ఆర్భాటంగా ప్రకటించారని కాంగ్రెస్ ప్రతినిధి సురేంద్ర రాజ్‌పుట్ వ్యాఖ్యానించారు. తృణమూల్ కాంగ్రెస్ రాజ్యసభ సభ్యురాలు సాఘరికా ఘోష్ సైతం గ్యాస్ ధరల తగ్గింపు ప్రకటించిన సమయాన్ని తప్పుపట్టారు. గత కొన్ని నెలలుగా మహిళలు వంట గ్యాస్ భారాన్ని మోయలేకున్నారని, గ్లోబల్ మార్కెట్‌లో ధర తగ్గినా దేశీ మార్కెట్‌లో తగ్గించలేదని, ఇప్పుడు ఎన్నికల ముందు రూ.100 తగ్గించారని ఆమె పేర్కొన్నారు. భారత్‌కు ప్రధాన మంత్రి అవసరమని, ఎన్నికల మంత్రి అవసరం లేదని ఆమె దుయ్యబట్టారు.

గాజాలో మహిళలకూ గౌరవంగా జీవించే హక్కు ఉంది

- పాలస్తీనా కార్మిక సంఘం నేత

గాజాసిటీ: గాజాలో మహిళలకు గౌరవంగా జీవించే హక్కు ఉందని, పాలస్తీనా కార్మిక సంఘం నేత అసిహా హుమ్దా పేర్కొన్నారు. వీడియో లింక్ ద్వారా లండన్‌లో జరిగిన మహిళా సదస్సులో ఆమె మాట్లాడుతూ, గాజాలో ఇజ్రాయిల్ సైన్యం విచక్షణా రహితంగా జరుపుతున్న బాంబు దాడుల్లో ఇప్పటికే 30 వేల మందికి పైగా మరణించారు. ఇంకా అనేక వేల మంది ఇతర దేశాలకు శరణార్థులుగా వలసబాట పట్టారు. వారిలో 60,000 మంది గర్భిణీ స్త్రీలు ప్రసవానికి సిద్ధంగా ఉన్నారు. గాజాలో మౌలిక సదుపాయాలు , సేవలు, విద్యుత్, రోడ్లు , వ్యవసాయ భూములతో సహా అన్ని వనరులను ఇజ్రాయిల్ దురాక్రమణదారులు నాశనం చేయడమో, నియంత్రించడమో చేస్తున్నారని ఆమె తెలిపారు. మహిళలు, పిల్లలు, వికలాంగులు, వద్ధులు అన్న విచక్షణ కూడా లేకుండా ఇజ్రాయిల్ యథేచ్చగా హత్యాకాండ సాగిస్తోందని అన్నారు.. ప్రపంచంలో మరే తల్లి ఎదుర్కోనన్ని కష్టాలు పాలస్తీనా తల్లి నేడు ఎదుర్కొంటోందని ఆమె చెప్పారుగాజా నుండి ఇజ్రాయెల్ బలగాలను వెంటనే ఉపసంహరించుకోవాలని, మానవతా సహాయం కోసం తక్షణమే కాల్పుల విరమణ పాటించాలన్నారు.

జీవో3 రద్దు చేయాలి

- ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు న్యాయమైన వాటా ఇవ్వాలి : ఇందిరాపార్కు వద్ద ధర్నాలో ఎమ్మెల్సీ కవిత



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు దక్కాల్సిన వాటా వారికి దక్కాల్సిందే..అందుకు ఆటంకంగా ఉన్న జీవో 3ను వెంటనే రద్దు చేయాలని భారత్ జాగృతి అధ్యక్షులు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు ధర్నా చౌక్ దగ్గర భారత్‌జాగృతి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఇచ్చిన మాట తప్పారని చెప్పారు. కోర్టు తీర్పు పేరుతో ఆయన తప్పించుకున్నారన్నారు. జీవో 3 నిజమైతే 30వేల ఉద్యోగాల్లో ఎంత రిజర్వేషన్లు అమలు చేశారో చెప్పాలని ప్రశ్నించారు. నిరుద్యోగులు గందరగోళంలో ఉన్నారన్నారు. వారికి కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలతో పెట్టుకున్న వారు ఎవరు బాగుపడరనీ, తమ పోరాటం మహిళలకు న్యాయం కోసమేగానీ పురుషులకు అన్యాయం చేయాలని కాదన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సం రోజు ధర్నా చేయాల్సి రావటం సిగ్గుచేటని విమర్శించారు. సంతోషంగా సంబురాలు చేసుకునే ఉమెన్స్ డే రోజున ఆడబిడ్డల ఉద్యోగాలకై ధర్నాలు చేసే దౌర్భాగ్యపు స్థితిని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాబా సాహెబ్ అంబేద్కర్ మహిళలకు అనేక హక్కులు కల్పించారని చెప్పారు. తెలంగాణ వచ్చిన తర్వాత 33 శాతం రిజర్వేషన్‌ను పెంచుకున్నామన్నారు. గతంలో వ్యక్తిగతంగా చనిపోయిన ఆడబిడ్డలను అడ్డుపెట్టుకుని రేవంత్ రెడ్డి రాజకీయం చేశాడని విమర్శించారు. ఓటుకు నోటు కేసులో దొరికిన వ్యక్తి మహిళల ఉద్యోగాల విషయంలో కోత విధించారని విమర్శించారు. వికలాంగులు, మహిళలకు తోడు ఉండకుండా ఎవరికి తోడు ఉంటున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలను కాస్త ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారని చెప్పారు. ఆడబిడ్డలకు అన్యాయం జరిగే ఏ ఒక్క కార్యక్రమం బీఆర్ఎస్ చేయలేదని వెల్లడించారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వం ఆడపిల్లలకు వ్యతిరేకంగా జీవో 3 తెచ్చిందని విమర్శించారు. ఈ జీవో వల్ల ఉద్యోగాల్లో అమ్మాయిలకు అన్యాయం జరుగుతున్నదని చెప్పారు. ప్రభుత్వం వెంటనే ఈ జీవోను రద్దుచేసి, హైకోర్టులో పిటిషన్ వేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా వ్యతిరేక విధానాలతో ముందుకువెళ్తున్నదని చెప్పారు. ప్రజలకు వ్యతిరేకంగా ఏ నిర్ణయం తీసుకున్నా నిలదీస్తామని స్పష్టం చేశారు. జీవో 3 వల్ల గురుకులాల్లో మహిళలకు 12 శాతం ఉద్యోగాలే వచ్చాయన్నారు. తనకే అన్ని చట్టాలు తెలుసన్నట్టు సీఎం వ్యవహరిస్తారని చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహం పెడుతున్నారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి ఇలా చేస్తే..మూన్నెళ్ల ముఖ్యమంత్రిగానే ఉంటారనీ, ఆయన రేసుగుర్రంకాదనీ గుడ్డి గుర్రమని విమర్శించారు.

జీ హుజూర్

(మొదటిపేజి తరువాయి)

ఉంటుంది. కేవైసీ అవసరాలు, బాండ్ల కొనుగోలుకు సిటిజెన్‌షిప్ ప్రూఫ్ వంటి ఇతర వివరాలు ఎఫ్ఏక్యూ పేజీలో ఉంటాయి. కాగా, వెబ్‌సైట్ నుంచి వీటి తొలగింపునకు సంబంధించిన సమాచారాన్ని సీనియర్ జర్నలిస్ట్ నితిన్ సేథీ, మరొక సోషల్ మీడియా వినియోగదారు 'ఎక్స్' వేదికగా బహిర్గతపర్చారు. ఎస్‌బీఐ తాజా వెడతలో ఇప్పటి వరకు రూ.16,518.11 కోట్ల విలువ చేసే ఎలక్టోరల్ బాండ్లను అమ్మినట్టు సమాచారం. కాగా, ఒక ఆంగ్ల వార్త సంస్థ కథనం ప్రకారం.. ఎస్‌బీఐ మోడీ ప్రభుత్వానికి, ఆర్థిక మంత్రిత్వ శాఖకు కీలకమైన సమాచారమందించింది. అయితే, సుప్రీంకోర్టు ఎలక్టోరల్ బాండ్లకు సంబంధించిన సమాచారాన్ని ఎన్నిలక సంఘానికి అందించటం కోసం ఎస్‌బీఐ మరో నాలుగు నెలల గడువును కోరుతుండటం గమనార్హం. షెడ్యూల్ ప్రకారం.. జూన్ లోపే ఎన్నికలు జరిగే అవకాశముంటుందనీ, ఆ లోగా ఎన్నికల బాండ్లకు సంబంధించిన సమాచారం బహిర్గతమైతే అధిక విరాళాలు అందుకున్న బీజేపీకి పరిస్థితులు ప్రతికూలంగా మారే అవకాశాలున్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. బహుశా, 'బలమైన శక్తుల' ప్రోద్భలంతోనే ఎస్‌బీఐ గడువును జూన్ 30 వరకు కోరి ఉండవచ్చని వారు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.



రోహిత్, గిల్ శతక గర్జన



- పడిక్కల్, సర్ఫరాజ్ అర్థ సెంచరీలు
- భారత్ తొలి ఇన్నింగ్స్ 473/8
- ప్రస్తుత ఆధిక్యం 255 పరుగులు
- ధర్మశాల టెస్టు రెండో రోజు

ధర్మశాల టెస్టులో తొలి రోజు స్పిన్నర్లు మాయ చేయగా.. రెండో రోజు బ్యాటర్లు దండెత్తారు. నాయకుడు రోహిత్ శర్మ (103), యువ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ (110) ధర్మశాలలో శతక మోత మోగించారు. రోహిత్, గిల్ శతక గర్జనతో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు ఖాయం చేసుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో 225 పరుగుల భారీ ఆధిక్యంలో దూసుకెళ్తున్న టీమ్ ఇండియా.. ధర్మశాల టెస్టుపై పట్టు బిగించింది. అరంగ్రేట బ్యాటర్ దేవదత్ పడిక్కల్ (65), సర్ఫరాజ్ ఖాన్ (56) అర్థ సెంచరీలతో మెరిశారు. భారత టాప్-5 బ్యాటర్లు ఫిఫ్టీ ప్లస్ స్కోర్లతో కదం తొక్కారు. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 473/8 పరుగులతో కొనసాగుతున్నది. ఆధిక్యం ఇప్పటికే కొండంత ఉండటంతో ఆతిథ్య భారత్ మళ్లీ బ్యాట్ పట్టాల్సిన అవసరం రాకపోవచ్చు!.

నవతెలంగాణ-ధర్మశాల

హిమాలయ మంచు కొండల్లో భారత బ్యాటర్లు పరుగుల వరద పారించారు. భారత బ్యాటింగ్ లైనప్‌లో టాప్-5 బ్యాటర్లు 50కి పైగా పరుగులతో అదరగొట్టారు. కెప్టెన్ రోహిత్ శర్మ (103, 162 బంతుల్లో 13 ఫోర్లు, 3 సిక్సులు), శుభ్‌మన్ గిల్ (110, 150 బంతుల్లో 12 ఫోర్లు, 5 సిక్సులు) సెంచరీలతో చెలరేగారు. రెండో వికెట్‌కు 171 పరుగుల భారీ భాగస్వామ్యం నమోదు చేసిన రోహిత్, గిల్ భారత్‌కు భారీ స్కోరు ఖాయం చేశారు. అరంగ్రేట ఆటగాడు దేవదత్ పడిక్కల్ (65, 103 బంతుల్లో 10 ఫోర్లు, 1 సిక్స్), సర్ఫరాజ్ ఖాన్ (56, 60 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్స్) అర్థ సెంచరీలతో మెరిశారు. లోయర్ ఆర్డర్‌లో కుల్దీప్ యాదవ్ (27 బ్యాటింగ్, 55 బంతుల్లో 2 ఫోర్లు), జశ్‌ప్రీత్ బుమ్రా (19 బ్యాటింగ్, 55 బంతుల్లో 2 ఫోర్లు) ఆకట్టుకున్నారు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 255 పరుగుల ఆధిక్యంలో నిలువగా.. కుల్దీప్, బుమ్రా క్రీజులో అజేయంగా నిలిచారు. ఇంగ్లాండ్ స్పిన్నర్ షోయబ్ బషీర్ (4/170) నాలుగు వికెట్లు తీసుకున్నాడు. ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 218 పరుగులకే కుప్పకూలిన సంగతి తెలిసిందే.

శతక నాదం :

ఓవర్‌నైట్ స్కోరు 135/1తో రెండో రోజు బ్యాటింగ్‌కు భారత్.. ఉదయం సెషన్లో పరుగుల వరద పారించింది. అప్పటికే క్రీజులో నిలదొక్కుకున్న బ్యాటర్లు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఇంగ్లాండ్ బౌలర్లను ఆడుకున్నారు. శుభ్‌మన్ గిల్ పరుగుల వేటలో దూకుడు ప్రదర్శించగా, రోహిత్ శర్మ చక్కటి సహకారం అందించాడు. ఈ ఇద్దరు బ్యాటర్ల జోరుతో తొలి సెషన్లో ఇంగ్లాండ్‌కు వికెట్ ఆనందమే దక్కలేదు. ఐదు ఫోర్లు, మూడు సిక్సర్లతో 64 బంతుల్లోనే అర్థ సెంచరీ సాధించిన శుభ్‌మన్ గిల్ ఆ తర్వాత మరింత జోరందుకున్నాడు. లంచ్ విరామానికి ముందు రోహిత్, గిల్ వరుసగా సెంచరీలు సాధించారు. 13 ఫోర్లు, 3 సిక్సర్లతో 154 బంతుల్లో రోహిత్ కెరీర్ 12వ టెస్టు సెంచరీ సాధించగా, శుభ్‌మన్ గిల్ 10 ఫోర్లు, 5 సిక్సర్లతో సిరీస్‌లో రెండో శతకం నమోదు చేశాడు. తొలి సెషన్ అనంతరం భారత్ 264/1 వద్ద నిలిచింది. రోహిత్ (102), శుభ్‌మన్ గిల్ (101) శతకాలతో అజేయంగా నిలిచారు. అప్పటికే భారత్ తొలి ఇన్నింగ్స్‌లో ఆధిక్యంలోకి వచ్చేసింది.

యువ జోరు :

ఇంగ్లాండ్ బౌలర్లను అలవోకగా ఎదుర్కొన్న రోహిత్, గిల్ జోడీ.. ద్వి శతకం దిశగా దూసుకెళ్లటం లాంఛనమే అనిపించింది. కానీ లంచ్ విరామం అనంతరం ఇంగ్లాండ్ కాస్త పుంజుకుంది. సిరీస్‌లో తొలిసారి బంతి అందుకున్న ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్.. తొలి బంతికే రోహిత్ శర్మను సాగనంపాడు. శుభ్‌మన్ గిల్‌ను బోల్తా కొట్టించి జేమ్స్ అండర్సన్ కెరీర్ 799వ వికెట్ ఖాతాలో వేసుకున్నాడు. నాలుగు పరుగుల వ్యవధిలో రోహిత్, గిల్‌లను కోల్పోయిన భారత్‌కు యువ బ్యాటర్లు రెట్టింపు ఉత్సాహం అందించారు. అరంగ్రేట ఆటగాడు దేవదత్ పడిక్కల్ (65), సర్ఫరాజ్ ఖాన్ (56) అర్థ సెంచరీలతో రాణించారు. సర్ఫరాజ్, పడిక్కల్ నాల్గో వికెట్‌కు 132 బంతుల్లో 97 పరుగులు జోడించారు. 8 ఫోర్లు, ఓ సిక్సర్‌తో సర్ఫరాజ్ ఖాన్ కెరీర్ మూడో అర్థ సెంచరీ నమోదు చేయగా.. దేవదత్ పడిక్కల్ ఎనిమిది ఫోర్లు, ఓ సిక్సర్‌తో 83 బంతుల్లో అర్థ సెంచరీ సాధించాడు. సర్ఫరాజ్ ఖాన్, పడిక్కల్ జోరుతో టీ విరామానికి భారత్ 376/3తో పటిష్ట స్థితిలో నిలిచింది.

తోక తెగువ! :

మూడో సెషన్ ఆరంభంలోనే పడిక్కల్, సర్ఫరాజ్ వికెట్లు చేజార్చుకున్నారు. రవీంద్ర జడేజా (15), ధ్రువ్ జురెల్ (15) ఈసారి నిరాశ పరిచారు. 427/5తో ఉన్న భారత్ ఒక్కసారిగా మూడు వికెట్లు చేజార్చుకుంది. జురెల్, జడేజా సహా అశ్విన్ (0) ఒక్క పరుగు వ్యవధిలో పెవిలియన్‌కు చేరుకున్నారు. కెరీర్ వందో టెస్టులో అశ్విన్ బ్యాట్‌తో సున్నా పరుగులకే నిష్క్రమించాడు. బ్యాటర్లు, ఆల్‌రౌండర్లు పెవిలియన్‌కు చేరటంతో భారత తొలి ఇన్నింగ్స్‌కు తెరపడటం లాంఛనమే అనిపించింది. కానీ టెయిలెండర్లు కుల్దీప్ యాదవ్ (27 బ్యాటింగ్), జశ్‌ప్రీత్ బుమ్రా (19 బ్యాటింగ్) ఎదురు నిలిచారు. తొమ్మిదో వికెట్‌కు 108 బంతుల్లో అజేయంగా 45 పరుగులు జోడించారు. కుల్దీప్, బుమ్రా ఇద్దరూ రెండేసి బౌండరీలతో మెరువగా.. భారత్ ఆధిక్యం 250 మార్క్ దాటింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 120 ఓవర్లలో 8 వికెట్లకు 473 పరుగులు చేసింది.



స్కోరు వివరాలు

భారత్ తొలి ఇన్నింగ్స్ : యశస్వి జైస్వాల్ (స్టంప్డ్) బెన్ ఫోక్స్ (బి) బషీర్ 57, రోహిత్ శర్మ (బి) బెన్ స్టోక్స్ 103, శుభ్‌మన్ గిల్ (బి) అండర్సన్ 110, దేవదత్ పడిక్కల్ (బి) బషీర్ 65, సర్ఫరాజ్ ఖాన్ (సి) రూట్ (బి) బషీర్ 56, రవీంద్ర జడేజా (ఎల్బీ) హర్ట్లీ 15, ధ్రువ్ జురెల్ (సి) డకెట్ (బి) బషీర్ 15, రవిచంద్రన్ అశ్విన్ (బి) హర్ట్లీ 0, కుల్దీప్ యాదవ్ బ్యాటింగ్ 27, జశ్‌ప్రీత్ బుమ్రా బ్యాటింగ్ 19, ఎక్స్‌ట్రాలు : 06, **మొత్తం : (120 ఓవర్లలో 8 వికెట్లకు) 473.**

వికెట్ల పతనం : 1-104, 2-275, 3-279, 4-376, 5-403, 6-427, 7-427, 8-428.

బౌలింగ్ : జేమ్స్ అండర్సన్ 14-1-59-1, మార్క్‌వుడ్ 15-1-89-0, టామ్ హర్ట్లీ 39-3-126-2, షోయబ్ బషీర్ 44-5-170-4, బెన్ స్టోక్స్ 5-1-17-1, జో రూట్ 3-0-8-0.

సెమీస్‌లో సాత్విక్ జోడీ

- పోరాడి ఓడిన పి.వి సింధు
- ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ 750




పారిస్ (ఫ్రాన్స్) : భారత బ్యాడ్మింటన్ అగ్రశ్రేణి జోడీ సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జోరు కొనసాగుతుంది. ఫ్రెంచ్ ఓపెన్ పురుషుల డబుల్స్ విభాగంలో సాత్విక్, చిరాగ్ జోడీ సెమీఫైనల్లోకి ప్రవేశించింది. శుక్రవారం జరిగిన మెన్స్ డబుల్స్ క్వార్టర్‌ఫైనల్లో 21-19, 21-13తో థాయ్‌లాండ్ షట్లర్లు సుపాక్, కెద్రెన్ జోడీపై మనోళ్లు వరుస గేముల్లో గెలుపొందారు. 42 నిమిషాల్లో ముగిసిన క్వార్టర్‌ఫైనల్లో తొలి గేమ్‌లో టాప్ సీడ్ సాత్విక్, చిరాగ్‌లకు పోటీ ఎదురైంది. కానీ రెండో గేమ్‌ను ఏకపక్షంగా గెల్చుకున్నారు. తొలి గేమ్ ఆరంభంలో వెనుకంజ వేసిన సాత్విక్,చిరాగ్‌లు విరామ సమయానికి 8-11తో ఆధిక్యం కోల్పోయారు. ద్వితీయార్థంలో పుంజుకుని 12-12 వద్ద స్కోరు సమం చేశారు. 18-18 వరకు పోటాపోటీగా సాగిన గేమ్‌లో వరుస పాయింట్లతో తొలి గేమ్‌ను సొంతం చేసుకున్నారు. నేడు సెమీఫైనల్లో మూడో సీడ్ దక్షిణ కొరియా జోడీ మిన్, సియోలతో సాత్విక్,చిరాగ్‌లు తలపడనున్నారు.



మహిళల సింగిల్స్‌లో తెలుగు తేజం పి.వి సింధు పోరాటానికి తెరపడింది. మోకాలి గాయంతో నాలుగు నెలలు ఆటకు దూరమైన పి.వి సింధు.. మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో ఒలింపిక్ చాంపియన్ చేతిలో పోరాడి ఓడింది. గంటన్నరకు పైగా సాగిన మారథాన్ మ్యాచ్‌లో సింధు మూడు గేముల్లో తలొంచింది. 24-22, 17-21, 18-21తో చైనా షట్లర్ చెన్ యుఫెయ్‌కి సెమీస్ బెర్త్‌ను కోల్పోయింది. చెన్ యుఫెయ్‌ని చివరగా 2019 ప్రపంచ చాంపియన్‌షిప్స్ ఫైనల్లో ఓడించిన సింధు.. ఆ తర్వాత వరుసగా ఆమె చేతిలో పరాజయం పాలవుతూ వచ్చింది. తాజాగా పారిస్‌లోనూ అదే ఫలితం పునరావృతం అయ్యింది. మోకాలి గాయం నుంచి కోలుకున్న సింధు మునుపటి ఫామ్ అందుకుంది. కోర్టు అంతా కదులుతూ వేగంగా స్మాష్‌లు సంధించిన సింధును.. చెన్ యుఫెయ్ వ్యూహాత్మకంగా కట్టడి చేసింది. సింధు దూకుడుగా ఆడగా.. చెన్ యుఫెయ్ సహనంతో ఎదురు నిలిచింది. తొలి గేమ్‌ను టైబ్రేకర్‌లో సాధించిన సింధు.. ఆ తర్వాత వరుసగా రెండు గేములను స్వల్ప తేడాతో చేజార్చుకుంది.

ట్రయల్స్‌పై వెనక్కి తగ్గిన డబ్ల్యూఎఫ్ఐ

న్యూఢిల్లీ : ఒలింపిక్ క్వాలిఫయర్స్, ఆసియా చాంపియన్‌షిప్స్‌లో పోటీపడే భారత మల్లయోధులను ఎంపిక చేసేందుకు నిర్వహించే జాతీయ ట్రయల్స్ నిర్వహణపై సస్పెన్షన్‌కు గురైన భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) వెనక్కి తగ్గింది. జాతీయ ట్రయల్స్ నిర్వహణపై రెజ్లింగ్ సమాఖ్య ఫిబ్రవరి 26న ఇచ్చిన సర్క్యూలర్‌ను వెనక్కి తీసుకుంటున్నట్టు తాజాగా ఢిల్లీ హైకోర్టుకు తెలిపింది. దీంతో జాతీయ ట్రయల్స్ ఐఓసీ నియమించిన అడ్‌హాక్ కమిటీ ఆధ్వర్యంలోనే జరుగనున్నాయి. మార్చి 10-11న పటియాలలోని ఎన్ఎస్ఎన్ఐఎస్, సాయ్ సోనిపట్‌లో ఒలింపిక్ క్వాలిఫయర్స్, ఆసియా చాంపియన్‌షిప్స్ ట్రయల్స్ నిర్వహించనున్నారు.



మంచు విష్ణు

అద్భుత దృశ్యకావ్యం

మహాశివరాత్రి పర్వదినాన 'కన్నప్ప' ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. కన్నప్పగా విష్ణు మంచు అందరినీ ఆకట్టుకునేలా ఈ పోస్టర్‌లో కనిపిస్తున్నారు. ఇన్ని రోజులుగా కన్నప్ప నుంచి రిలీజ్ చేసిన కంటెంట్ ఒక ఎత్తు అయితే.. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ మరో ఎత్తు అన్నట్టుగా సినిమాపై మరింత హైప్ పెరిగింది.

'కన్నప్ప' ఓ దృశ్యం కావ్యంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఒక ధైర్యవంతుడైన యోధుడు, శివుని భక్తుడైన కన్నప్ప కథను తెరపైకి తీసుకొస్తున్నారు. కన్నప్ప అచంచలమైన విశ్వాసం తరతరాలుగా అందరిలోనూ స్ఫూర్తిని నింపుతూనే ఉంది. విష్ణు మంచు ఇంత గొప్ప పాత్రను అంతే గొప్పగా పోషిస్తున్నారు.

తాజాగా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ కన్నప్ప కథను సంపూర్ణంగా చెప్పేస్తోంది. ఈ పోస్టర్ పాత్రలోని ధైర్యం, క్యారెక్టర్‌లోని డెప్త్, ఇంటెన్సిటీని చూపిస్తోంది. ఈ ఫస్ట్ లుక్ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా ఎప్పటికీ చెరిగిపోని ముద్రను వేసేలా ఉంది. బాక్సాఫీస్‌పై విష్ణు మంచు ఆ విల్లు ఎక్కుపెట్టినట్టుగా కనిపిస్తోంది. తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో రిలీజ్ చేసిన పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది.

కన్నప్పపై భారీ అంచనాలుండగా, ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌తో మరింత బజ్ పెరిగింది. కన్నప్పను తెరపై చూసేందుకు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ భక్తి పురాణ గాథను ఎప్పుడెప్పుడు చూస్తామా? అని ఆసక్తిగా ఉన్నారు. మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ మూవీకి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో మోహన్ లాల్, ప్రభాస్, శరత్‌కుమార్ కీలక పాత్రలు పోషిస్తున్న సంగతి తెలిసిందే.

నవచిత్రం

మరో పక్కా మాస్ సినిమా



బాలకృష్ణ

నందమూరి బాలకృష్ణ, డైరెక్టర్ బాబీ కొల్లి ఓ సినిమా రూపొందుతున్న విషయం విదితమే. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎన్‌బికె 109 (వర్కింగ్ టైటిల్) నుండి చిత్ర బృందం ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేసింది. బాలకృష్ణ-బాబీ కాంబినేషన్ కారణంగా ఇప్పటికే ఏర్పడిన భారీ అంచనాలను.. ఈ గ్లింప్స్ మరో స్థాయికి తీసుకెళ్లేలా ఉంది.

యాక్షన్ సీక్వెన్స్‌తో రూపొందించిన గ్లింప్స్‌లో బాలకృష్ణను దర్శకుడు బాబీ‌నేచురల్ బోర్న్ కింగ్‌గా చూపించారు. కూల్‌గా, ప్రశాంతంగా కనిపిస్తూనే తనదైన శైలిలో పవర్ ఫుల్ డైలాగ్‌తో అదరగొట్టారు బాలయ్య. ఈ సినిమాలో బాలకృష్ణ కూలెస్ట్, క్రూయలెస్ట్‌గా కనిపిస్తారని ఇప్పటికే మేకర్స్ తెలిపారు. తాజాగా విడుదలైన గ్లింప్స్ దానికి రుజువులా ఉంది. బాలకృష్ణ తన టూల్ బాక్స్‌లో ఆయుధాలతో పాటు మాన్షన్ హౌస్ ఆల్కహాల్ బాటిల్‌ని తీసుకెళ్లడం మనం చూడవచ్చు. ఈ గ్లింప్స్ అభిమానులను, సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాలో సంచలనాలు సృష్టిస్తోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ బాబీ డియోల్ నటించబోతున్నట్లు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. దీంతో బాలకృష్ణ-బాబీ డియోల్ మధ్య అదిరిపోయే సన్నివేశాలను మనం ఆశించవచ్చు. ఎస్.థమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండగా, 'జైలర్' ఫేమ్ విజయ్ కార్తీక్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. నిరంజన్ ఎడిటింగ్ బాధ్యత నిర్వహిస్తున్న ఈ చిత్రానికి అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు.

కల్కిలో భైరవగా..



ప్రభాస్

ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఎపిక్ సాగా 'కల్కి 2898 ఎడి'. మహా శివరాత్రి శుభ సందర్భాన్ని పురస్కరించుకుంటూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్ పాత్ర పేరును 'భైరవ'గా పరిచయం చేశారు మేకర్స్.

చిత్ర బృందం సోషల్ మీడియాలో ఇదే విషయాన్ని అనౌన్స్ చేస్తూ, 'కాశీ భవిష్యత్తు వీధుల నుంచి 'భైరవ'ని పరిచయం చేస్తున్నాం' అని పేర్కొన్నారు.

ప్రభాస్ దృఢమైన శరీరాకృతితో కాల భైరవ వలె విధ్వంసకరంగా కనిపిస్తుండగా, బ్యాగ్ గ్రౌండ్‌లో భవిష్యత్తు కాశీ కనిపిస్తోంది. ఆధ్యాత్మిక భూమిని అటువంటి స్థితిలో చూడటం అన్ బిలివబుల్‌గా ఉంది. ప్రభాస్ స్పోర్ట్స్ పోనీటైల్‌తో కనిపించారు. అతని డ్రెస్సింగ్ స్టైల్ కూడా బాగా అడ్వాన్స్‌డ్‌గా ఉంది. టెక్నో షేడ్స్ ధరించడంతో పాటు చేతిపై పచ్చబొట్టు ఉంది. ఈ కథ 3101 బిజిఇ మహాభారత పురాణ సంఘటనల నుండి 2898 ఎడి కాలల మధ్య ఉంటుంది. వైజయంతీ మూవీస్‌పై అశ్వినీదత్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం ఇటలీలో జరుగుతోంది. అద్భుతమైన ప్రదేశాలలో ప్రభాస్, దిశా పటానీలపై ఒక పాటను చిత్రీకరిస్తున్నారు. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ కీలకమైన పాత్రల్లో నటిస్తున్న ఈ మైథాలజీ సైన్స్ ఫిక్షన్ విజువల్ వండర్ మూవీలో ప్రభాస్ సరసన దీపికా పదుకొణె హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రం మే 9న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది. అత్యంత భారీ అంచనాల నేపథ్యంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా కచ్చితంగా ఘన విజయం సాధిస్తుందనే నమ్మకాన్ని, అలాగే ఇప్పటివరకు ప్రేక్షకులు చూడని సరికొత్త ప్రపంచాన్ని ఈ చిత్రంతో చూడబోతున్నారనే ధీమాని మేకర్స్ వ్యక్తం చేశారు.

కత్తిలాంటి పిల్లవే కన్యాకుమారి


గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ జంటగా నటిస్తున్న సినిమా 'కన్యాకుమారి'. ఈ చిత్రాన్ని రాడికల్ పిక్చర్స్ బ్యానర్ పై దర్శక, నిర్మాతగా దామోదర రూపొందిస్తున్నారు. విలేజ్ బ్యాక్ డ్రాప్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ సినిమా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. మహా శివరాత్రి పండుగ సందర్భంగా శుక్రవారం సినిమా నుంచి 'కత్తిలాంటి పిల్లవే..' లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు.

ఈ సాంగ్‌కు దామోదర సృజన్ లిరిక్స్ అందించగా, సింగర్ ధనుంజయ్ పాడారు. రవి నిడమర్తి బ్యూటిఫుల్‌గా ట్యూన్ చేశారు. 'కొట్టావే పిల్లా నువ్వు మనసుని కొల్లగొట్టావే..చేశావే పిల్లా నువ్వు గుండెను గుల్ల చేశావే..వయ్యారాల సొగసుతోటి, చిన్నదాన సొగసుతోటి..గుండెల్లోన గుద్దావే..నా చిట్టి గుండెనెక్కి తొక్కేసావే..కత్తిలాంటి పిల్లవే.. కన్యాకుమారి..'అంటూ సాగుతుందీ పాట. ఈ సినిమా నుంచి ఇప్పటికే హీరో విజయ్ దేవరకొండ రిలీజ్ చేసిన టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ పాట కూడా ఇన్‌స్టంట్ హిట్ అయ్యేలా క్యాచీగా ఉంది. త్వరలోనే ఈ సినిమా రిలీజ్ డేట్‌ను మూవీ టీమ్ అనౌన్స్ చేయనున్నారు.



గీత్‌సైని, శ్రీచరణ్

గ్రామంలో దుష్టశక్తుల విశ్వరూపం



తమన్నా

సూపర్‌హిట్ ఓటీటీ చిత్రం 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్‌గా 'ఓదెల 2' చిత్రం ఇటీవలే కాశీలో గ్రాండ్‌గా ప్రారంభమైంది. అశోక్ తేజ దర్శకత్వంలో సంపత్ నంది క్రియేటర్‌గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్ బ్యానర్‌లపై డి మధు హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని, ఈ చిత్రంలో శివశక్తి పాత్రలో నటిస్తున్న తమన్నా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఓదెల గ్రామం చుట్టూ కేంద్రీకృతమై, సంస్కృతి, సంప్రదాయాలతో పాటు ఓదెల మల్లన్న స్వామి తన గ్రామాన్ని దుష్ట శక్తుల నుండి ఎలా రక్షిస్తాడనే అంశాలు చాలా అద్భుతంగా ఉండబోతున్నాయి. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహా ముఖ్య తారాగణం. యూనివర్సల్ అప్పీల్ ఉండే ఈ సినిమా నేషనల్ వైడ్‌గా విడుదల కానుందని మేకర్స్ తెలియజేశారు.



హత్యలు చేస్తున్న రాక్షసుడు ఎవరు?

శ్రీమణి ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై బిగ్ బాస్ ఫేమ్ అర్జున్ అంబటి, చైతన్య రావు హీరోలుగా కొరమీను ఫేమ్ కిశోరి దాత్రక్ హీరోయిన్‌గా, రవి శంకర్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'తెప్ప సముద్రం'. సతీష్ రాపోలు దర్శకత్వంలో నీరుకంటి మంజుల రాఘవేందర్ గౌడ్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రానికి పి.ఆర్ మ్యూజిక్ అందించాడు. ఈ రోజు శివరాత్రి సందర్భంగా ఈ చిత్ర టీజర్‌ను హీరో అల్లరి నరేష్ విడుదల చేశారు.

అమ్మాయిలు మర్డర్ మిస్టరీ వెనుక దాగున్న ఆ రాక్షసుడు ఎవరు అనే కోణంలో ఆద్యంతం ఒక మిస్టరీగా ఈ టీజర్‌లో చూపించారు. 2015లో తెలంగాణాలోని హాజీపూర్‌లో సంచలనం సృష్టించిన బావిలో స్కూల్ పిల్లల హత్యలు సంఘటన గుర్తుకు తెచ్చేలా ఉంది.

'ఓ మంచి సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాం' అని నిర్మాత నీరుకంటి మంజుల రాఘవేందర్ గౌడ్ తెలిపారు. దర్శకుడు సతీష్ రాపోలు మాట్లాడుతూ, 'ఏప్రిల్ 12న మా చిత్రాన్ని విడుదల చేస్తున్నాం' అని అన్నారు. హీరో అర్జున్ అంబటి మాట్లాడుతూ, 'మంచి థ్రిల్లర్ కాన్సెప్ట్‌తో మీ ముందుకు వస్తున్నాం' అని తెలిపారు.

తప్పిపోయిన పొట్టేల్ కోసం..

సినిమాలకు బిగినింగ్‌లో బజ్ తీసుకురావడంలో మ్యూజిక్ కీలక పాత్ర పోషిస్తుంది. విడుదలకు ముందు మ్యూజికల్ హిట్ అయిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద స్కోర్ చేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది. సంగీతం ప్రాముఖ్యత గురించి బాగా తెలిసిన పొట్టేల్ నిర్మాతలు సౌండ్‌ట్రాక్‌ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఇప్పటికే ఈ సినిమాలోని మొదటి రెండు పాటలు చార్ట్‌బస్టర్‌గా నిలిచాయి. మహా శివరాత్రి సందర్భంగా, సాహిత్ మోత్కూరి దర్శకత్వం వహించిన పొట్టేల్ నుంచి మేకర్స్ థర్డ్ సింగిల్ శంకర పాటని విడుదల చేశారు

ఈ డివైన్ నెంబర్‌ని శేఖర్ చంద్ర స్వరపరచగా, కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించారు. శాండిల్య పిసాపాటి పాడారు. బోనాల కోసం బలి ఇవ్వబోతున్న పొట్టేల్‌ను పోగొట్టుకున్న కథానాయకుడు యువ చంద్రకృష్ణ పొట్టేల్ వెదికిపట్టుకోవడానికి అన్ని మార్గాలు అన్వేషిస్తాడు. కంపోజింగ్ అత్యద్భుతంగా ఉంది, సాహిత్యం, గానం ఆకట్టుకుంది. నిసా ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్‌పై సురేష్ కుమార్ సడిగే నిర్మిస్తున్న ఈ చిత్రంలో అనన్య నాగళ్ల కథానాయిక.



యువ చంద్ర కృష్ణ

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

సెల్ఫీలు.. నమో పోస్ట్‌ల మీదనే ధ్యాసనా?

వర్సిటీలో జరిగిన నేరాలపై స్పందించరా?

- యూపీలో పేపర్ లీక్‌లపై ప్రధాని స్పందన కరువు : మోడీపై విద్యార్థులు, విద్యావేత్తల అసంతృప్తి


(ఫైల్)

న్యూఢిల్లీ : ప్రధాని మోడీ స్వంత నియోజకవర్గం వారణాసిలో గల ప్రతిష్టాత్మక బనారస్ హిందూ యూనివర్సిటీ (బీహెచ్‌యూ)లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఎంతో మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తుంటారు. ప్రధాని నియోజకవర్గంలో గల బీహెచ్‌యూపై మీడియా, ప్రజలు, విద్యార్థుల దృష్టి సహజం. అయితే, అలాంటి బీహెచ్‌యూను కొన్ని రోజుల కిందట మోడీ సందర్శించారు. విద్యార్థులనుద్దేశిస్తూ ప్రసంగించారు. సాధారణంగా ప్రధాని స్థాయిలో ఉన్న వ్యక్తి అక్కడ ఉన్న విద్యార్థులకు భవిష్యత్తుపై సూచనలు, దేశ అభివృద్ధిలో వారు తోడ్పాటునందించాల్సిన తీరు వంటి అంశాలపై మాట్లాడుతుంటారు. కానీ, మోడీ మాత్రం.. తన ప్రసంగంలో 'సెల్ఫీలు తీసుకోండి.. నమో యాప్‌లో పోస్ట్ చేయండి.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)ను ఉపయోగించి ఫోటోలు చూసుకోండి' అంటూ విద్యార్థులకు సూచించారు. దీంతో ప్రధాని ప్రసంగంపై విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

ప్రధాని స్థాయిలో ఉన్న వ్యక్తి అందుకు తగ్గ హోదాలో మాట్లాడితే బాగుంటుందనీ, ఇటీవల వర్సిటీలో జరిగిన నేరాలపై స్పందించకపోవటం శోచనీయమని అంటున్నారు. " ప్రపంచ, దేశ అధ్యక్షులు, ప్రధానమంత్రులు విద్యా సంస్థలు, విశ్వవిద్యాలయాలను సందర్శించినప్పుడు, వారు జ్ఞానం, సైన్స్, ఫిలాసఫీ, చరిత్ర, ప్రపంచం, సమాజం గురించి కొత్త సమాచారాన్ని అందిస్తారు. పాత వాటికి కొత్త వివరణను అందిస్తారు. శ్రోతలకు జ్ఞానాన్ని పెంపొందించటమే కాకుండా కొత్త విషయాలపై ఆసక్తి కలిగేలా ప్రసంగాలను, ప్రోత్సాహాన్ని ఇస్తారు. మోడీ ఇలా చేస్తాడని ఎవరూ ఊహించి ఉండరు" అని వారు చెప్తున్నారు.

కొన్ని నెలల క్రితం ఈ క్యాంపస్‌లో బీజేపీకి చెందిన యువ నాయకులు, కన్వీనర్ కునాల్ పాండే, కో-కన్వీనర్ సాక్షం పటేల్, బీజేపీ ఐటీ సెల్ వర్కింగ్ కమిటీ సభ్యుడు ఆనంద్‌లు ఐఐటీ విద్యార్థినిపై సామూహిక లైంగికదాడికి పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ దారుణం తర్వాత వారు ముగ్గురూమధ్యప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించటానికి చాలా సురక్షితంగా భోపాల్‌కు చేరుకున్నారు. లైంగికదాడి బాధితురాలు, ఆమె కుటుంబ సభ్యులే కాదు.. సమాజం కూడా ఈ దారుణమైన ఘటనపై విస్మయం వ్యక్తం చేసింది. అదే క్యాంపస్‌లో దేశ ప్రధాని మాట్లాడుతున్న సందర్భంగా ఆయన స్పందన కోసం ఎదురు చూసింది. దారుణానికి ఖండించి నిందితులపై కఠిన చర్యలకు ఉపక్రమిస్తారని భావించింది. కానీ, మోడీ అలా ఏమీ చేయలేదనీ, అంతా సవ్యంగానే ఉన్నట్టు సంబంధం లేని ప్రసంగం చేశాడని క్యాంపస్‌లోని కొందరు విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

యూపీలోని ఏడు వేల ఉద్యోగాల కోసం నిర్వహించిన పరీక్ష ప్రశ్న పత్రం లీక్ కావటంపై అక్కడి యువత తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో నెలలుగా కష్టపడి..కోచింగ్‌లకు వెళ్లి.. పరీక్ష ఫీజులు చెల్లించి.. చివరకు పరీక్షలు రాస్తే.. ప్రశ్న పత్రం లీక్ కావటం తమను మానసికంగా దెబ్బ తీసిందని నిరుద్యోగ యువత అంటున్నది. యూపీలోని అన్ని రైల్వే స్టేషన్లలో ఆందోళనకు దిగింది. అయితే, దీని గురించి మోడీ నుంచి ఎలాంటి స్పందనా రాలేదని అక్కడి విద్యార్థులు అంటున్నారు. పరీక్షలపై చర్చ పేరుతో టీనేజర్లకు, యువతకు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు మెలకువలు నేర్పిన మోడీ..ఈ అభ్యర్థుల గురించి ఒక్క మాట కూడా మాట్లాడకపోవటం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు.

"ఈ విషయాలపై మాట్లాడితే దేశంలోని ఉపాధిపై కూడా మాట్లాడాల్సి వస్తుందని ఆయనకు తెలుసు. ఈ విషయం వెలుగులోకి వస్తే, ఇది గత అర్ధ శతాబ్దంలో అత్యధిక నిరుద్యోగిత రేటుకు దారి తీస్తుంది. డిగ్రీలు, డిప్లొమాలు ఉన్న ఇంజనీర్లకు ఉద్యోగాలు అందించే దారుణమైన పరిస్థితిని కూడా వెలుగులోకి తెస్తుంది. సంవత్సరాల క్రితం నిర్వహించిన పోటీ పరీక్షల ప్రస్తావన కూడా చర్చకు వస్తుంది" అని సామాజిక కార్యకర్తలు అంటున్నారు. విద్యార్థులకు జ్ఞానాన్ని పెంపొందించే ప్రసంగాలు చేయకుండా.. బీజేపీ, ఆరెస్సెస్ సిద్ధాంతాన్ని రుద్దటమే లక్ష్యంగా 'హిందూత్వ' ప్రసంగాన్ని వినిపించటం ఏ మాత్రమూ సరికాదని చెప్తున్నారు.

నకిలీ పత్రాలతో భూఆక్రమణ

- గజ్వేల్ తహసీల్దార్‌తో సహా మరో ఇద్దరు అరెస్టు
- పరారీలో తొమ్మిది మంది



నవతెలంగాణ-గజ్వేల్

నకిలీ ధృవపత్రాన్ని సృష్టించి ఓ భూమిని ఆక్రమించినందుకు కొత్తపల్లి మాజీ తహసీల్దార్ (ప్రస్తుత గజ్వేల్ తహసీల్దార్) చిల్ల శ్రీనివాస్‌ను గురువారం కరీంనగర్ పోలీసులు అరెస్టు చేశారు. చిల్ల శ్రీనివాస్‌తో పాటు అతనికి సహకరించినవారిపై కరీంనగర్ సీతారాంపూర్‌కు చెందిన బొంతల రఘు రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో 12 మందిపై కేసు నమోదు కాగా వారిలో ముగ్గురుని అదుపులోకి తీసుకున్నారు.. మరో 9 మంది పరారీలో ఉన్నారు. అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించిన ముగ్గురిలో గజ్వేల్ తహసీల్దార్ చిల్ల శ్రీనివాస్ (ఏ వన్), అతని బినామీ అయిన చంద సంతోష్ (గోదావరిఖని, కళ్యాణ్ నగర్), కొత్తపల్లి ఎమ్మార్వో ఆఫీసులో వీఆర్ఏగా పని చేసి ప్రస్తుతం తూంకుంట మున్సిపల్ ఆఫీస్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న పల్లె జీవన్ (ఏ టూ) ఉన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

కరీంనగర్ సీతారాంపూర్‌కు చెందిన బొంతల రఘు.. తాత ఐలయ్యకు చెందిన ఆరేపల్లి, రేకుర్తిల్లోని 3.250 ఎకరాల భూమిని తన తండ్రి రాజుకు, చిన్నాన్నకి 2012లో సమాన భాగాలుగా పంచి రిజిస్ట్రేషన్లు చేయించారు. కాగా, ఆరేపల్లిలోని భూమి సక్రమంగా రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడంతో పాటు అన్‌లైన్‌లో కూడా చూపెడుతోంది. కానీ రేకుర్తికి చెందిన సర్వేనెంబర్ 29లోనిభూమి మాత్రం రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ అయినా ఆన్‌లైన్‌లో మాత్రం చూపించడం లేదు. ఈ విషయమై అప్పుడున్న కొత్తపల్లి తహసీల్దార్ చిల్ల శ్రీనివాస్‌ను రఘు సంప్రదించగా సమస్య పరిష్కరించేందుకు.. లంచంగా ఆ భూమి నుంచి 30 గుంటల భూమిని తహసీల్దార్ పేరిట రిజిస్ట్రేషన్ చేయించాలని డిమాండ్ చేయగా.. దానికి రాజు ఒప్పుకోలేదు. దాంతో 2015లో ఐలయ్య చనిపోగా సదరు తహసీల్దార్.. 2016లో బాధితుని నానమ్మ పేరిట ఐలయ్య రిజిస్ట్రేషన్ చేసినట్టుగా నకిలీ డాక్యుమెంట్స్ సృష్టించాడు. బాధితుని బంధువులతో కుమ్మక్కయ్యి నాన్నమ్మ నుంచి అదే ఆఫీసులో ధరణి ఆపరేటర్‌గా పనిచేస్తున్న అప్పటి వీఆర్ఏ పల్లె జీవన్ సహాయంతో, 2022 ఆగస్టులో బాధితుడి చిన్నాన్న, తన నలుగురి మేనత్తల పేరిట ఒక్కొక్కరికి నాలుగున్నర గుంటలు, ఎమ్మార్వో బినామీ అయిన గోదావరిఖని కళ్యాణ్ నగర్‌కు చెందిన చందా సంతోష్ పేరిట 30 గుంటల భూమిని మార్చినట్టు బాధితుడు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టగా విచారణలో బాధితులు తెలిపిన వివరాలు నిజమేనని తేలడంతో ఈ ఘటనలో నిందితులైన 12 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో గజ్వేల్ తహసీల్దార్ శ్రీనివాస్, చంద సంతోష్, బొంతల రవి, బొంతల లావణ్య, ఉప్పుల కనక లక్ష్మి, దాడి రాధ, చుప్ప మంజుల, చిలువేరు స్వప్న, చిలువేరు మల్లేశం, పల్లె జీవన్, వినోద్, బుచ్చిరాజుపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. వీరిలో 9మంది పరారీలో ఉండగా, ముగ్గురిని అదుపులోకి తీసుకొని శుక్రవారం కోర్టులో హాజరుపరిచారు. కేసును పూర్తిగా పరిశీలించిన అనంతరం మెజిస్ట్రేట్ నిందితులకు 14 రోజుల రిమాండ్ విధించగా కొత్తపల్లి పోలీసులు ముగ్గురు నిందితులను కరీంనగర్ జైలుకు తరలించారు.

ముగిసిన పాశ్చాత్య దేశాల ఆధిపత్యం !

- హంగేరియన్ ప్రధాని



పాశ్చాత్య ఆధిపత్య యుగం ముగిసిందని, కొత్త ప్రపంచ క్రమం ఆవిర్భవిస్తున్నదని హంగేరియన్ ప్రధాని విక్టర్ ఓర్బన్ అన్నారు. అయితే పెద్ద కూటములలో చేరిపోవాలని ఒత్తిడి పెరుగుతున్నప్పటికీ హంగరీ తనదైన స్వతంత్ర మార్గాన్నికొనసాగిస్తుందని ఆయన చెప్పాడు. ఉక్రెయిన్ వివాదంపై పాశ్చాత్య విధానాన్ని హంగేరియన్ ప్రధాన మంత్రి తీవ్రంగా విమర్శిస్తాడు. రష్యాపై విధించిన ఆంక్షలు ప్రతికూల ఫలితాలను ఇస్తాయని, ఉక్రెయిన్ కు ఆయుధాల పంపిణీ ప్రమాదకరమైనదని, దానితో ఘర్షణ మరింతగా పెరుగుతుందని విక్టర్ ఓర్బన్ అన్నాడు. బుడాపెస్ట్ మరింత రక్తపాతాన్ని నివారించడానికి, యుద్ధానికి ముగింపు పలికేందుకు ఇరు దేశాలను ఆహ్వానించింది. అయితే ఉక్రెయిన్ అందుకు నిరాకరించిందని ఆయన చెప్పాడు. పాశ్చాత్య ఆధిపత్యం ముగిసిందనే విషయాన్ని ఇప్పుడు అందరూ అంగీకరిస్తున్నదేనని మంగళవారంనాడు జరిగిన రాయబారుల వార్షిక సమావేశంలో ఓర్బన్ అన్నట్టు ఎమ్‌టిఐ వార్తా సంస్థ తెలిపింది. రూపుదిద్దుకుంటున్న కొత్త ప్రపంచ క్రమాన్ని, అభివృద్ధి చెందుతున్న పోకడలను నిరంతరం గమనిస్తూ, విశ్లేషించాలని ఆయన హంగేరియన్ దౌత్యవేత్తలను ఆయన కోరాడు. యూరోపియన్ యూనియన్, నాటో కూటమిలో తన దేశం సభ్యదేశంగా ఉన్నప్పటికీ హంగరీ సార్వభౌమ స్వతంత్ర విధానాలను కొనసాగిస్తుందని ఓర్బన్ చెప్పారు. బలమైన భౌగోళిక రాజకీయ కూటములతో హంగేరీ వంటి దేశాలకు స్వతంత్రంగా వ్యవహరించటం కష్టమౌతుందని ఆయన వివరించాడు. ఉక్రెయిన్ సంఘర్షణను "ప్రాక్సీ వార్(వెనుక నుంచి మూడవ శక్తి నడిపించే యుద్ధం)"గా ఓర్బన్ అభివర్ణించాడు.

'సురభి' మహిళాదినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సురభి కళాక్షేత్రం ఆధ్వర్యంలో పంజాగుట్ట దుర్గా అపార్ట్‌మెంట్స్‌లో నిర్వహిస్తున్న వాయిస్ అండ్ స్పీచ్ వర్క్‌షాప్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ వేడుకల్లో ప్రముఖ రచయిత్రి, ఆలిండియా రేడియో వ్యాఖ్యాత అయినంపూడి శ్రీలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. స్త్రీ సమానత్వమే సమాజాభివృద్ధికి తొలి మెట్టు అనీ, దానివల్ల దేశ ముఖచిత్రమే మారిపోతుందని అన్నారు. దినోత్సవం పేరుతో ఒక్కరోజు మహిళల్ని గౌరవించడం కాదనీ, రోజూ వారికి ఆ గుర్తింపు ఇవ్వాలని ఆకాంక్షించారు. మరో కవయిత్రి, విశ్లేషకురాలు శ్రీమతి కళా తాటికొండ మాట్లాడుతూ మహిళలు ఇంటాబయటా సవాళ్లను ఎదుర్కొంటూనే అన్ని రంగాల్లో తమదైన ప్రతిభ కనబరుస్తున్నారని చెప్పారు. వాయిస్ అండ్ స్పీచ్ వర్క్‌షాప్ డైరెక్టర్ డాక్టర్ సురభి రమేష్ మాట్లాడుతూ భావప్రకటన స్వేచ్ఛతోనే సమాజంలో మహిళలకు సముచిత స్థానం లభిస్తుందనీ, దానికోసమే తమ సంస్థ కృషి చేస్తుందని తెలిపారు. లైఫ్ మేనేజ్‌మెంట్ కోచ్ డాక్టర్ సాయి ఆచార్య, రేడియో జాకీ స్వాతి బొలిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

ఉల్లి ఎఫెక్ట్

- తగ్గనున్న ఉద్యానపంట ఉత్పత్తి
- తొమ్మిదేండ్లలో తొలిసారి ఇలా
- కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అంచనాలు



న్యూఢిల్లీ : దేశంలో తొమ్మిదేండ్లలో తొలిసారిగా ఉద్యాన పంట (పండ్లు, కూరగాయలు, సుగంధద్రవ్యాలు, ఇతరాలు) ఉత్పత్తి కొద్దిగా పడిపోనున్నట్టు తెలుస్తున్నది. గతేడాది 355.5 మిలియన్ టన్నులు (ఎం.టీ)గా ఉన్న ఉత్పత్తి.. 2023-24లో 355.2 ఎం.టీలకు పడిపోవచ్చని అంచనా. మిగతా అన్ని పంటల ఉత్పత్తి బాగానే ఉన్నా.. ఉల్లి ఉత్పత్తి పడిపోవటమే దీనికి కారణంగా తెలుస్తున్నది. ఒకవేళ ఈ అంచనాలే నిజమైతే.. 2014-15 తర్వాత ఏటికేడు స్థిరంగా పెరిగిన ఉద్యానపంట ఉత్పత్తి తొలిసారిగా పడిపోతుంది. 2023-24కు సంబంధించి ఇటీవల వ్యవసాయ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ముందస్తు అంచనాలు ఈ విషయాన్ని వెల్లడిస్తున్నాయి.

2022-23 ఏడాదితో పోల్చుకుంటే.. 2023-24లో పంట విస్తీర్ణం 1 శాతం పెరిగినప్పటికీ ఉత్పత్తి పడిపోయే అవకాశ మున్నదని వివరిస్తున్నాయి. 2023లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదుకావటంతో నేలలో తేమ శాతం తగ్గిందనీ, శీతాకాలంలో కూరగాలయ పంట ఉత్పత్తిపై ముఖ్యంగా ఉల్లి, ఆలుగడ్డపై ప్రభావం చూపిందని అధికారిక వర్గాలు విశ్వసిస్తున్నాయి. ఈ కారణంగా 2022-23లో 212 ఎం.టీలుగా ఉన్న ఉత్పత్తి.. 2023-24లో 209 ఎం.టీలకు పడిపోనున్నట్టు తెలుస్తున్నది. ఇక టమాటా ఉత్పత్తి పెరగనున్నట్టు అంచనా. అలాగే, క్యాబేజీ, క్యాలీఫ్లవర్, గుమ్మడి, ఇతర పంటల ఉత్పత్తి కూడా పెరగనున్నట్టు అంచనాలు వెల్లడిస్తున్నాయి.

పండ్ల ఉత్పత్తి చక్కగానే ఉండనున్నట్టు తెలుస్తున్నది. 2022-23లో 110 ఎం.టీలుగా ఉన్న ఉత్పత్తి.. 2023-24లో 112 ఎం.టీలకు పెరగనున్నట్టు అంచనా. అరటి, మండరిన్, మామిడి ఉత్పత్తిలో పెరుగుదలే ఇందుకు కారణం. కిందటేడాదితో పోలిస్తే.. 2023-24లో ఉల్లి ఉత్పత్తి దాదాపు 16 శాతం తగ్గనున్నది. దీంతో దేశంలో ఉల్లి ధరలను నియంత్రించే ఉద్దేశంతో కేంద్రం ఇప్పటికే ఎగుమతులపై నిషేధం విధించింది. 2022-23లో ఉల్లి ఉత్పత్తి 302 లక్షల టన్నులుగా కాగా.. 2023-24లో ఇది దాదాపు 254 లక్షల టన్నులకు పడిపోవచ్చని అంచనా. ఉల్లి పంట అధికంగా ఉండే మహారాష్ట్రలో 34 లక్షల టన్నులు, కర్నాటకలో పది లక్షల టన్నులు, ఆంధ్రప్రదేశ్‌లో 3 లక్షల టన్నులు పడిపోవటం కారణంగా మొత్తం ఉత్పత్తి తగ్గటానికి కారణమవుతున్నదని మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

అవగాహన లేకుండానే ఎలివేటర్ కారిడార్ శంకుస్థాపన

- బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అవగాహన లేకుండానే కంటోన్మెంట్ పరిధిలో డబుల్ డెక్కర్ కారిడార్‌ను కాదనీ, ఎలివేటెడ్ కారిడార్ కోసం సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ విమర్శించారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేవలం లోక్‌సభ ఎన్నికల్లో లబ్ది పొందేందుకే రేవంత్ రెడ్డి ఎత్తుగడ వేశారని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ ఎన్నో ప్రయత్నాల ఫలితంగా కేంద్ర రక్షణ శాఖ భూములు ఇవ్వడానికి అంగీకరించిందని గుర్తుచేశారు. కంటోన్మెంట్ భూముల విషయంలో చిక్కులు విప్పేందుకు మాజీ మంత్రి కేటీఆర్ కేంద్రంలో మంత్రులు సుష్మ స్వరాజ్ నిర్మల్ సీతారామన్, రాజనాథ్ సింగ్ తదితరులను కలిశారని తెలిపారు. దీంతో కేంద్రం గతేడాది ఆగస్టు 23న రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించేందుకు అంగీకరించిందని చెప్పారు. ఈ విషయంపై కంటోన్మెంట్ బోర్డు నిర్వహించిన సమావేశానికి స్థానిక ఎంపీగా రేవంత్ రెడ్డి హాజరు కాలేదని విమర్శించారు. ఎన్ని భూములు కావాలనే విషయంలో కూడా రేవంత్ రెడ్డికి అవగాహన లేదని ఎద్దేవా చేశారు. బీజేపీతో బీఆర్ఎస్ ఘర్షణ పడినందునే ప్రాజెక్టుల రాలేదని విమర్శిస్తున్న రేవంత్ రెడ్డి బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కయ్యారని ఎందుకు ఆరోపిస్తున్నారని ప్రశ్నించారు.

కేటీఆర్‌కు మద్రాస్ ఐఐటీ ఆహ్వానం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అంత్రపెన్యూరల్ ఫెస్టివల్‌లో ప్రసంగించేందుకు తమ సంస్థకు రావాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కే.తారకరామారావుకు ఐఐటీ మద్రాస్ ఆహ్వానం పలికింది. ఈ మేరకు శుక్రవారం కేటీఆర్‌కు ఆహ్వానపత్రికను పంపింది. ప్రతి ఏటా నిర్వహించే ఈ- సమ్మిట్‌కు దేశ విదేశాల నుంచి అంత్రపెన్యూరల్ రంగంలో కీలకమైన వ్యక్తులను, సంస్థల అధిపతులను, పాలసీ మేకర్లను, ప్రముఖ వ్యక్తులను ఐఐటీ మద్రాసు ఆహ్వానిస్తున్నది. అంత్రపెన్యూరల్ ఔత్సాహికులకు దిశా నిర్దేశం చేయాలని కేటీఆర్‌కు పంపిన ఆహ్వానంలో కోరింది. దేశంలోనే అంతర్జాతీయ గుర్తింపు ఐఎస్ఓ సర్టిఫికేషన్ కలిగిన ఏకైక కార్యక్రమం ఇది. ఈసారి సమ్మిట్‌కు కేంద్రమంత్రి పీయూష్ గోయల్, ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుల్లో ఒకరైన క్రిస్ గోపాలకృష్ణన్, హెచ్‌సీఎల్ సహ వ్యవస్థాపకులు అజయ్ చౌదరి, తదితరులు హాజరుకానున్నారని ఐఐటీ మద్రాసు పేర్కొంది.

మా పోరాట ఫలితమే గ్యాస్ ధరల తగ్గింపు

- మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు సునీతారావు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మహిళా కాంగ్రెస్ పోరాట ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరను వందకు తగ్గించిందని మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు సునీతారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ పోరాటంతో గ్యాస్ ధరలు తగ్గడం హర్షణీయమని తెలిపారు.

కేంద్రం నిధులు విడుదల చేయకపోతే బీజేపీ కార్యాలయాలను ముట్టడిస్తాం

- ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జాతీయ ఆరోగ్య మిషన్‌కు బకాయి ఉన్న రూ.వెయ్యి కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని కేంద్రంలోని బీజేపీ సర్కార్‌ను ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది. లేకపోతే రాష్ట్రంలోని బీజేపీ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించింది. ఈ మేరకు ఆ యూనియన్ రాష్ట్ర అధ్య7్షలు ఎం.నరసింహ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నేషనల్ హెల్త్ మిషన్ పరిధిలో పని చేస్తున్న 17 వేల మంది కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు మూడు నెలలుగా జీతాలు రావడం లేదని తెలిపారు. గత ఆరు నెలల నుంచి కేంద్రం నిధులు ఇవ్వకపోవడమే ఈ పరిస్థితికి కారణమని ఎన్‌హెచ్ఎం డైరెక్టర్ చెప్పారని గుర్తుచేశారు. దీంతో ఉద్యోగులను ఆదుకునేందుకు ప్రత్యేక నిధులు విడుదల చేయాలని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశారని గుర్తుచేశారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులను తీసుకురాలేని బీజేపీ నాయకులు ఎదురుదాడి చేస్తున్నారని విమర్శించారు. ఉద్యోగులు, వారి కుటుంబాలు అర్ధాకలితో అలమటిస్తుంటే ఎందుకు స్పందించడం లేదని బీజేపీ నాయకులను ఆయన ప్రశ్నించారు.

అగ్గి తగిలితే..బుగ్గి

- నల్లమలతోపాటు మైదాన ప్రాంతంలోనూ..
- విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమౌతున్న ఆస్తులు
- వరుస ప్రమాదాలతో కోట్లలో ఆస్తి నష్టం
- అగ్నిమాపక సిబ్బంది అప్రమతం





నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వేసవి కాలం ఇంకా మొదలే కాలేదు. కానీ, అప్పుడే అగ్నిప్రమాదాలు మొదలయ్యాయి.. ప్రతి వేసవి కాలంలో నల్లమలలో వందలాది ఎకరాల్లో చెట్లు అగ్నికి ఆహుతవుతున్నాయి. మైదాన ప్రాంతంలో సైతం వరుస అగ్ని ప్రమాదాలు జరిగి కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతోంది. ముఖ్యంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో లక్షల విలువైన ఆస్తులు కాలిపోతున్నాయి. మంటలను ఆర్పే యంత్రాలు ఆశించిన స్థాయిలో లేవు. విశాలమైన నల్లమలలో అగ్నిమాపక కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నేతలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

వేసవి కాలం అటవీ ప్రాంతంలో నివసించే చెంచులు, గిరిజనులు, వణ్యప్రాణులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. ఎప్పుడు ఎక్కడ మంటలు చెలరేగుతాయో తెలియని పరిస్థితులున్నాయి. ఈ ఏడాది ఇప్పటికే నల్లమలలో ఐదు సార్లు మంటలు చెలరేగి 250 హెక్టార్లకు పైగా అడవి కాలిపోయింది. ఫిబ్రవరి 18న చెలరేగిన మంటల వల్ల మూడు చెంచు గుడిసెలతోపాటు 100 ఎకరాల అడవి పూర్తిగా దగ్ధమైంది. గత నెల 27న రాంపూర్ అటవీ ప్రాంతంలో మంటలు అంటుకున్నాయి. ఫారెస్టు అధికారులు ఎంత ప్రయత్నించినా.. మంటలు అదుపులోకి రాలేదు. చివరికి అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పారు. 21న అప్పాయిపల్లి బీట్ పరిధిలోనూ.. మంటలు చెలరేగాయి. ఒక సారి అగ్ని చెలరేగితే.. అడవి ప్రాంతం మొత్తం అలజడిగా మారుతోంది. గొర్రెలు, మేకల పెంపకందారులు భయాందోళనకు గురవుతున్నారు.

మైదాన ప్రాంతంలోనూ మంటలు చెలరేగుతున్నాయి. పెద్దకొత్తపల్లి మండలం గంట్రావుపల్లిలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఊరంతా అంధకారం అయింది. వ్యవసాయ సామాగ్రి, పశువుల గడ్డి తదితర వస్తువులు బూడిదయ్యాయి. కూలర్లు, టీవీలు, ఫ్రిడ్జీలు కాలిపోయాయి. గ్రామంలో అధికారిక లెక్కల ప్రకారం రూ.70 లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని తెలుస్తోంది. లింగాల మండలం క్యాంపు రాయారంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. విద్యుత్ వైర్లు తగిలి పైపులు, వైర్లు, స్ప్రింక్లర్ సామాగ్రి, గడ్డి పూర్తిగా కాలిపోయాయి. ఈ సమయాల్లో మంటల త్వరగా నివారించడానికి సరైన సౌకర్యాలు లేవు. అగ్నిమాపక యంత్రాల లోపం తీవ్రంగా ఉంది. విస్తారమైన నల్లమల అటవీ ప్రాంతంలో రెండే ఫైర్‌స్టేషన్లు ఉన్నాయి. మరో రెండు స్టేషన్లు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఫైర్‌స్టేషన్‌లో సిబ్బంది కొరత కూడా ఉంది. అన్నిటికీ మించి ఆధునిక యంత్ర సామాగ్రిని అందుబాటులో ఉంచితే ప్రమాదాల నివారణకు ఉపయోగకరంగా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఆధునిక ఫైర్ ఇంజన్ మరొకటి కావాలి

వేసవిలో మంటలు ఆర్పడానికి తగిన సౌకర్యాలున్నాయి. ముఖ్యంగా సిబ్బందిని ఇటీవల నియామకం చేశాం. ఫైర్‌స్టేషన్‌లో ఒకటే ఫైరింజన్ ఉంది. మరొకటి అయితే మంటలను వెంటనే ఆర్పే అవకాశాలున్నాయి. ఒకేసారి రెండు ప్రదేశాలలో మంటలు చెలరేగితే ఒక దగ్గర నష్టం జరుగుతోంది. అందుకే రెండో యంత్రం ఉంటే ప్రయోజనం.

- కిశోర్ డీఎఫ్ఓ
మమబూబ్‌నగర్ జిల్లా

బిజినెస్

మేలో మళ్లీ స్పెక్ట్రం వేలం



- ఎనిమిది బ్యాండ్‌ల విక్రయం
- టెలికం శాఖ వెల్లడి

న్యూఢిల్లీ : మరోమారు స్పెక్ట్రం వేలానికి టెలికం శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. వచ్చే మే 20 నుంచి ఎనిమిది బ్యాండ్‌ల కోసం స్పెక్ట్రం వేలం ప్రారంభం కానుంది. ఇందులో పాల్గొనే టెలికం కంపెనీల నుంచి దరఖాస్తులను అహ్వానించనున్నట్లు డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికం (డిఒటి) శుక్రవారం తెలిపింది. వచ్చే సోమవారం నుంచే దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ప్రకటించింది. ఇందుకు ఏప్రిల్ 22ను చివరి తేదీగా నిర్ణయించింది. ప్రాసెసింగ్ ఫీజు ధరను రూ.1లక్షగా నిర్ణయించింది. అన్ని రకాల బ్యాండ్లలో 10,523.15 మెగాహెర్ట్జ్ స్పెక్ట్రమ్‌ను రూ.96,317.65 కోట్ల రిజర్వ్ ధరతో వేలం వేయడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గత సారి విక్రయించబడని అన్ని స్పెక్ట్రమ్‌లు మళ్లీ బిడ్డింగ్‌కు సిద్ధంగా ఉంటాయి. 800, 900, 1800, 2100, 2300, 2500, 3300 ఎంహెచ్‌జడ్, 26 జిహెచ్‌జడ్ బ్యాండ్‌లలోని ఎయిర్‌వేవ్‌లు, వాయిస్, డేటా స్పెక్ట్రమ్ అధిక భాగాన్ని కవర్ చేస్తూ అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి. కాగా.. మే 6న బిడ్డర్ల ప్రీ క్వాలిఫికేషన్, మే 9న తుది బిడ్డర్ల జాబితాను వెల్లడించనున్నారు. మే 13, 14 తేదీల్లో మాక్ వేలం ఉంటుందని డాట్ నోటీసులో పేర్కొంది.

ఫ్రీక్వెన్సీ అసైన్‌మెంట్ తేదీ నుండి 20 సంవత్సరాల పాటు స్పెక్ట్రమ్‌ను ఉపయోగించుకునే హక్కు టెలికాం కంపెనీలకు ఉంటుంది. యూనిఫైడ్ యాక్సెస్ లైసెన్స్ (యుఎఎల్)ని కలిగి ఉన్న లేదా స్వీకరించడానికి షరతులను కలిగి ఉన్న అన్ని సంస్థలు వేలంలో పాల్గొనవచ్చు. ప్రభుత్వం జారీ చేసిన, లైసెన్స్‌లు వైర్డు, వైర్‌లెస్ టెక్నాలజీలు ఒకే బలమైన నెట్‌వర్క్‌గా కలిసి పని చేయడానికి అనుమతిస్తున్నట్లు డిఒటి పేర్కొంది. టెలీకాం రంగంలోకి కొత్తగా ప్రవేశించినవారు కూడా ఒక్కో లైసెన్స్ సర్వీస్ ఏరియాకు రూ. 100 కోట్ల నికర విలువను చూపవలసి ఉంటుంది.

స్పెక్ట్రం లైసెన్స్‌లను భారతీయ సంస్థలకు మాత్రమే ఇవ్వబడుతుందని స్పష్టం చేసింది. విదేశీ దరఖాస్తుదారులు దానిని పొందేందుకు భారతీయ కంపెనీని ఏర్పాటు చేయవచ్చు. విదేశీ సంస్థలు నేరుగా వేలంలో పాల్గొనడానికి, భారతీయ కంపెనీ ద్వారా లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి అనుమతించబడతాయి. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల కోసం ఆటోమేటిక్ మార్గంలో 100 శాతం ఈక్విటీ వాటాను కలిగి ఉంటారు. భారత్‌తో భూ సరిహద్దును పంచుకునే దేశాల నుంచి పెట్టుబడులపై ఆంక్షలు కొనసాగుతున్నాయి. ఇంతక్రితం 2022 ఆగస్టులో స్పెక్ట్రం వేలం జరిగింది. ఇందులో ముఖ్యంగా 5జిని విక్రయానికి పెట్టింది. బిడ్డింగ్‌కు పెట్టిన దానిలో 71 శాతం వేలం ద్వారా విక్రయించగా కేంద్రానికి రూ.1.5 లక్షల కోట్లు సమకూరింది.

7సీస్‌కు ఫిక్కీ ప్రతిష్టాత్మక అవార్డు



హైదరాబాద్ : ప్రముఖ గేమింగ్ సంస్థ 7సీస్ ఎంటర్‌టైన్‌మెంట్ లిమిటెడ్‌కు ఫిక్కీ నుంచి ప్రతిష్టాత్మక బెస్ట్ యానిమేటెడ్ ఫ్రేమ్స్ అవార్డు దక్కింది. ఉత్తమ భారతీయ గేమ్స్ విభాగంలో కంపెనీ అభివృద్ధి చేసిన రోలర్ కోస్టర్ గేమ్‌కు ఈ గుర్తింపు అందుకుంది. ముంబయిలో ఇటీవల జరిగిన ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) కార్యక్రమంలో 7సీస్ మేనేజింగ్ డైరెక్టర్ ఎల్ మారుతీ శంకర్ ఈ అవార్డును స్వీకరించారు. రోలర్ కోస్టర్ ఇప్పటికే ఆండ్రాయిడ్‌పై 20 లక్షల పైగా డౌన్లోడ్లను నమోదు చేసింది. తాము రూపొందించిన అల్టిమేట్ కార్ రేసింగ్, మాన్‌స్టర్ ట్రక్ 3డీ గేమ్స్ బెస్ట్ మొబైల్, ట్యాబ్లెట్ గేమ్ విభాగాల్లో ఫైనల్‌కు చేరాయని మారుతీ శంకర్ తెలిపారు.. తక్కువ నిడివి గల 'గేమర్ షార్ట్స్' యాప్‌నకు యువత నుంచి మంచి ఆదరణ లభిస్తున్నట్లు పేర్కొన్నారు.

సెంట్రల్ బ్యాంక్‌లో మహిళ దినోత్సవ వేడుకలు



గుంటూరు : అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా శుక్రవారం గుంటూరులోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ ఆఫీసులో వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రీజినల్ మేనేజర్ జయ మందపే, స్థానిక శాఖల ఉద్యోగులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మహిళల ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డాక్టర్ నీరెన్ రావెల వివరించారు. మహిళ సాధికారితపై అడ్వకేట్ పద్మజా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ ఎం శేషగిరి రావు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

బంధన్ 'లాంగ్ డ్యూరేషన్ ఫండ్' ఆవిష్కరణ

హైదరాబాద్ : బంధన్ మ్యూచువల్ ఫండ్ కొత్తగా ఓపెన్ ఎండెడ్, దీర్ఘకాలిక రుణ పథకం బంధన్ లాంగ్ డ్యూరేషన్ ఫండ్‌ను ఆవిష్కరించినట్లు తెలిపింది. ఈ నూతన ఫండ్ ఆఫర్ (ఎన్‌ఎఫ్‌ఒ) మార్చి 18 వరకు అందుబాటులో ఉంటుందని తెలిపింది. ఇందులో లైసెన్స్ పొందిన మ్యూచువల్ ఫండ్ పంపిణీదారులు, పెట్టుబడి సలహాదారులు , ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు, నేరుగా తమ సైట్ ద్వారా పెట్టుబడులు పెటొచ్చని పేర్కొంది. ఈ నిధులను ఏళ్ల వ్యవధితో ప్రభుత్వ, కార్పొరేట్ బాండ్లలో పెట్టుబడిగా పెట్టనుంది.

ఎయిర్‌టెల్ ఆఫర్లతో పోకో ఎం6 5జి



న్యూఢిల్లీ : స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ పోకో కొత్తగా బడ్జెట్ ధరలో కొత్త పోకో ఎం6 5జిని విడుదల చేసింది. దీన్ని ప్రత్యేకంగా భారతీ ఎయిర్‌టెల్ ఆఫర్లతో అందిస్తున్నట్లు పేర్కొంది. ఫ్లిప్‌కార్ట్‌లో మార్చి 10 నుంచి రూ.8,799కి అందుబాటులో ఉంటుందని వెల్లడించింది. 4జిబి-128జిబి, 6జిబి-128 జిబి, 8జిబి-256 జిబి వేరియంట్లలో దీన్ని ఆవిష్కరించింది. 5000 ఎంఎహెచ్ బ్యాటరీ, వెనుక వైపు 50 ఎంపి కెమెరా, సెల్ఫీ కోసం 5 ఎంపి కెమెరాను అమర్చింది.

ఎస్‌బిఐలో మహిళ దినోత్సవ వేడుకలు



హైదరాబాద్ : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) లోకల్ హెడ్ ఆఫీసు హైదరాబాద్‌లో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణించిన మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఐ-ఎంఎస్‌ఎంఇ హైదరాబాద్ డైరెక్టర్ జనరల్ సుంచు గ్లోరి స్వరూప, పైలట్ పరుల్ భరద్వాజ్, మెడికల్ అంకాలజీ డాక్టర్ సుధా సిన్హా, సామాజిక కార్యకర్త పొట్లబతిని పద్మావతి, ఎస్‌బిఐ లేడిస్ క్లబ్ ప్రెసిడెంట్ రష్మీ సిన్హా తదితరులను సత్కరించారు. కేర్ హాస్పిటల్ సహకారంతో మహిళ సిబ్బంది, హౌజ్ కీపింగ్ వారి కోసం ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ను ఏర్పాటు చేశారు. వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను ఎస్‌బిఐ సిజిఎం రాజేష్ కుమార్ అభినందించారు. మహిళలు అనేక రంగాల్లో స్ఫూర్తిగా ఉన్నారన్నారు.



గాజా స్ట్రిప్‌లో ఇజ్రాయిల్ బాంబు దాడిలో ఆకాశంలో దట్టంగా పొగలు



వాషింగ్టన్‌లో కాంగ్రెస్ సంయుక్త సెషన్‌లో అధ్యక్షుడు జో బిడెన్ స్టేట్ ఆఫ్ ది యూనియన్ ప్రసంగానికి సన్నాహకంగా...క్యాపిటల్ దగ్గర పాలస్తీనియన్ అనుకూల ప్రదర్శన

గిగ్ వర్కర్ల అష్టకష్టాలు

8 గంటలకు పైగానే శ్రమిస్తున్నరు | 85 శాతం కార్మికుల పరిస్థితిది

- 21 శాతం మంది 12 గంటలకు పైగానే
- 'జన్‌పహల్' ఎన్జీఓ అధ్యయనంలో వెల్లడి



న్యూఢిల్లీ : దేశంలో చాలా మంది గిగ్ వర్కర్లు 8 గంటలకు మించి పని చేస్తున్నారు. మరికొంత మంది 12 గంటలకు మించి మరీ శ్రమిస్తున్నారు. దేశవ్యాప్తంగా 32 నగరాల్లోని 5వేల మందికి పైగా కార్మికులను చేసిన సర్వేలో ఈ విషయం వెల్లడైంది. ఢిల్లీ కేంద్రంగా పని చేసే జన్‌పహల్ ఎన్జీఓ ఈ సర్వేను నిర్వహించింది. ప్రభుత్వాలకు, సంస్థలకు కొన్ని సిఫారసులనూ చేసింది.

ఈ సర్వే సమాచారం ప్రకారం.. ఇందులో 85 శాతం మంది డ్రైవర్లుగా, రైడర్లుగా రోజుకు 8 గంటలు పని చేస్తున్నారు. ఇందులో 21 శాతం మంది రోజుకు 12 గంటలకు పైగానే చెమటోడుస్తున్నారు. సర్వేలో స్పందించిన మహిళల్లో 65 శాతం మంది తాము తమ ఉద్యోగాల్లో అభద్రతతో ఉన్నామని తెలిపారు.గిగ్ కార్మికులను తక్కువ వేతనం, దోపిడీ నుంచి రక్షించటానికి కంపెనీలు న్యాయమైన, పారదర్శక చెల్లింపు నిర్మాణాలను ఏర్పాటు చేసేలా నిబంధనలను నివేదిక సిఫారసు చేసింది. "ఈ పని శారీరకంగా తీవ్రమైన స్వభావాన్ని పరిగణనలోకి తీసుకుంటే.. ప్లాట్‌ఫారమ్ 'ఓవర్‌టైమ్' చెల్లించాలి. దానికి మించి 'రెగ్యులర్' గంటల సంఖ్యను నిర్దేశించాలి" అని నివేదిక పేర్కొన్నది. ప్లాట్‌ఫారమ్ కార్మికులకు కనీస వేతన చెల్లింపు.. ఆదాయంలో స్థిరమైన అంశానికి హామీ ఇవ్వటంలో సహాయపడుతుందని వివరించింది. కార్మికుల ఐడీలను బ్లాక్ చేసే పద్ధతులను అనుమతించకూడదనీ, వారి ఐడీలను నిరవధికంగా బ్లాక్ చేయడం సాధ్యం కాదని వివరించింది.

స్పందన తెలియజేసిన 5,220 మందిలో 57 శాతం మంది రెండు నుంచి ఐదు సంవత్సరాలు డ్రైవర్లు, రైడర్లుగా, 16 శాతం మంది ఐదేండ్లకు పైగా ఉన్నారు. "22-30 ఏండ్ల గిగ్‌వర్కర్లలో అధికం ఈ వృత్తిని తాత్కాలిక ఉద్యోగంగా భావిస్తున్నారు. 47 శాతం మంది రెండేండ్లకు పైగా గిగ్ కార్మికులుగా ఉన్నారు" అని నివేదిక పేర్కొన్నది.

బీజేపీతో టీడీపీ, జనసేన పొత్తు ఏపీకి అంధకారమే

- గ్యాస్ ధర తగ్గింపు కంటితుడుపు చర్య : శ్రీనివాసరావు
- సీపీఐ(ఎం) ఏపీ మహిళా ప్రణాళిక ఆవిష్కరణ



గుంటూరు : బీజేపీతో టీడీపీ, జనసేన పొత్తు పెట్టుకోవడం రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టి వేయడమేనని సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. సీపీఐ(ఎం) గుంటూరు జిల్లా కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల అభ్యున్నతికి తీసుకోవాల్సిన అంశాలపై సీపీఐ(ఎం) ఏపీ రూపొందించిన ప్రణాళికను ఈ సమావేశంలో ఆయన విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ ఈ ప్రణాళిక కేవలం మహిళలకే కాకుండా అందరికీ ఉపయోగపడుతుందన్నారు. మహిళల హక్కులు కాపాడడం, వారికి రక్షణ కల్పించడం, మహిళా ఉద్యమాల్లో పురుషులు కూడా అండగా నిలవడం ద్వారా సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మహిళల అభ్యున్నతికి అన్ని రాజకీయ పార్టీలు తగిన ప్రాధాన్యత ఇస్తూ ప్రణాళికలు రూపొందించాలని కోరారు. రాష్ట్రానికి అన్ని విధాల ద్రోహం చేసిన బీజేపీతో పొత్తు పెట్టుకోవడం ద్వారా ప్రజలకు ఎలా న్యాయం చేస్తారని టీడీపీ, జనసేన పార్టీలను ఆయన ప్రశ్నించారు. విభజన చట్టంలో హామీలను పదేళ్లగా అమలు చేయకుండా రాష్ట్రానికి బీజేపీ అన్యాయం చేసిందన్నారు. అటువంటి పార్టీతో ఇప్పటివరకు వైసీపీ లోపాయికారి ఒప్పందం చేసుకొని విభజన చట్టం హామీల అమలును పట్టించుకోలేదని అన్నారు. ఇప్పుడు బీజేపీతో టీడీపీ, జనసేన పొత్తు పెట్టుకోవడం రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేయడమేనని చెప్పారు. పదేళ్లపాటు గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి మహిళా దినోత్సవం పేరుతో రూ.100 తగ్గిస్తున్నట్టు ప్రధాని ప్రకటించడాన్ని కంటితుడుపు చర్యగా అభివర్ణించారు. దేశంలో గ్యాస్ సిలిండర్‌ను కేవలం రూ.400కు విక్రయించవచ్చని తెలిపారు. ఎన్నికల్లో లబ్ధి పొందే ప్రయత్నంలో భాగంగా తాత్కాలికంగా రూ.100 ధర తగ్గించారన్నారు. నరేంద్ర మోడీ 2014 ఎన్నికల్లో అభివృద్ధి గురించి మాట్లాడారని, 2019లో ఉగ్రవాదాన్ని బూచిగా చూపారని, 2024లో అయోధ్య రామాలయం గురించి ఎక్కువగా మాట్లాడుతూ ప్రజలను మతం పేరుతో విడగొట్టే రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. దేశంలో నల్లధనాన్ని బయటకు తీసుకొచ్చి ప్రజలకు పంచి పెడతానన్న మోడీ తన హామీని ఇంతవరకు నిలుపుకోలేదని గుర్తు చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు గణనీయంగా పెరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. 2017-18 నుంచి 2022-23 వరకూ రూ.12,008 కోట్ల ఎన్నికల బాండ్లలో అత్యధిక శాతం బీజేపీకి అందాయని తెలిపారు. ఎన్నికల బాండ్ల వివరాలు ఇచ్చేందుకు జూన్ 30 వరకూ గడువు కావాలని సుప్రీంకోర్టుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా కేంద్ర ప్రభుత్వం చెప్పించిందన్నారు. వివరాలన్నీ ఒక రోజులో ఇవ్వచ్చున్నారు. ఎన్నికల బాండ్ల రూపంలో కార్పొరేట్ సంస్థల నుంచి అక్రమంగా విరాళాలు పొందిన బీజేపీ నిజాయితీ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.

రెండు నెలలుగా తాగునీటి తిప్పలు

ఖాళీ బిందెలతో మహిళల నిరసన



నవతెలంగాణ-గణపురం

జయశంకర్-భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని సీతారాంపురం గ్రామ ప్రజలు గత 2 నెలలుగా మంచినీటి కోసం తండ్లాడుతున్నారు. పాలకులు, అధికారులకు విన్నవించినా పట్టించుకోక పోవడంతో శుక్రవారం మహిళలు ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ.. సీతారాంపురం గ్రామంలోని మన్నెపు కాలనీలో దాదాపు 50 ఇండ్లు ఉంటాయని, కాలనీకి గత ప్రభుత్వ ఒక బోరు వేయిస్తే.. తామే పైప్ లైన్ వేసుకున్నామని తెలిపారు. రెండ నెలల కిందట బోరు మోటార్ కాలిపోతే తామే మరమ్మతు చేయించుకున్నామన్నారు. ప్రస్తుతం మోటార్ మళ్లీ కాలిపోయిందని, కొత్త మోటార్ ఏర్పాటు చేయడంలో అధికారులు, పాలకులు పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో నాయకులు వచ్చి కొత్త మోటార్ బిగిస్తామని హామీలిచ్చి విస్మరించారని అన్నారు. అప్పటి ప్రభుత్వం గ్రామాలకు మంచినీటిని అందించేందుకు మిషన్ భగీరథ పైప్ లైన్ వేసినా.. చుక్క నీరు రావడం లేదని తెలిపారు. ప్రతి కాలనీకి మిషన్ భగీరథ పైప్ లైన్ వేసి నల్లాలు బిగించినా నీటి సరఫరా చేయట్లేదన్నారు. అధికారులు, పాలకులు స్పందించి మంచినీటి కష్టాలను తీర్చాలని విజ్ఞప్తి చేశారు.

కరోనా లక్షణాలతో ఫ్లూ

ఢిల్లీ ఆస్పత్రుల్లో 30 శాతం పెరిగిన రోగులు

న్యూఢిల్లీ: కరోనా లక్షణాలతో ఢిల్లీలో ఫ్లూ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. రోగులలో దీర్ఘకాలిక దగ్గు కనిపిస్తుంది. అంతే కాకుండా జలుబు, తేలికపాటి జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, కండ్లలో నీళ్ల కారడం వంటి సమస్యలు కూడా వస్తున్నాయి. అకస్మాత్తుగా వాతావరణంలో మార్పులు రావడంతో ఫ్లూ కేసులు వేగంగా పెరుగుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. ఈ రోగులకు కరోనా లక్షణాలు ఉన్నాయి. చాలా మంది రోగుల రిపోర్టులు కూడా పాజిటివ్‌గా వచ్చాయి. పేషెంట్ల పరిస్థితి మరింత విషమంగా మారకపోవడం ఊరటనిచ్చే అంశం.

ఫ్లూ కేసులు పెరగడంతో జీటీబీ, లోక్‌నాయక్, డీడీయూ తదితర ఆస్పత్రుల్లో రోగుల ఓపీడీ 25 నుంచి 30 శాతం పెరిగిందని మరికొందరు వైద్యులు చెబుతున్నారు. ఈ రోగులు దాదాపు ఒకే విధమైన లక్షణాలను కలిగి ఉంటారు. ఓపీడీలో రోగుల సంఖ్య 25 శాతం పెరిగిందని జీటీబీ ఆస్పత్రి మెడిసిన్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ అమితేశ్ అగర్వాల్ తెలిపారు. ఈ రోగులు సాధారణ లక్షణాలను చూపిస్తున్నారు, కానీ చాలా మంది రోగులు దీర్ఘకాలంగా దగ్గుతో బాధపడుతున్నారు. అంతేకాకుండా, ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే ఈ సమస్య ఉంటే, ఇతరులు కూడా సులభంగా ప్రభావితమవుతారని కూడా గమనించవచ్చు. అటువంటి పరిస్థితిలో, ఏదైనా కుటుంబానికి ఈ సమస్య ఉంటే, వారు కోవిడ్ నిబంధనలను కచ్చితంగా పాటించాలి.

మాస్క్ ధరించటంతోపాటు పుష్కలంగా నీరు తాగాలని వైద్యులు సూచిస్తున్నారు. అకస్మాత్తుగా పెరుగుతున్న కేసుల గొలుసును ఛేదించడానికి మాస్క్ ధరించాలని డాక్టర్ రామ్ మనోహర్ లోహియా హాస్పిటల్ మెడిసిన్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ పులిన్ కుమార్ గుప్తా అన్నారు. ప్రస్తుతం, కరోనా కాకుండా, ఇన్ఫ్లుఎంజా, హ్యూమన్ రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ (ఆర్‌ఎస్‌వీ) కేసులు వేగంగా పెరుగుతున్నాయి. వీటిని నివారించడానికి, కోవిడ్ నియమాలను పాటించాలి. అలాగే శరీర అవసరాలను బట్టి నీరు ఎక్కువగా తాగాలి. ఏదైనా సమస్య ఉంటే, మీరు వైద్యుడిని సంప్రదించాలి.

కరోనా నమూనాల పరిశీలన

ప్రస్తుతం, దర్యాప్తులో కరోనా సోకిన రోగుల నమూనాలను పరిశీలిస్తున్నారు. ఈ పరిశోధన ద్వారా, ప్రస్తుతం ముందుకు వస్తున్న కరోనా రోగులు ఓమిక్రాన్ లేదా మరేదైనా రకానికి చెందినవా అని తెలుసుకునే ప్రయత్నం జరుగుతోంది. అయితే, కోవిడ్ యొక్క ఓమిక్రాన్ రూపంలో కాకుండా, ముందుకు వచ్చే రోగులకు హెచ్‌ఎన్1 లేదా ఇతర జబ్బులు కూడా ఉండవచ్చునని వైద్యులు ఊహిస్తున్నారు. విచారణ తర్వాతే ఇది నిర్ధారించబడుతుంది.



నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, అజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు - 65,730 ▲ 170
22 క్యారెట్లు - 60,250 ▲ 170



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ.	107
రిటైల్ (లైవ్)	రూ.	129
స్కిన్‌తో	రూ.	187
స్కిన్‌లెస్	రూ.	213